# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారము, మార్చి 10, 2003

11వ శా. స. X స. వాల్యూం -- III నంబరు --4

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 19

**MONDAY, THE 10th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- III No. - 4**

19 - PHALGUN , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్ధిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
## సోమువారము, మార్చి 10, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సభా సమక్షంలో ఉంచిన పత్రము
7. ప్రభుత్వ ప్రతిపాదనలు

   2003–04వ సం .నకుగాను ప్రభుత్వ లెక్కల సమితి, అంచనాల సమితి మరియు ప్రభుత్వ రంగాల సమితికి సభ్యుల ఎన్నిక గురించి

8. సంతాప ప్రతిపాదనలు

1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎ.చితంబరరెడ్డిగారి మృతి పట్ల
2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎన్.ఎం. సూర్యనారాయణగారి మృతి పట్ల

9. లఘుచర్చ

రాష్ట్రంలో మహిళా సాధికారత గురించి

10. ప్రభుత్వ తీర్మానము

పార్లమెంట్ ఉభయ సభలలోనూ, రాష్ట్రాల శాసనసభలలోనూ ప్రత్యక్ష ఎన్నికల ద్వారా భర్తీకాబడే స్థానాలలో 33 1/3% మహిళలకు రిజర్వ్ చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ

(ఆమోదించబడినది)

11. ముఖ్యమంత్రిగారి ప్రకటన

నెల్లూరుజిల్లా పేరును '' పొట్టి శ్రీరాములు నెల్లూరు'' జిల్లాగా మార్చడం గురించి

---------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకసిర):- అధ్యక్షా, మన సహచర శాసనసభ్యుడు నాలుగు రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్నారు. నల్గొండ ప్రజానీకం ఫ్లోరోసిస్ వ్యాధితో బాధ పడుతోంది. మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని అలౌచేయాల్సినదిగా కోరుతున్నాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం):- హై కోర్టు ఆదేశాలు జారీ చేసినా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. న్యాయవ్యవస్థపై గౌరవ లేకుండా పోయింది.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్):- జి.ఓ.నెం. 70 కి సంబంధించి.....

MADAM SPEAKER: The Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding failure of the Government in execution of drinking water works in Nalgonda for providing Flouride free drinking water and subsequent fast on to death taken up by the local Legislator Sri Komatireddy Venkat Reddy for immediate grounding of drinking water works has been disallowed. Another Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and another Member regarding non-supply of drinking water from Nagarjuna Sagar to Nalgonda District through Sunkesala

Project instead of Akkampalli SLBC reservoir inspsite of assurance given by the Government has been disallowed.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్):- సహచర శాసనసభ్యుడు ప్రజల గురించి నిరాహారదీక్ష చేస్తున్నాడు. ఈ ప్రభుత్వానికి దయ లేదు. నల్గొండ జిల్లాలో 25 సంవత్సరాల వారు చిన్న పిల్లల్లాగా కనిపిస్తున్నారు. వారిలో ఎదుగుదల ఉండడం లేదు.

SRI Y. RAMAKRISHNUDU: Regarding this issue the Government has taken so many steps to control this thing and provide safe drinking water to the people of Nalgonda. However, since notic has been given by the Members and the notice has been rejected the Government is coming forward to give a statement tomorrow.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని అంటున్నారు.

మేడమ్ స్పీకర్ :- స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు. వారు అన్ని చర్యలు తీసుకొన్నామని చెపుతున్నారు.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ఈ రోజు Government has come forward very categorically that they would give a statement tomorrow. Then they can discuss in detail. అధ్యక్షా, మేము అన్ని చర్యలు తీసుకొన్నాము. నల్గొండ జిల్లాలో సేఫ్ డ్రింకింగ్ వాటర్ ప్రొవైడ్ చేయడానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. Inspite of that they are doing strike. The Government has already come forward to give a statement on the floor of the House tomorrow and that they can well discuss in the House.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- మన గౌరవ శాసనసభ్యుడు కొమటిరెడ్డి వెంకటరెడ్డి గారు నాలుగు రోజు నుండి నిరాహార దీక్ష చేస్తున్నారు. మంత్రి గారు రేపు స్టేట్‌మెంట్ ఇస్తామని అంటున్నారు. అంటే, వారి ఉద్ధేశ్యం నాలుగు రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్నారు, రేపటి వరకు కొనసాగించమనా. ఈ రోజు స్టేట్‌మెంట్ అడిగాము. ఈ సభ ఈ విషయమై సీరియస్ కన్‌సర్న్ ఉంది. ఒక శాసనసభ్యుడు నిరాహారదీక్షలో ఉంటే, సభ ఆషామాషీగా తీసుకొవడం లేదన్న సందేశాన్ని పంపాల్సిన అవసరం ఉంది. ఈ రోజే స్టేట్‌మెంట్ ఇచ్చే విధంగా చూడండి.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు రేపు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఆ విషయంలో తప్పు పట్టడం లేదు. నల్గొండ జిల్లా సమస్య నిమిత్తం జి.ఓ. 70 జారీలో అంబిగ్యుటీ ఉంది. ఆ రెండు కలిపి ఈ రోజు స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. వారు మంచి నీటికి సంబంధించి చేసిన కార్యక్రమాల గురించి చెపుతున్నారు. వారు సభని తప్పుద్రోవ పట్టించడమౌతోంది.

MADAM SPEAKER: మొన్న ఇరిగేషన్ డిమాండ్స్ పై చర్చ ప్రారంభించబడింది. మైసూరారెడ్డి గారు మాట్లాడారు. నేను మీకు అవకశాం ఇచ్చాను. ఈ రోజు 12 గంటలకు ఎజండా పూర్తి అయితే, మీరు ఇరిగేషన్ డిమాండ్స్ పై మాట్లాడ వచ్చు. You will get the opportunity. Why do not you speak then? You will get reply from the Government also.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, డిమాండ్స్‌పై మాట్లాడినప్పుడు మేము అన్ని విషయాలు చెపుతాము. ఇప్పుడు మేము స్పెసిఫిక్ ఇస్యూపై న అడిగాము. ఒకవైపు నల్గొండ చివర ప్రాంతాలకు నీరు లేదు. సుంకేశల బదులు అక్కంపల్లికి ఇస్తామని

అంటున్నారు. రెండవది, జి.ఓ.ని రద్దు చేస్తామని ప్రకటించారు. ఒక వైపు ప్రజాప్రతినిధులు ఆందోళన చేస్తున్నారు. ఈ రెండు కలిపి చెప్పమనండి.

SRI K. VIDYADHARA RAO: Madam Speaker, as in charge Minister of the district I would like to clarify certain things. రఘువీరారెడ్డి గారు అన్ ఛారిటబుల్ స్టేట్‌మెంట్ చేశారు. మన గౌరవ సభ్యులు ఒకరు నిరాహారదీక్ష చేస్తుంటే ప్రభుత్వ పట్టించుకోవడం లేదని, రేపు స్టేట్‌మెంట్ ఇస్తామనంటే, రేపటి వరకు అగమునా, అని మాట్లాడడం న్యాయమైన స్టేట్‌మెంట్ కాదు. సహచర శాసనసభ్యులు వారి బాగోగుల గురించి ప్రభుత్వం పట్టించుకొంటుంది. The 293 Members have concern about their colleague MLA when he has taken up the fast. As in charge Minister I want to clarify. వాస్తవమేమంటే, వెంటనే పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారు, లోకల్ మంత్రి గారు వెళ్లి ఏమేమి చర్యలు తీసుకొన్నామో క్లారిఫై చేశాము. ఏ విధంగా ఫండ్స్‌ని రిలీజ్ చేశాము, ఏ విధంగా టెండర్లు పిలిచాము, ఏ విధంగా వర్క్స్ ఎగ్జిక్యూట్ చేశామన్నవి క్లారిఫై చేశాము. It is not right on his part to make uncharitable remarks. But, we have to discuss in detail how works have been executed, how funds have been released, how tenders have been called for and how the Government is concerned that the Flouride village is going to be covered with safe drinking water in the district. ప్రభుత్వం ఈ విధమైన కార్యక్రమాలు మొదలు పెట్టింది. కాబట్టి, ఇప్పుడు ఆందోళన చేయడం మంచిది కాదు. దయచేసి రాఘువీరారెడ్డి గారు ఇప్పటికైనా ఆయన చెసిన అన్‌ఛారిటబుల్ రిమార్క్స్‌ని విత్‌డ్రా చేసుకోవాలి. This Government is totally concerned with all the colleague MLAs in the House, about their welfare and about their well-being.

SRI PONNALA LAKSHMAIAH: It is quite uncharitable on the part of the in charge Minister. He has gone into the subject and we did not have opportunity. Yes. You did. టెండర్లను పిలిచామన్నారు. ఆ డబ్బు ఏది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు దారి మళ్లాయి. వరంగల్ జిల్లాలో కూడా పథకాలు ప్రవేశపెట్టలేదు. వీరు అన్ని చర్యలు తీసుకొంటామని హౌజ్‌లో చెప్పడం జరిగింది. వీరు ప్రజానీకాన్ని తప్పుద్రోవ పట్టిస్తున్నారు.

ఉ.8.40

అన్ని చర్యలు తీసుకుంటే సహచర శాసన సభ్యుడు ....

మేడమ్ స్పీకర్ :- స్టేట్‌మెంట్ ఎలాగూ ఇస్తారు. మీరు అడిగేది అడగండి. వారు చెప్పేది వారు చెబుతారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- వారు చెప్పారు కాబట్టి మేము చెప్పడం జరుగుతోంది. ఒక వైపు వారు అన్నీ ఇచ్చాము. అన్ని చర్యలు తీసుకున్నాము అన్నారు. మంచిదే . ప్రభుత్వం టెండర్స్ పిలిచింది అంటున్నారు. కానీ పని కాలేదు. గుక్కెడు మంచినీళ్లు దొరకడం లేదు. ఫ్లోరైడ్ తో ప్రజలు బాధ పడుతున్నారు. ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ రోజు స్టేట్‌మెంట్ ఇవ్వండి.

SRI N. RAGHUVEERA REDDY: Madam, he has taken my name more than twice.

మేడమ్ స్పీకర్ :- ఇప్పటికే 8.40 అయింది. పది నిమిషాలు గడచిపోయింది. మీరు ఇదే పంథా కొనసాగిస్తే నేను క్వశ్చన్స్ అన్నీ సింగిల్ సప్లిమెంటరీ పెడతానని అనుకోవద్దు. అన్నీ డీమ్డ్ హావ్ బీన్ ఆన్‌ది టేబుల్ అని పోవడం జరుగుతుంది. వారు స్టేట్‌మెంట్ ఇస్తున్నాము అన్న తర్వాత మళ్లీ ఎందుకు?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి :- మేడమ్ స్పీకర్, మంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను. ఇన్‌ఛార్జ్ మంత్రి గారు, కన్సర్న్ మంత్రి గారు అన్నారు. We are really concerned. మరి 4 రోజులుగా శాసన సభ్యులు అక్కడ నిరాహార దీక్షకు కూర్చుంటే మంత్రి గారు గానీ, ఇన్ ఛార్జ్ మంత్రి గారు గానీ పంచాయత్ మంత్రి గారు గానీ అక్కడకు వెళ్లారా అంటే వెళ్లలేదు.

MADAM SPEAKER: I will not allow.

SRI N. RAGHUVEERA REDDY: Madam, నా రిక్వెస్ట్ నిజంగా అంత కన్సర్న్ ఉంటే వాళ్లు అక్కడికి ఎందుకు వెళ్ల లేదు. Why tomorrow Why not today? Why cannot they come out now? అన్ని చర్యలు తీసుకుంటున్నామని వారు అంటున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఏమేమి పనులు శాంక్షన్ చేశాము? ఏ పనులు మొదలు పెట్టాము? ఇంకా ఏమి మొదలు పెట్టాలి? ఏ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నీ డీటేల్‌గా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది. దాని మీద మాట్లాడవచ్చు. గౌరవ సభ్యులు చూస్తే మొన్న విమెన్ ఎంపవర్‌మెంట్ అన్నారు. దానిని ఈ రోజుకు పోస్ట్ చేశాము. ఇవ్వాళ ఇది అంటారు. విమెన్ ఎంపవర్‌మెంట్ రావాలా వద్దా? ఇరిగేషన్ అం డ్ అదర్ ఇన్ఫర్మేటివ్ డెవలప్‌మెంట్ డిమాండ్స్ వున్నాయి. అవి రావాలా వద్దా? వాటిన్నింటిని ఒకటి ఒకటిగా చేసుకుంటూ పోవాలి తప్ప ఈ విధంగా వారు కొత్తవి తెచ్చి, పాత వాటిని మరచి పోతే కాదు. అంటే ఇది రాజకీయం చేస్తున్నారా? అలా ఎందుకు చేస్తున్నారు? Let us discuss everything in detail on the floor of the House. We have no objection.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కుత్బుల్లాపూర్ మునిసిపాలిటీలో రసాయనిక పరిశ్రమలకు అనుమతి

ప్రశ్న నెం .151(7112).

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్)– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియ జేస్తారా:

అ) మునిసిపలు అధికార వర్గాలు రంగారెడ్డి జిల్లా, కుతుబుల్లాపూర్ మునిసిపాలిటీ, పంచశీల రెసిడెన్షియల్ కాలనీలో రసాయన పరిశ్రమలను అనుమతించిన విషయం వాస్తవమేనా?
ఆ) సదరు కాలనీలోను, రోడ్లపైనను ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మత్తులు చేస్తున్నందున ఇబ్బందికరంగా వుంటూ అనారోగ్య సమస్యలు ఏర్పడుతన్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఈ విషయంలో తీసుకొన్న చర్య ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ బి.వి. మోహన్ రెడ్డి ):-**

అ) లేదండీ.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. నాగేందర్ :- మేడమ్ స్పీకర్, కుతుబుల్లాపూర్ పంచశీల కాలనీలో సుమారు 40, 50 కెమికల్ ఇండస్ట్రీస్ వచ్చాయి. మన గవర్నమెంటు నుంచి, కోర్టునుంచి రెసిడెన్షియల్ కాలనీలలో , ప్రత్యేకంగా రసాయనిక పరిశ్రమలు వుండ కూడదని స్పష్టమైన ఆదేశాలు వున్నాయి. ఈ రసాయనిక పరిశ్రమలు ఉండటం మూలంగా నీరు మొత్తం కలుషితం అవుతున్నది. మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో ప్రతి ప్రశ్నకు నో,నో, డజ్ నాట్ ఎరైజ్ అంటున్నారు. నేను తమరి ద్వారా అడిగేది, పంచశీల కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరింగ్ పేరు మీద , కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఇండస్ట్రీ వచ్చింది. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఆ ప్రాంతంలో అవి వుండటం మూలంగా త్రాగు నీరు మొత్తం కలుషితం అవుతున్నది. ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు. గౌరవ హోం మంత్రి గారి నియోజక వర్గం కనుక వారికి ఈ విషయాలు తెలిసి ఉండవచ్చు. మంత్రి గారితో నేను చెప్పేది, మీరు అధికారులు ఇచ్చినటువంటి జవాబులు ఇవ్వడం మానేస్తే బాగుంటుంది. కాంట్రవర్షియల్‌గా చెప్పకండి . ఎందుకంటే చాలా స్పష్టంగా ఈ విషయాలపై పత్రికలలో వార్తలు వస్తున్నాయి. ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్స్ అయిన తర్వాత బాయిల్డ్ ఆయిల్ రోడ్లమీద వదులు తున్నారు. అందుమూలంగా అక్కడ గ్రౌండ్ వాటర్ మొత్తం కలుషితమవుతున్నది. ఈ విషయం మీ వద్ద ఇన్ఫర్మేషను లేకపోతే హోం మంత్రి గారిని అడగండి. వారు తెలియజేస్తారు.

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, స్పెసిఫిక్‌గా గౌరవ సభ్యులు రసాయనిక పరిశ్రమల గురించి ప్రశ్న అడిగారు. అక్కడ రసాయనిక పరిశ్రమలు లేవు. 19, 20 సంవత్సరాలుగా మునిసిపాలిటీ అయింది. గతంలో గ్రామ పంచాయత్‌గా ఉన్నపుడు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కింద 54 వర్క్ షాపులకు అనుమతి ఇచ్చారు. అక్కడ అన్నీ చిన్న తరహా పరిశ్రమలే. గౌరవ సభ్యులు చెప్పినట్లు ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరింగ్ , బీరువా రిపేరింగ్, గ్రిల్స్ రిపేరింగ్ పరిశ్రమలు వున్నాయి. అవన్నీ చిన్న తరహా పరిశ్రమలే. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ట్రాన్స్ ఫార్మర్స్ రిపేర్ పరిశ్రమ గతంలో రోడ్డు మీద వుండేది. దానిని ఇప్పుడు క్లియర్ చేయడం జరిగింది. కేవలం గ్రామ పంచాయత్‌గా ఉన్నపుడు చిన్న తరహా పరిశ్రమగా దీనికి లైసెన్స్ ఇవ్వడం జరిగింది. మునిసిపాలిటీగా మారిన తర్వాత ఇవ్వలేదు. ఇటీవలి కాలంలో అక్కడ పంచశీల కాలనీ ప్రజలు, గౌరవ సభ్యులు మునిసిపాలిటీ వారికి శబ్ద కాలుష్యం వుందని ఫిర్యాదు చేయడం జరిగింది. దానిని నివారించే నిమిత్తం , మునిసిపాలిటీ వారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారికి చెప్పడం జరిగింది. శబ్ద కాలుష్యానికి సంబంధించి 16 షాపులను బోర్డు వారు గుర్తించడం జరిగింది. దాని మీద నోటీసులు కూడా ఇచ్చారు. త్వరలో ఈ విషయమై చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ :- ఈ పంచశీల కాలనీలో రసాయన పరిశ్రమలు వదిలే వేస్ట్ మొత్తం రోడ్ల మీద వేయడం జరుగుతోంది. రెసిడెన్షియల్ ఏరియాలలో మీరు ఈ రసాయనిక ఇండస్ట్రీస్ వుంటే మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ట్రాన్స్‌ఫార్మర్ ఇండస్ట్రీ వుందంటే మీరేమో పంచాయతీ వాళ్లు పర్మిషన్ ఇచ్చారంటున్నారు. మేజర్ ఇండస్ట్రీ కాదు అంటున్నారు. మరి పత్రికలలో వచ్చే వార్తలన్నీ తప్పా? నేను ఇక్కడ క్వశ్చన్ వేసిన తర్వాత పంచశీల కాలనీ వెళ్లి చూడటం జరిగింది. అక్కడ లార్జ్ స్కేల్ ఇండస్ట్రీ నడుస్తున్నది. మీరు ఈ విధంగా వేగ్‌గా సమాధానం చెప్పటం కాదు. యాక్షన్ తీసుకోవాలి. ఫర్దర్‌గా పరిశ్రమలకు పర్మిషను ఇవ్వకుండా మీరు ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి :- రాబోయే రోజులలో ఎటువంటి పర్మిషన్సు ఇవ్వము. గ్రామ పంచాయతీగా ఉన్నపుడు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు ఇవ్వడం జరిగింది. అక్కడ హెవీ ఇండస్ట్రీస్ లేవు. ప్రక్కన గాంధీ నగర్ ఇండస్ట్రీస్ ఎస్టేట్ వుంది దాని వల్ల ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఇండస్ట్రీని తొలగించడం జరిగింది. ఇంకా ఏమైనా అటువంటి కార్యక్రమాలు వుంటే మీరు చెప్పినట్లైతే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో ఇ-కాప్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం . 152(6075).

సర్వశ్రీ జి. జైపాల్ యాదవ్(కల్వకుర్తి), కొండబాల కోటేశ్వర రావు(మధిర), శ్రీమతి పి. సాయి కల్పన(గిద్దలూరు) -గౌరవనీయులైన హోం శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కొనే కృషిలో భాగంగా ఇ-కాప్ సిస్టంను ప్రారంభించాలని పోలీసు పరిపాలన విభాగం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ) ఈ సిస్టంను హైదరాబాద్, రంగారెడ్డి, శ్రీకాకుళం జిల్లాలలో ప్రవేశ పెట్టడం జరుగుతుందా?

ఇ) అయితే, ప్రభుత్వం దానిని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరింపచేస్తుందా?

హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్ ) ః-

అ) అవునండీ.

ఆ) అవునండీ ఇ- కాప్స్ పైలట్ ప్రాజెక్టును ఇప్పటికే హైదరాబాద్, శ్రీకాకుళం జిల్లాలలో ప్రవేశపెట్టడం జరిగింది . త్వరలో రంగారెడ్డి జిల్లాలో ప్రవేశ పెట్టడం జరుగుతుంది.

ఇ) అవునండీ, వచ్చే రెండు సంవత్సరాలలో దశల వారీగా ఈ ప్రాజెక్టును అన్ని జిల్లాలకు విస్తరింప చేయడ ం జరుగుతున్నది.

...........

శ్రీ కొండబాల కోటేశ్వర రావు ః- అధ్యక్షా, ప్రస్తుతం ఈ ఇ-కాప్స్ సిస్టంను సిటీలో ఇంప్లిమెంట్ చేశామని మంత్రి గారు అంటున్నారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో విస్తరింపజేస్తామని అన్నారు. ఇప్పటి వరకు పెట్టిన చోట్ల ఎలా ఉన్నాయి? నేరస్తులందరినీ ఫొటో కాపీస్ ఎక్కడంటే అక్కడ , ఇంటర్నెట్ లో పెట్టే విధంగా చేసే వీలు కల్పించే కార్యక్రమం చేపట్టారా? రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు దీనిని వెంటనే విస్తరింప చేయవలసిన అవసరం వుంది. అందువల్ల సమయం చూసుకుని వరుసగా ఫేస్డ్ మేనర్ తోచేయాలని వెంటనే అన్ని జిల్లాలకు విస్తరింప జేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. సాయి కల్పన ః- అధ్యక్షా, నిన్న స్టేట్ గవర్నమెంటుకు గుడ్ గవర్నస్‌గా అవార్డు వచ్చినందుకు ముందుగా అభినందనలు తెలియజేసుకుంటున్నాను. తర్వాత ఈ ఇ-కాప్‌కు ప్రధాన లక్షణంగా కరప్షన్ తగ్గించడానకి , ట్రాన్స్‌పరెన్సీ పెంచడానికి తొందరగా క్రైమ్స్‌ను సాధించాలన్న లక్ష్యాలతో పెట్టాలని మీ ద్వారా మంత్రి వర్యులను అడుగుతున్నాను.

ఉ.8.50

అన్నీ జిల్లాలో పెట్టాలంటే ఎక్కువ ఫండ్సు కావాలి కాబట్టి ఎంత లోపల తీసుకుంటురాని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు): అధ్యక్షా, ఈ సమాచార రంగంలో కంప్యూటర్సు ప్రవేశ పెట్టిన తరువాత విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. ముఖ్యంగా క్రైమ్స్ ఈ ఇ కాప్స్ సిస్టమ్స్‌తో మరుగునపడి, ఈ సిస్టమ్ కీ బోర్డుతోనే ఆపరేట్ చేస్తున్నారు. క్రైమ్స్ కూడా దొంగ నోట్లు, నకిలీ పాస్ పోర్ట్సు అన్నీ డిజిటల్ ఆధారంగా ఇప్పటి దాకా ఎన్ని కేసులు మీరు బుక్ చేశారు? అదే విధంగా క్లూస్ అనేటటువంటి వ్యవస్థ పోలీస్ డిపార్టుమెంటులో స్టార్టు అయినది. It is working really very well. దీనిని అన్నీ జిల్లాల్లో ,తాలుకాలలో విస్తరింపచేసేటటువంటి అవకాశం ఏమైనా ఉందా? లేదా? అదే విధంగా టెక్నాలజిని ఉపయోగించుకొని ఇంటర్‌నెట్ ద్వారా కేసులు ఇప్పుటి దాకా ఎన్నిటిని రిజిస్టర్ చేయగల్గారు. మ్యాన్యువల్‌గా వచ్చి నిలబడి చెప్పుకుంటేనే కొద్దిగా కాలవ్యవధి అవుతుంది. 500 రూపాయుల దొంగ నోట్లు అన్నీ కూడా కంప్యూటర్సును ఉపయోగించుకుంటున్నారు. వీటిలో ఎన్నిటిని పట్టుకోగల్గారు. అందువల్ల మ్యాన్యువల్ ప్రకారం పోలీసుల యొక్క మానసిక ప్రవర్తనని మార్చే దానికి వర్కుషాప్ ఏమైనా కండక్టు చేస్తున్నారా? నిన్న జరిగిన జనచైతన్య కుంభకోణం వాటిలో ప్రకటన రాగానే మన ప్రభుత్వం యాక్షన్ తీసుకుంటామని దానికి ఒక ఫోర్సు పెడతామని చెప్పారు. చార్మినార్ బ్యాంక్ విషయంలో ఫోర్సు అన్నారు. It becomes a farce, Madam.

డా.(శ్రీమతి) జి. ఉమ(తెనాలి): అధ్యక్షా, పెరుగుతున్న సైబర్ నేరాల సంఖ్య రాష్ట్ర ప్రజానీకానికి చాలా ఇబ్బందికరం చేస్తావుంది. ఇ కాప్స్ విధానాన్ని అవలంబిస్తా ఉన్నారు. కేవలం మూడు జిల్లాలకే కాకుండా ఇతర జిల్లాలో కూడా త్వరలోనే ప్రారంబించే ఆలోచన వుందా? ఈ విధానాన్ని అవలంభించిన తరువాత ఎన్ని కేసులు ఇప్పటి దాకా ఇంటర్‌నెట్ ఫెసిలిటీస్ లేటస్టు టెక్నాలజీ ద్వారా అవలంబించడం జరిగింది. పోలీస్ మాన్యువల్ మనం అప్‌డేట్ చేసుకొని ముందుకు వెళ్లాలని ఆలోచనతో వెళుతూ దాని ద్వారా కూడా పోలీస్ నియమావళని, ముఖ్యంగా మహిళల మీద జరుగుతున్నటువంటి మహిళా సంరక్షణ కోసం ఏ విధంగా ఉపకరిస్తుంది అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి ఆర్ .శోభ(మదనపల్లి): అధ్యక్షా, ఇ కాప్స్ ఎక్కువ ఖర్చుతో కూడుకున్నది ఒక్కొక జిల్లాలో ఎంత ఖర్చు అవుతుంది తెలియపర్చవలసిందిగా కోరుతున్నాను. ఇ కాప్స్ ఏ యాక్టు క్రిందకు వస్తుంది తెలియపర్చవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఇంతవరకు దీనియొక్క ఇంప్యాక్టు ఒకసారి చూసినట్లయితే మొత్తం 4 ప్రాంతాలలో స్టార్టు చేశాము. హైద్రాబాదు, విజయవాడ, విశాఖపట్టణం, శ్రీకాకుళం . దీంట్లో 695 చార్జ్ షీట్సు , కేసు డైరీ 1752, పార్టు 1 కేసు డైరీ 3171, వీటి ద్వారా చేయడం జరిగింది. 27,749 ఎఫ్ఐఆర్‌లు బుక్ చేయడం జరిగిందని మీద్వారా తెలియపరుస్తున్నాను. ఇంకా చేయవలసింది చాలా వుంది. ఫస్టు ఫేజ్ క్రింద 22 కోట్ల 17 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాలని చెప్పి నిర్ధారణ చేశాము, దీంట్లో 11 కోట్ల 29 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. క్లూస్ టీమ్ గురించి చెప్పారు. ఈ మధ్యనే జిల్లాలో స్టార్టు చేశాము. సైంటిఫిక్ ఇన్‌వెస్టుగేషన్ అయితే నేరాల నుంచి తప్పించుకోకుండా వుంటారు. శిక్షలు పడటానికి బాగా ఉపయోగపడుతుంది. చాలా సైంటిఫిక్‌గా క్లూస్ టీమ్ అన్నీ పెట్టాము ఇంకా ఫర్దర్ స్ట్రెంథన్ చేయాలని అనుకుంటున్నాము. దేశంలో ఎక్కడ లేనటువంటి అంత చక్కగా లేబరిటరీస్ మన దగ్గర ఉన్నాయి. ఆ విధంగా చక్కని సపోర్టింగ్ సిస్టమ్ ఎస్టాబ్లిష్ చేయదల్చుకున్నామని చెప్పి మీద్వారా తెలియచేస్తున్నాను. సైబర్ క్రైమ్ గురించి అడిగారు. సిఐడిలో ఒక పోలీస్ స్టేషన్ మన దగ్గర తెరవడం జరిగింది. మహిళలకు సంబంధించిన నేరాలపైన ఒక ప్రత్యేకమైన దృష్టిని పెట్టడం జరిగింది. దానికి కావలసిన కౌన్సిలింగ్ సెంటర్సును ఓపెన్ చేయబోతున్నాము. We are also worried about the increasing number of atrocities.

దానికి గాను కారణాలు ఉన్నాయి,దానిని ఎనలైజ్ చేశాము. ఫలితాలు బాగుంటున్నాయి కనుక రాష్ట్రం మొత్తం ఎక్స్‌టెండ్ చేయాలని అనుకుంటున్నాము. మొత్తం నేరస్థులను అదుపులో పెట్టాము. ఒక చిన్న ఫింగర్ ప్రింట్ వచ్చినా సరే వెంటనే ఇన్‌వెస్టిగేషన్ ఆఫీసరును పంపించి అక్కడ నుంచి డేటా బేసిక్ ఆ ఫింగర్ ప్రింట్సు ఎవ్వరివి అని తెలుసుకుంటాము. ఆ విధంగా ఫెసిలిటీస్ దీంట్లో ఉన్నాయి. చాలా ఉపయోగపడుతుంది. రాష్ట్రం మొత్తం దీనిని ఎక్స్‌ప్యాండ్ చేయడం జరుగుతుంది.

SRI ASADUDDIN OWAISI(Charminar): Madam Speaker, I would like to know from the Hon'ble Home Minister what steps the Government is taking to form e-Cop System to control the pornography that is practised in all the computer centres throughout the City. In the evenings all the so-called internet centres are converted into small kind of cinema theatres wherein all wrong kind movies are being exhibited. How effective is e-Cop System in controlling these people?

SRI T.DEVENDER GOUD: As far as my knowledge goes, e-Cop System is a totally diffferent system. But it is a fact that there is certain crime taking place in the internets. Regularly the police are booking cases whenever it is coming to their notice.

## నల్గొండ జిల్లాలో ఎం.ఇ.ఓ.ల అక్రమాలు

ప్రశ్న నెం . 153(5906-ఎఫ్)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, సున్నం రాజయ్య(భద్రాచలం) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగు పర్చేందుకు ఎం .ఇ.ఓలను, ఎం .ఆర్.పిలను నియమించిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఎం .ఇ.ఓలు స్వయంగా అనేక అవకతవకలకు, అవినీతి పద్ధతులకు పాల్పడుతున్న విషయం వాస్తవమేనా?
ఇ) నల్గొండ జిల్లా నకిరేకల్, కేతేపల్లి మండలాల ఎం .ఇ.ఓలు పాఠశాలలకు హాజరు కానటువంటి టీచర్లతో కుమ్మక్కయి ఆ టీచర్ల జీతభత్యాలను క్లెయిం చేయడం, కల్పిత పేర్లపై వాలంటీలర్లకు ఉద్దేశించిన గౌరవ భత్యాలను కాజేయడం వంటి అవకతవకలకు పాల్పడుతున్నట్లు ప్రభుత్వానికి ఏవేని ఫిర్యాదులు అందాయా?
ఈ ) అయితే, ఈ విషయంలో తీసుకొన్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీ మండవ వెంకటేశ్వరరావు):**

అ) అవునండీ.
ఆ) లేదండీ, ఎవరేని మండల విద్యా అధికారిపై ఏవేని ఆరోపణలు వచ్చినట్లయితే, వారిపై క్రమ శిక్షణా చర్యను తీసుకోవడం జరుగుతుంది.
ఇ) నకిరేకల్, కేతేపల్లి మండల విద్యాశాఖ అధికారులపై ఫిర్యాదులు వచ్చిన విషయం వాస్తవమే.
ఈ ) నల్గొండలోని జిల్లా విద్యాశాఖధికారి ప్రాధమిక విచారణ నివేదిక ప్రకారం హైదరాబాదులోని విద్యాశాఖ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్, నకిరేకల్ మండల విద్యాశాఖాధికారిని సస్పెండు చేసి, అతనిపై వెంటనే క్రమశిక్షణ చ ర్యను తీసుకోనడానికి సమగ్ర విచారణను నిర్వహించవలిసిందిగా ఉత్తరువు చేశారు. కేతేపల్లి మండలం మండల విద్యాశాఖాధికారికి సంబంధించి నల్గొండ డిఇఓ ప్రాధమిక విచారణను నిర్వహించారు. సంబంధిత డెప్యూటీ విద్యాశాఖ అధికారిని సమగ్ర విచారణను నిర్వహించడానికి విచారణ అధికారిగా నియమించడం జరిగింది. విచారణ పూర్తయిన పిదప అతనిపై క్రమశిక్షణ చర్యను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ఇప్పుడు కాదనకుండా అవుననుకుండా వుంది. ఒకవైపు నుంచి అవినీతికి పాల్పడ్డవంటి ఎంఇఓల మీద చర్య తీసుకుంటాము సస్పెండు చేశామని స్పెసిఫిక్‌గా చెప్పారు ఇది బాగుంది. తప్పిదనానికి పాడుపడినటువంటి వారి దగ్గర నుంచి డబ్బు ఏమైనా రికవరీ చేశారా? ఇటువంటి తప్పిదనాల జరగకుండా ఉండడానికి ఏమైనా మార్గదర్శకాలు ఉన్నాయా?లేవా? పెద్దలందరికి తెలుసు వాస్తవాలు మీ దృష్టికి వచ్చిందో రాలేదో? ఎంపిడిఓ ఆఫీసులో ఇద్దరికి చెక్ పవర్సు ఉంటాయి, ఎంఇఓ, అతని ఎకౌంట్ అతనికే ఉంటుంది. ఆయన డ్రా చేసుకొని వుంటారు. ఎంపిడిఓకి ఉంటుంది. ఎంఇఓలు డ్రా చేసే అకౌంటుకు కనీసం మండలంలో కూడా రెవ్యూ లేదు.

ఉ.9.00

దీనికోసం మీరు ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? అందువల్లనే అవినీతి పెరిగిపోతోంది. డి.పి.ఎ.పి.నుండి వస్తోన్న డబ్బులను ఎమ్.ఇ.ఓ.లకు ఇస్తున్నారు. దీనిపై మండల జనరల్‌బాడీలో కూడా రెవ్యూ జరగటంలేదు. ఇది పలుమార్లు మీ దృష్టికి తీసుకురావటం జరిగింది. రెవ్యూ జరిపేవిధంగా మీరు ఏమైనా ప్రయత్నం చేస్తారా? మాబడి పెట్టిన తరువాత వెయ్యి వెయ్యి రూపాయలు పెట్టి ఏవైనా వస్తువులు కొనమని ప్రభుత్వం చెబితే ఎమ్.ఆర్.పి., ఎమ్.ఇ.ఓ.లు వెళ్లి స్కూలుకు సంబంధించినవి కాకుండా వారికి ఇష్టం వచ్చినవి కొని ఇచ్చారు. ఇది మీదృష్టికి వచ్చిందా? దీనిపై ఏమైనా చర్య తీసుకున్నారా? అందుకనే మంత్రిగారి సమాధానం కాదనకుండా, అవుననకుండా ఉందని చెప్పాను. ఆ వివరాలు చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట్): ఎమ్.ఇ.ఓ.లు స్పెండ్ చేసిన ఎమౌంట్స్ విషయంలో మండల జనరల్‌బాడీ రెవ్యూ మీటింగ్స్‌లో అడగటానికి ఏమైనా అవకాశం ఉందా? మండల జనరల్‌బాడీ రెవ్యూ మీటింగ్స్‌లో అడిగినపుడు ఎమ్.డి.ఓ.కు సమాధానం చెప్పనవసరం లేదని, we are directly responsible to the state level officers, రహస్యంగా ఉంచాలనే పద్ధతిలో చెబుతున్నారు. ఎమ్.ఇ.ఓ.లు ఎమ్.డి.ఓ.ల క్రింద పనిచేస్తారా, లేదా, జనరల్‌బాడీలో వారు సమాధానం చెప్పాలా, వద్దా అనే విషయాలు క్లారిఫై చేస్తే వారిని ఎట్లా చెక్‌చేయాలో ఆవిధంగా చేయవచ్చును.

శ్రీ సున్నం రాజయ్య: ఎమ్.ఇ.ఓ.ల అక్రమాలు పెద్దయెత్తున జరుగుతున్నాయి. 5, 10 సంవత్సరాల క్రితం స్కూల్ టీచర్లుగా పనిచేసినవారు, హైస్కూల్ హెడ్‌మాస్టర్‌గా పనిచేసినవరు ప్రస్తుతం ఎమ్.ఇ.ఓ.లుగా పనిచేస్తున్నారు. నిబంధనలకు భిన్నంగా అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ఖమ్మంజిల్లాలోని ముదిగొండ, బయ్యారం, జుల్లూరిపాడువంటిచోట్ల అనేక అక్రమాలు జరుగుతున్నాయి. విద్యావాలంటీర్లుగా పనిచేస్తున్నవారు కూడా అనేక అక్రమాలు చేస్తున్నారు.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): అధ్యక్షా, గతంలో విద్యాశాఖ అధికారులు జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలను తనిఖీచేసి పాఠశాలల్లోని ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల వసతులు, తీసుకోవలసిన చర్యలు మొదలైన విషయాల్లో రిపోర్ట్ వ్రాసేవారు. అలాగే డెప్యూటి ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ ఎలిమెంటరీ పాఠశాలలు, అప్పర్ ప్రైమరి పాఠశాలలు తనిఖీ చేసేవారు. ఇప్పుడు డి.ఇ.ఓ.లు, మండలస్థాయిలో ఉన్న ఎమ్.ఇ.ఓ.లు ఆ విధులు నిర్వహించటంలేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఈనాడు ఎమ్.ఇ.ఓ.లు ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్స్‌తో తలమునకలై ఉన్నందున పాఠశాలల బాగోగులు చూడటంలేదనే మాట వాస్తవమా? ఈ పొరపాట్లను సవరించటానికి ఏ చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందో తెలియచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, మండల పరిషత్ స్థాయిలోగాని, జిల్లా పరిషత్ స్థాయిలోగాని చేసే రెవ్యూస్‌కు ఎమ్.ఇ.ఓ.లు ఎకౌంటబుల్ అవునా, కాదా అనే అనుమానం వ్యక్తం చేశారు. అటువంటి అనుమానం అవసరం లేదు. మండల రెవ్యూలో క్వశ్చన్ వేసిగాని లేక వారినే రెవ్యూకు పిలిపించుకునిగాని డీటెయిల్స్ అడగవచ్చును. అదేవిధంగా జిల్లాపరిషత్‌కు కూడా

పూర్తి స్వేచ్ఛ ఉన్నది. అటువంటి అనుమానం అవసరంలేదు. ఎటువంటి యాంబిగ్విటీ లేకుండా ఫర్‌దర్‌గా క్లారిఫై చేసి వారికి కూడా ఆర్డర్స్ ఇవ్వటం జరుగుతుంది. నరసింహయ్యగారు చెప్పినట్లు సమాధానంలో అవును, లేదు అనేదేమీ లేదు, క్లియర్‌గా ఉంది. అక్కడ ఉన్నటువంటి హెడ్‌మాస్టర్ బి.వి. నరహరి స్కూల్‌కు రాకుండా ఆయన పేరుమీద వేరేవారిని పెట్టుకుని నడుపుతున్న సందర్భంలో ఎమ్.ఇ.ఓ.గారికి కూడా తెలుసు, వారికి కూడా దీంట్లో కొంత భాగం ఉందనే ఉద్దేశ్యంతో అక్కడ హెడ్‌మాస్టర్‌ను, ఎమ్.ఇ.ఓ.ను ఇద్దరినీ సస్పెండ్ చేయటం జరిగింది. దానిపై వచ్చిన ప్రైమాఫేసీపై ఎంక్వయిరీచేయాలి. సి.సి.ఎ. రూల్స్ ప్రకారం కొన్ని గైడ్‌లైన్స్ ఉన్నాయి. అవన్నీ ఎస్టాబ్లిష్ అయిన తరువాత ఎమౌంట్స్ రికవర్‌చేయాలా, ఏ యాక్షన్ తీసుకోవాలనేది నిర్ణయించటం జరుగుతుంది. యాక్షన్ ఇనిషియేట్ చేయటానికి వీలుగా త్వరలోనే రిజల్ట్స్ వస్తాయి. మిగిలిన స్కూల్స్‌లో కూడా ఎమౌంట్స్ వాడుకునే విషయంలో హెడ్ ఆఫ్ ఎకౌంట్ లేదు. అవగాహన లేక హెడ్‌మాస్టర్ ఇన్‌ఛార్జ్‌గా ఉండటంవల్ల కొంత జరిగింది. అక్కడ కూడా ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని ఎస్టాబ్లిష్ అయితే ఆ హెడ్‌మాస్టర్‌పైన, ఎమ్.ఇ.ఓ.లపైన చర్య తీసుకోవటం జరుగుతుంది. రాజ్యలక్ష్మిగారు చెప్పినట్లు గతంలో హైస్కూల్స్ తక్కువగా ఉండేవి. ప్రతి స్కూల్‌కు వెళ్లి తనిఖీ చేయటానికి డి.ఇ.ఓ.లకు టైమ్ ఉండేది. ఈరోజు ప్రతి జిల్లాలో వందల సంఖ్యలో హైస్కూల్స్, అప్పర్‌ప్రైమరీ స్కూల్స్ రావటంవల్ల పనిభారం పెరిగిన మాట వాస్తవం. అయినప్పటికీ డి.ఇ.ఓ.లు, ఎమ్.ఇ.ఓ.లు అయినా ఆ పనిచేయాలి. వర్క్‌లోడ్ దృష్టిలో పెట్టుకుని ఆఫీస్ స్ట్రెంగ్దెన్ చేసి ప్రతి స్కూల్ ఒక్కసారైనా డి.ఇ.ఓ. వెళ్లే విధంగా ఛార్ట్ తయారుచేస్తున్నాము. త్వరలోనే ఆవిధమైన ఏర్పాట్లు చేయటం జరుగుతుందని గౌరవసభ్యులకు మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: ఎమ్.ఇ.ఓ., ఎమ్.పి.డి.ఓ.లకు రెండు వేర్వేరు ఎకౌంట్స్ ఉండటంవల్ల దుర్వినియోగం పెరుగుతోంది. గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ పరిశీలన చేసిన తరువాత తెలిసిన వాస్తవం ఇది. దీనిని కంట్రోల్ చేయటంలో భాగంగా ఒకే ఎకౌంట్‌ను పెట్టటానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా, లేదా?

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: గౌరవసభ్యులు చెప్పినట్లు ఎడ్యుకేషన్ శాఖనుండి నిధులు వస్తున్నాయి. దుర్వినియోగం అనే విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని ఎట్లా అరికట్టాలో పరిశీలిస్తున్నాము. వారు చెప్పింది కూడా మరొక్కసారి పరిశీలిస్తానని తెలియచేస్తున్నాను.

## ప్రభుత్వ ఆసుపత్రులలో స్టెరిలైజ్డ్ సూదుల వాడకం

ప్రశ్న సంఖ్య.154 (5927)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్యశాఖామంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని స్థాయిల్లోనూ స్టెరిలైజ్డ్ సూదులను అనేకసార్లు ఉపయోగిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అట్టి సూదులను ఉపయోగించి ఇంజక్షను చేయడంవల్ల రోగులు అనేకసార్లు రియాక్షన్‌కు గురైన విషయం వాస్తవమేనా?
ఇ) ఇకముందు ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని స్థాయిల్లోనూ స్టెరిలైజ్డ్ సూదల స్థానే డిస్పోజబుల్ సూదులు, సిరంజ్‌లను ఉపయోగించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద ఉన్నదా?
ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**వైద్య, ఆరోగ్యశాఖామంత్రి (డా. కోడెల శివప్రసాదరావు):**

అ) తగినవిధంగా స్టెరిలైజ్ చేయబడ్డ సిరంజీలను, సూదులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మాత్రమే ఉపయోగిస్తున్నారు.

ఆ) లేదండీ.

ఇ) ఈ) అన్ని బోధన ఆసుపత్రులు, ఎ.పి.వి.వి.పి. ఆసుపత్రులలో డిస్పోజబుల్ సూదులను, సిరంజిలను ఉపయోగించడమయినది. పరిమిత పరిమాణాలలో ఎ.పి.హెచ్.ఎం.హెచ్.ఐ.డి.సి. ప్రాథమిక కేంద్రాలకు డిస్పోజబుల్ సూదులను, సిరంజ్‌లను సరఫరాచేసింది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: గుడ్‌మార్నింగ్ మేడమ్. ఫస్ట్ క్వశ్చన్‌కు ఒప్పుకున్నారు. రెం డవ క్వశ్చన్‌కు లేదండీ అని సమాధానమిచ్చారు. మూడవ క్వశ్చన్‌లో ఎ.పి.హెచ్.ఎం.హెచ్.ఐ.డి.సి. అని చెప్పారు. ఈ డిపార్ట్‌మెంట్ నాకు తెలిసినంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా లేదు. Second 'H' stands for what? ఆరోగ్యశాఖ చెప్పేది ఒకటి, చేసేది మరొకటి. వారు చెప్పే ఆరోగ్యసూత్రాలు గోడలపైన వ్రాతలకు, కరపత్రాలకు, ప్రచారానికి మాత్రమే పనికివస్తున్నాయి. ఇందుకు ప్రబల నిదర్శనం ఉంది. ఆయన అంగీకరించారు, గౌరవ ఆరోగ్యశాఖామంత్రిగారు కూడా అంగీకరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వాడే స్టెరిలైజ్డ్ నీడిల్స్ దానికి ప్రబలమైన నిదర్శనం. ఎయిడ్స్ నిర్మూలనలో భాగంగా ఆరోగ్యశాఖ ఒక ఆదేశం ఇచ్చింది. ఇంజక్షన్స్ చేయించుకునేప్పుడు డిస్పోజబుల్ నీడిల్స్ ప్రత్యేకంగా వాడాలని చెప్పారు. కాని ఇందుకు విరుద్ధంగా వివిధ స్థాయిల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో డిస్పోజబుల్ నీడిల్స్ వాడటంలేదు. ఇది నిజమా, కాదా? ప్రైవేటు హాస్పటల్ ఏ హాస్పటల్ అయినా సరే, ఈవెన్ రిక్షా కార్మికుడు వెళ్లినా, దినసరి కూలీ వెళ్లినా డిస్పోజబుల్ నీడిల్స్ వాడుతున్నారు. ప్రభుత్వ హాస్పటల్స్‌లో మీరు ఈ నియమం ఎందుకు పాటించటంలేదు? మీరు డిపార్ట్‌మెంటల్‌గా కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నారు. డిస్పోజబుల్ నీడిల్స్ కొనుగోలుచేయటానికి మాత్రం నిధులు కేటాయించటంలేదు. మీరు తెలిసీతెలిసీ ఇంత పెద్ద తప్పు ఎందుకు చేస్తున్నారు? కనీసం రక్తపరీక్ష చేసేప్పుడు కూడా డిస్పోజబుల్ నీడిల్స్ వాడటంలేదంటే చాలా బాధాకరంగా ఉన్నది. డ్రెడ్‌ఫుల్ వైరస్ అయిన హెచ్.ఐ.వి. causes AIDS, H.V.S.A.G. causes jaundice లు విపరీతంగా పెరిగిపోతున్నాయంటే దీనికి కారణం ఒకటే ఒకటి, reusage of sterilized needles and syringes. దీనిపై మీ సమాధానం ఏమిటి?

ఎన్ని ప్రైవేట్ బ్లడ్‌బ్యాంక్స్‌కు మీరు రాష్ట్రంలో లైసెన్స్‌లు ఇచ్చారు? వారిపైన మీకు ఏమైనా నియంత్రణ ఉందా? ప్రొఫెషనల్ డొనార్స్, అంటే రిక్షాపుల్లర్స్‌వంటి కేడర్‌లో ఉన్న వ్యక్తులు వారి ఆర్థికబాధలకు తాళలేక రక్తం ఇచ్చి వారు ఇచ్చే అంతో, ఇంతో డబ్బు తీసుకుంటూ ఉంటారు. అటువంటివారినుండి ఒక పద్ధతిలేకుండా ఇష్టం వచ్చినట్లు బ్లడ్ కలెక్ట్ చేస్తారు. దీనిని ఏవిధంగా అరికట్టాలని అనుకుంటున్నారు. వీటికి రికార్డ్స్ మెయింటైన్ చేస్తున్నారా? కలెక్ట్ చేసిన బ్లడ్ ప్యూరిటీని ఎవరు టెస్ట్ చేస్తున్నారు? ఇందులో జరిగే ఘోరమైన పొరపాట్లకు ఎవరు బాధ్యులు? దానిపై మీరు తీసుకునే చర్యలు ఏమిటి?
ఉ.9.10

అదేవిధంగా ప్రయివేట్ ఆసుపత్రుల వారు బ్లడ్ కావలసివచ్చినప్పుడు గవర్నమెంటు ఆసుపత్రుల దగ్గర రీప్లేస్‌మెంట్ ద్వారానో లేక డైరెక్ట్‌గానో తీసుకెళుతుంటారు. ఆ విధంగా ఇచ్చిపుచ్చుకునే వాటికి గవర్నమెంటు ఆసుపత్రులలో రికార్డులు వుంటాయా? ఒకవేళ లేకపోతే ఆ విధంగా రికార్డులను మెయింటైన్ చేసే పద్ధతిని అమలు చేస్తారా? ప్రభుత్వ ఆసుపత్రులకు మందులు కొనుగోలు చేసి అన్ని ఆసుపత్రులకు డిస్ట్రిబ్యూట్ చేసే సంస్థ ఒకటుందని తెలుసు కాని ఈ APHMHHIDC అంటే ఏమిటో అర్థం కాలేదు.

డా. కోడెల శివప్రసాద రావు: అధ్యక్షా, APHMHIDC అంటే ఏమిటో వారికి తెలియనంత మాత్రాన అది లేనట్టు కాదు. ప్రతి సంవత్సరం కొన్ని వందల కోట్ల రూపాయల విలువైన మందులను కొనుగోలు చేసి వైద్య విధాన పరిషత్, APRP మరియు ప్రాథమిక ఆరోగ్య కే ద్రాలకు సరఫరా చేస్తుంది. ఇక డిస్పోజబుల్ సిరింజిలు, నీడిల్స్ అన్ని టీచింగ్ హాస్పిటల్స్, ఏరియా హాస్పిటల్స్

లో రీ యూజ్‌డ్ పద్ధతిలో కాకుండా కొత్తని కొనుగోలు చేయడానికి తగిన నిధులిస్తున్నాము. సంవత్సరానికి 67,27,628 సిరింజీలు, 30,89,589 నీడిల్స్ వాడుతున్నారు. అయితే PHC లకు వీటిని పరిమితంగా సప్లయ్ చేస్తున్నాము. అక్కడ వాటిని ప్రాపర్‌గా స్టెరిలైజ్ చేసి వాడుతున్నాము. ఈ విధంగా వాడడం వల్ల ఎటువంటి నష్టం వాటిల్లదు. ప్రతి సంవత్సరం ఈ డిస్పోజబుల్ సిరింజిలు, నీడిల్స్‌పై రు.1.20 కోట్లు ఖర్చు పెడుతున్నాము. రీయూజ్‌డ్ నీడిల్స్ సిరింజిలు వాడడం వల్ల, వీటిని రిపీటెడ్‌గా యూజ్ చేయడం వల్ల HIV, చీముగడ్డలు, వాపు, హెపటైటిస్, వెనీరియల్ డిసీజెస్ రావడానికి అవకాశముంది. అందువల్ల రిపీటెడ్ యూసేజ్ చేయకూడదన్న నిబంధ పెట్టాము. Government of India వారు safety injection processగురించి అదేవిధంగా infections రాకుండా ఇంజెక్షన్లు చేయడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఒక ట్రెయినింగ్ ఇచ్చిన సందర్భంలో గవర్నమెంట్ హాస్పిటల్ వారికి ఆట్రెయినింగ్ ఇప్పించడం జరిగింది. అంతే కాకుండా ఈ డిస్పోజబుల్ నీడిల్స్, సిరింజీల కొనుగోలు కోసం ప్రభుత్వ నిధులు సరిపోకపోతే స్థానికంగా హాస్పిటల్ అడ్వయిజరీ కమిటీల పర్యవేక్షణలో యూజర్స్ చార్జీల కింద వసూలు చేసిన డబ్బుతో కొనుగోలు చేసుకోవడానికి కూడా అనుమతించడం జరిగింది. ఆ విధంగా ఒక్క బెడ్‌కు రు.50/-ల చొప్పున ఒక క్వార్టర్‌కు ఈ డిస్పోజబుల్ సిరింజిలు, నీడిల్స్ కోసం ఖర్చు చేయడం కోసం ఉత్తర్వులివ్వడం జరిగింది.

## విశాఖపట్నం జిల్లాలో గ్రోయిన్ల పునర్నిర్మాణం

ప్రశ్న నెం. **155(7264)**

శ్రీ దాడి వీరభద్ర రావు(అనకాపల్లి)- గౌరవనీయులైన చిన్న తరహా సాగు నీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ)ఇప్పటి వరకు విశాఖపట్టణంలో గ్రోయన్స్ నిర్మాణాన్ని పూర్తి చేయలేదన్న విషయం వాస్తవమేనా?
ఆ)అయితే, త్వరలో గ్రోయన్స్ పూర్తి చేయడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**చిన్న తరహా సాగునీరు, భూగర్భ జల శాఖ మంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్) :**

అ)అవునండీ. మంజూరైన 31 పనులలో 28 పనులను పూర్తి చేయడమయ్యింది. ఇంకా మిగిలిన 3 పనులు పూర్తి చేయవలసివుంది.
ఆ)పురోగతిలో వున్న మిగిలిన 3 పనులను పూర్తి చేయడానికి చర్య తీసుకోవడమవుతున్నది.

## నిరుద్యోగ యువతకు ఏజెన్సీలు

ప్రశ్న వరుస సంఖ్య **156( 6890)**

సర్వశ్రీ జి.నగేష్(బోథ్), కాగిత వెంకట రావు(మల్లేశ్వరం), పల్లి రఘునాథ రెడ్డి(నల్లమడ), రెడ్డి సత్యనారాయణ(మాడుగుల), రమేష్ రాథోడ్(ఖానాపూర్)- గౌరవనీయులైన క్రీడలు, యువజనసేవల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నిరుద్యోగ సమస్యను తగ్గించే నిమిత్తం బహుళజాతి కంపెనీల(MNCS) ఉత్పత్తుల విక్రయానికి ఏజెన్సీలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువజనులకు సహాయపడనున్నదన్న విషయం వాస్తవమేనా?

ఆ) లిమిటెడ్ మొబిలిటీ సిగ్మెంటులోకి త్వరలో ప్రవేశించనున్న రిలయన్స్ ఇన్ఫోకం ఏజెన్సీలను సి.ఎమ్.ఇ.వై. గ్రూపులు పొందడంలో యువజన సర్వీసుల డైరెక్టరేట్ సహాయపడుతుందన్న విషయం నిజమేనా?

ఇ) అయితే, ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో ఉంది?

**క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి (శ్రీ పి.రాములు) :**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఈ) రిలయన్స్ ఇన్ఫోకం లిమిటెడ్ 2003 జనవరి 20, 21, 22 తేదీలలో హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, వరంగల్లు నగరాలలో CMEY గ్రూపుల కోసం ఒక పునశ్చరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. సుమారు వెయ్యి మంది సభ్యులు ఈపునశ్చరణ కార్యక్రమానికి హాజరయ్యారు. 9 నగరాలలో 55 గ్రూపులు ధీరూభాయి అంబాని ఎంట్రిప్రెన్యూర్ కార్యక్రమం(DEA) లో చేరాయి. ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక నిబద్ధత లేదు.

శ్రీ కాగిత వెంకట రావుః అధ్యక్షా, ఈ CMEY గ్రూపులు మన రాష్ట్రంలో ఎన్ని వున్నాయి? ఎన్ని గ్రూపులకు ఈ రిలయన్స్ వారి ఏజెన్సీలు ఇచ్చారు? ఈసంవత్సరంలో ఈ గ్రూపులకు ఇతర ఆర్థిక సహాయం అందించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అదే విధంగా ఈ CMEY గ్రూపులకు ఈ సంవత్సరం ఎంత బడ్జెట్ కేటాయించారు?

శ్రీ పల్లి రఘునాథ రెడ్డిః అధ్యక్షా, ఈ ఈ CMEY గ్రూపులను ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు? రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని గ్రూపులున్నాయి? ఇంతవరకు ఎన్ని కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందించారు? ఇంతవరకు ఈ స్కీమ్ కింద ఉపాధి కల్పించిన వాటి టర్నోవర్ ఎంత? ఇంతవరకు ఎన్ని వేల మందికి ట్రెయినింగ్ ఇచ్చారు? ఎంత సహాయం అందించబోతున్నారు? ఇది కాకుండా వీరికి ఇతరత్రా ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకోబోతుందా?

శ్రీ డి.నాగేందర్ః మేడమ్ స్పీకర్, జంటనగరాలలో ఈ CMEY గ్రూపుల కింద గతంలో ఏడుమంది మాత్రమే వుండగా ఇప్పుడు దానిని 15 మందికి పెంచారు. గతంలో ఏడుమంది గల గ్రూప్‌కు లక్ష రూపాయలు ఇచ్చేవారు. ఇప్పుడు 15 మంది వరకు పెంచినా లక్షరూపాయలకే పరిమితం చేశారు. కాబట్టి ఈ 15 మందితో వున్న ప్రస్తుత గ్రూపుకు ఆ మేరకు డబ్బును పెంచే ప్రతిపాదన ఏదైనా వున్నదా? అదేవిధంగా రిలయన్స్ ఇన్ఫోటెక్ వారి నుండి స్కీమ్స్ ఇంప్లిమెంట్ చేసే విషయాన్ని తీసుకువస్తామని గౌ.ముఖ్యమంత్రి గారు ఇదే హౌస్‌లో చెప్పడం జరిగింది. వాటిని ఎప్పటి లోపల తీసుకువస్తారు? ఈ సంవత్సరం ఈ CMEY గ్రూపులు హైదరాబాదుకు సంబంధించి ఎన్ని కేటాయించారు? ఇంకా ఎన్ని పెండింగ్‌లో వున్నాయి?

శ్రీ పి.రాములుః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కల్పించే కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్న ఒక మంచి ఆశయంతో గౌ.ముఖ్యమంత్రి గారు 1996 లో ముఖ్యమంత్రి యువశక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగింది.1996 నుండి 1999 వరకు దీని క్రింద 33,603 గ్రూపులను ఏర్పాటు చేసి రు.320 కోట్ల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సంవత్సరం 37,845 గ్రూపులను ఏర్పాటు చేసి వాటినిABC అని మూడు కేటగిరీలుగా చేయడం జరిగింది. A కేటగిరీ కింద 8,945 గ్రూపులున్నాయి. ఈ గ్రూపు వారికి వివిధ కార్యక్రమాల కింద శిక్షణ ఏర్పాటు చేయడం

జరిగింది. ఈ శిక్షణ అనంతరం వారికి ఒక్కొక్క యూనిట్‌కు రు.40 వేల చొప్పున మార్జిన్ మనీ గాను, రు.6 వేలు రివాల్వింగ్ ఫండ్ గాను, ఇంకా బ్యాంకు లోన్ ద్వారా లక్ష రూపాయల చొప్పున ఈ విధంగా ఒక్కొక్క గ్రూపుకు రెండు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. అదేవిధంగా గతంలో 33,603 గ్రూపులను ఏర్పాటు చేయడం ద్వారా రెండు లక్షల 70 వేల మంది యువకులకు ఉపాధి కల్పించడం జరిగింది. అదేవిధంగా ఈ సంవత్సరం వీటి కోసం దాదాపు రు.160 కోట్లు కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు నాలుగు వేల గ్రూపులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మార్చి చివరి నాటికి మిగతా గ్రూపులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది.
ఉ. 9.20

అదే విధంగా నిరుద్యోగ సి.ఎం.ఇ.వై గ్రూప్స్‌కు రిలయెన్స్ ద్వారా ఫోన్స్ డీలర్‌షిప్ ఇప్పించి, ఉపాధి కల్పించడానికి 8 జిల్లాలలో ఈ కార్యక్రమం చేస్తున్నాము. దీని ద్వారా నిరుద్యోగులకు సెల్‌ఫోన్ డీలర్‌షిప్స్ ఇప్పించి, ఫోన్ అమ్మకాల ద్వారా ఆర్థికంగా వారిని ఆదుకోడానికి, నిరుద్యోగ యువకులకు ఇటువంటి సౌకర్యం కల్పించడం జరిగింది. రాబోయే సంవత్సరాలలో నిరుద్యోగులకు సి.ఎం.ఇ.వై ద్వారా పటిష్టంగా వారి కార్యక్రమాలు చేసుకోడానికి ఇన్స్యూరెన్స్, ఎల్.ఐ.సి రంగాల ద్వారా ప్రత్యేకంగా వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల ద్వారా నిరుద్యోగులను ఆదుకోడానికి అన్ని చర్యలనూ ప్రభుత్వం తీసుకుంటోంది.

## మధురవాడలో పోలీస్ స్టేషను ఏర్పాటు

ప్రశ్న నెం.157 (5832)

సర్వశ్రీ వి. వరదరామారావు(తెర్లాం), కె. హరిబాబు(విశాఖపట్నం), ఎన్. ఇంద్రసేనా రెడ్డి– గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) విశాఖపట్నం నగర శివారులోని మధుర వాడ వద్ద ఆ ప్రాంతంలో పెరుగుతున్న నేరాల సంఖ్యను అదుపు చెయ్యడానికి ఒక పోలీసు స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన ఏదయినా ఉందా?
ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?
ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్)ః**

అ) అవునండీ
ఆ) ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. కె. హరిబాబుః మేడమ్ స్పీకర్, విశాఖపట్నం శివారులోని మధురవాడ వద్ద పెరుగుతున్న నేరస్థుల సంఖ్యను తగ్గించడానికి ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనకు సానుకూలంగా ప్రభుత్వం స్పందించినందుకు నా ధన్యవాదాలు. ప్రభుత్వ పరిశీలనలో గల ప్రతిపాదన ఎప్పటి లోగా కార్యరూపం దాలుస్తుంది? అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన వివిధ నగరాలలో జనాభా భారాన్ని తగ్గించడానికి శివారు పట్టణాలను అభివృద్ధి చెయ్యాలనే ప్రతిపాదన ఉంది. అటువంటప్పుడు నేర ప్రవృత్తి గల వారు, పోలీసులకు ఆచూకీ దొరకకుండా శివారు ప్రాంతాలలో ఉంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? దానిని తగ్గించడానికి, విజయవాడ, తిరుపతి, గుంటూరు వంటి పెద్ద పట్టణాలలో గల శివారు ప్రాంతాలలో కూడా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం పరిశీలిస్తుందా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, పెరుగుతున్న సిటీలకు చివరిగా టౌన్‌షిప్స్ కొత్తగా వస్తున్నాయి. కొందరు నేరస్థులు అక్కడ దాక్కోడానికి వీలుంటుంది. చాలా చోట్ల ఈ సంఘటనలు జరుగుతున్నాయి. ఎక్స్‌ప్యాండ్ అయిన ప్రతి టౌన్‌లోను పోలీస్ స్టేషన్ పెట్టడానికి మ్యాన్ పవర్ చాలా అవసరం ఉంటుంది. అది కాకుండా రీఆర్గనైజేషన్ చెయ్యాలని చెప్పాము. 20,30 సంవత్సరాల క్రితం ఏర్పడిన పోలీస్ స్టేషన్స్ ఉన్నాయి. ఆ ప్రాంతాలలో నేరాల సంఖ్య తగ్గినప్పుడు, మిగతా ఎక్స్‌టెండ్ అయిన ప్రాంతాలున్నాయి కనుక, జ్యూరిస్‌డిక్షన్స్ విషయంలో రీథింక్ చెయ్యాలని చెప్పాము. ఆల్‌రెడీ రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాద్ సిటీలో చేయడం జరిగింది. మిగతా ప్రాంతాలలో కూడా ఎక్సర్‌సైజ్ చేసి, అవసరాన్ని బట్టి జ్యూరిస్‌డిక్షన్ ఛేంజ్ చేసే విధంగా చూస్తున్నాము. ఇక్కడ కూడా ఆ విధంగా చెయ్యడం జరుగుతుంది.

## రాష్ట్రంలో చిన్న మొత్తాల పొదుపుకు ప్రోత్సాహం

ప్రశ్న నెం .158 (7124)

SARVASRI K. Revathipathi(Tekkali), Smt. B. Shobha Nagi Reddy(Allagadda) , Sri G. Butchaiah Chowdary(Rajamandri),Sri,K.Atchannaidu(Harichandrapuram),SriG.Appala uryanarayana(Srikakulam) and Smt.G.Uma,

Will the Minister for Finance be pleased to state:

a) whether there is any proposal before the Government to promote Small Savings in the State.
b) If so, the steps taken by the Government to promote in this regard.

**MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (SRI Y.RAMAKRISHNUDU):**

a) Yes. The State Government promotes Small Savings as an ongoing continuous activity.

b) Steps taken by the Government to Small Savings Schemes in the State.

1. The State Government pays an incentive of 1% to Standard Agency System and Public Provident Agents and 2% to Mahila Pradhana Kshetriya Bachat Yojana Agents, in addition to the incentive that the Central Government pays.

2. We also pay "District Incentive" ranging from Rs.50 lakhs to Rs.1.25 Crores to the district administrations, based on their performance in mobilizing Small Savings, to enable them to implement developmental activities.

3. Wide publicity through multimedia programmes is organised throughout the State for popularizing various savings schemes.

4. Targets are fixed to each district and at the State level, and the performance is closely monitored on a monthly basis.

5. Focussed campaigns are organised, to mobilise Small Savings, by observing "Women Savings Day" , "Sanchayika Day" " World Thrift Day" and "Pay Roll Saving Day" , beside Six weeks' special drive during October/November.

6. DWACRA groups are being encouraged to appoint their members as M.P.K.B.Y. Agents.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డిః అధ్యక్షా, చిన్న మొత్తాల పొదుపు అనేది మధ్య తరగతి కుటుంబాలకు చాలా ఉపయోగంగా ఉంటుంది. దీని ద్వారా ఇప్పటి వరకూ ఎంత సేవింగ్స్ చేయించగలిగారు. టార్గెట్ ఏమయినా పెట్టారా? ఆ టార్గెట్‌ను రీచ్ అయ్యారా, లేదా? అంతే కాకుండా ఈ డ్వాకా లేడీస్‌ను ఎక్కువగా ఇన్‌వాల్వ్ చేసే అవసరం ఉంది. డ్వాక్రా లేడీస్ చిన్న చిన్న పనులు చేసుకుంటూ, ప్రైవేట్ చిట్‌ఫండ్స్‌లో కానీ ప్రైవేట్ వ్యక్తుల వద్ద కానీ వారి సేవింగ్స్ పెట్టుకుని, ఎక్కువగా మోసపోతున్నారు. చిన్న మొత్తాల పొదుపులో వీరు పెట్టేలా ప్రచారం చేసి, టార్గెట్ పెట్టుకుని, అమలు చెయ్యాలని కోరుతున్నాను. టార్గెట్ ఎంత, ఎంత వరకూ రీచ్ అయ్యారు?

శ్రీ కె. అచ్చన్నాయుడుః పొదుపుని అలవాటు చెయ్యడానికి ఉపయోగించే మంచి కార్యక్రమం ఈ చిన్న మొత్తాల పొదుపు. మంత్రిగారు 2002-03 సంవత్సరానికి రాష్ట్రంలోఎంత టార్గెట్‌ను విధించారు? ఏ మేరకు రీచ్ అయ్యారు? చిన్న మొత్తాల పొదుపును ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం దీని పైన ఇస్తున్న వడ్డీని ఏమయినా పెంచే ఆలోచన చేస్తుందా? గత సంవత్సరం నుంచీ ఈ సంవత్సరం ఏ మేరకు ఈ పొదుపు పెంచారనేది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణః అధ్యక్షా, స్మాల్ సేవింగ్స్ వల్ల చాలా వరకూ పేద కుటుంబాల వారు సేవింగ్స్ పెంచుకోడానెకి ఉపయోగంగా ఉంది. నాన్ అఫిషియల్స్‌ను పిలిచి, మీటింగ్స్ పెడుతున్నారు. ప్రాపగాండా చేస్తున్నారు. జిల్లా కలెక్టర్స్‌కు రు. 50 లక్షల నుంచీ రు. 1 కోటికి పైగా ఇవ్వడం వల్ల, డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌ను కలెక్టర్ దృష్టికి తెచ్చి, వారి డిస్క్రిషన్ ద్వారా చేస్తున్నారు. అయితే, ప్రస్తుతం వడ్డీ రేటు బాగా పడిపోయింది. దాని వల్ల ప్రైవేటు ఇన్వెస్ట్‌మింట్‌టు ఎట్రాక్ట్ అవుతున్నారు. కృషి బ్యాంక్, వాసవీ బ్యాంక్ వంటివి మోసం చేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితులలో వడ్డీ రేటు పెంచి, స్మాల్ సేవింగ్స్ ఎంకరేజ్ చెయ్యడానికి చర్యలు తీసుకుంటున్నారా? ఖచ్చితంగా వడ్డీ రేటు పెంచాలని కోరుతున్నాను.

డా. జి. ఉమః చిన్న మొత్తాల పొదుపు కార్యక్రమం చేపట్టి, మన రాష్ట్రంలో చాలా పెద్ద యెత్తున ముందుకు పోతున్నాము. పేద మహిళలు చాలా మంది ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలను నమ్మి మోసపోతున్నారు. మహిళలకు 2 శాతం ఇన్సెంటివ్ ఇస్తుందని చెప్పారు. దానిని పెంచే ఆలోచన ఉందా? చిన్న మొత్తాల పొదుపు కార్యక్రమాలలో మహిళల సంఖ్యలో సేవింగ్స్ చేసే వారి సంఖ్య ఎంత? ఎక్కువ శాతం మహిళలు రీపేమెంట్ చేస్తున్నారు. కనుక డ్వాక్రా గ్రూప్స్‌లో మహిళలలో చైతన్యం తేవడానికి రాయితీల వంటివి ఇవ్వడం కానీ , ఏ విధంగా ప్రభుత్వం యోచిస్తుందని అడుగుతున్నాను.
ఉ.9.30

శ్రీమతి కొండా సురేఖ(శ్యాంపేట్): అధ్యక్షా, ఈ డ్వాక్రా మహిళలను బ్యాంకు వారు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆ గ్రూపులో వారికి ఏ అప్పు లేకపోయినా పోయినా వాళ్ల భర్తలకు, వాళ్లు కుటుంబసభ్యులకు ఇవ్వవలసిన బెనిఫిట్స్

ఇవ్వకుండా అబ్జెక్ట్ చేస్తున్నారు. దీని ద్వారా గ్రూపులలో తగాదాలు వస్తున్నాయి. ఈరోజు వారికి కావలసిన ఆర్థిక సహాయం అందడం లేదు. వాళ్లలో వాళ్లకు గొడవలు వస్తున్నాయి. కాబట్టి, దయచేసి మీ ద్వారా మంత్రి గారిని బ్యాంకు వారికి ఆదేశాలు ఇవ్వవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. గ్రూప్‌లో వాళ్లకు డ్యూ వుంటే తప్ప, వారికి సంబంధించిన బెనిఫిట్స్ వారికి ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: Current year target upto Jan, 2003 వరకు అచీవ్ చేసుంది. టోటల్ నెట్ అచీవ్‌మెంట్ 2,213 కోట్ల 4 లక్షల రూపాయలు. అదే విధంగా ఈ సంవత్సరం టార్గెట్ కూడా 2,500 కోట్ల రూపాయలకు పెట్టడడం జరిగింది. ఇంట్రస్ట్ రేటుకు సంబంధించినంతవరకు కేంద్రప్రభుత్వం నిర్ణయించవలసినటువంటి ఇంట్రస్ట్ రేట్స్ ఒకప్పుడు 13% వుందో అది లోన్ రూపేణా వస్తుంది. అది ఇప్పుడు 10.5% వరకు తగ్గించడం జరిగింది. ఇంకా భవిష్యత్తులో కూడా తగ్గించమని కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నాము. అదే విధంగా ఎవరైతే పొదుపు చేసుకున్నారో వాళ్లకు కూడా మిగతా ఇన్‌స్టిట్యూషన్ కంటే ఎక్కువగా ఇంట్రస్ట్ రేటు ఉన్నట్లయితే స్మాల్ సేవింగ్స్ పట్ల ఎక్కువ అట్రాక్షన్ ఉంటుందని కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది అదే విధంగా డ్వాక్రా గ్రూప్స్ చేసే పొదుపు స్మాల్ సేవింగ్స్ క్రిందకి రావు. That is a separate question. If she comes in another form the Minister concerned will answer it. అదే విధంగా ఇన్‌సెంటీవ్స్ టు మహిళల సంఘాలకు ఏవైతే స్మాల్ సేవింగ్స్ చేసుకుంటున్నారో ఆ స్మాల్ సేవింగ్స్ చేసుకునేటువంటి మహిళా సంఘాలకు ఇన్‌సెంటీవ్స్ ఇస్తే బాగుంటుందని అన్నారు. What ever incentives we are now implementing that are applicable to even mahila sanghas.

## మలక్‌పేట నియోజకవర్గంలో రోడ్లు వేయుట

ప్రశ్న నెం. 159( 7054)

సర్వశ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి ,కె.లక్ష్మణ్(ముషీరాబాద్) – గౌరవనీయులైన పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ) గత మూడు సంవత్సరాలకాలంలో మలక్‌పేట నియోజకవర్గంలో అవసరమైన చోట్లలో కొత్త రోడ్లను వేయడానికి బదులుగా, ఇప్పటికే వున్న రోడ్లపై రోడ్లను వేయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టప ఏర్పడిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకొన్న చర్యలు ఏమిటి?

ఇ) రోడ్లను వేయడానికి ప్రభుత్వం ఏవేని ప్రమాణాలను నిర్ణయించిందా;

ఈ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**పురపాలక శాఖా మంత్రి (శ్రీ బి.వి.మోహన రెడ్డి ):**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) అవునండీ

ఈ) సాధారణంగా ఎం .సి.హెచ్ రోడ్డును వేసినప్పుడు, అది కనీసం 15 సంవత్సరాల పాటు ప్రజలకు ఉపయోగపడాలి. బి.టి.రోడ్డు వేసినడు లేదా దానిపై మళ్లీ వేసినపుడు ఆ రోడ్డు మూడు నుండి అయిదు సంవత్సరాల పాటు ఉపయోగించాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, హైదరాబాను సిటీలో ఎన్ని ఏజెన్సీలు వున్నాయి? రోడ్లు వేయడానికి ఆ యొక్క ఏజెన్సీస్ మధ్యన ఏమైనా కోఆర్డినేషన్ వుంటా? గత పదిహేను సంవత్సరాలలో సి.సి రోడ్లు ఎన్ని వేశారు? వాటి మీద మళ్లీ బి.టి రోడ్లు, సి.సి రోడ్లు ఎన్ని వేశారో ఏమైనా information మీ దగ్గర వుందా. అదే రకంగా బి.టి. రోడ్లు కనీసం మూడు సంవత్సరాలు వుండాలని చెప్పారు. మూడు సంవత్సరాల నుండి ఎన్ని బి.టి. రోడ్లు వేశారు? ఆ వేసిన దాని మీద మళ్లీ వేస్తున్నటువంటి లిస్ట్ మీ దగ్గర ఏమైనా వుందా, లేదంటే మీ దగ్గర వున్నటువంటి నాలుగైదు డిపార్ట్‌మెంట్స్ ఏవైతే వున్నాయో, గత మూడు సంవత్సరాలలో వేసినటువంటి బి.టి. రోడ్లు కాని గత పదిహేను సంవత్సరాలలో వేసినటువంటి సి.సి. రోడ్లు కాని ఆ సమాచారం మాకు అందజేస్తారా.

శ్రీ. బి.వి. మోహన రెడ్డి: నా దగ్గర సమాచారం వుంది, గత మూడు సంవత్సరాలది వుంది. మీరు పర్మిషన్ ఇస్తే గౌరవసభ్యులకు ఇచ్చే ఏర్పాటు చేస్తాను. ఈ రోజు ఇప్పుడు శాసనసభ్యులు అడిగినట్లు ఏజెన్సీలు R&B, MCH, Quli Qutubshah, మూడు కలసి ఈ రోడ్లు వేస్తున్నారు. దాదాపు 2001లో 50.5 కోట్ల ఖర్చుతో తారు రోడ్లు 108 కి.మీ లకు 740 పనులు జరిగాయి. సిమెంట్ రోడ్లు 72 కి.మీ. లకు 497 పనులు జరిగాయి. ఇతర రోడ్లు 15 కి.మీ. లకు 120 పనులు చురుకుగా జరిగాయి. మొత్తం 190 కోట్లతో కి.మీ 1360 పనులు 2001 సంవత్సరంలో కార్పొరేషన్లు చేశాయి. 2001-2002 సంవత్సరంలో 28.72 కోట్ల రూపాయలు 176 కి.మీ. తారు రోడ్లుకు, 1302 పనులు జరిగాయి, సిమెంటు రోడ్లు 118 కి.మీ. 802 పనులు చేయడం జరిగింది. ఇతర రోడ్లు 19 కి.మీ. లకు 102 పనులు జరిగాయి. 2003 సంవత్సరానికి 56.7 కోట్ల ఖర్చుతో తారు రోడు 110 కి.మీ లకు 835 పనులు జరిగాయి. సిమెంటు రోడ్లు 75 కి.మీ లకు 550, ఇతర రోడ్లు 16 కి.మీ లకు 110 మొత్తం 1536 పనులు జరిగాయి. మూడు సంవత్సరాలలో సిమెంటు రోడ్డు, మొత్తం కలిసి 710 కి.మీ లకు 5220 పనులతో 194.84 కోట్లు కార్పొరేషన్ దావరా జరిగిందని చెప్పి గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియజేసున్నాను. అదే విధంగా కులీ కుతుబ్‌షా డెవలెప్‌మెంట్ అథారటీ గత రెండు సంవత్సరాలలో ఒకసారి ఆలోచించినట్లయితే 2002 - 2003 సంవత్సరంలో 16 కోట్ల రూపాయలతో 303 పనులు చేయడం జరిగింది. సిమెంటు రోడ్లు 6 కోట్లతో 135 పనులు, తారు రోడ్లు నాలుగు కోట్లతో 29 పనులు జరిగాయి. మిగతా వాటికి, కమ్యూనిటీ హాల్స్ కి 6 పనులు, మొత్తం పదహారు కోట్లతో 331 పనులు జరిగాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: వారు పంపిస్తామంటే రికార్డు చూసిన తరువాత ప్రశ్న వేస్తాము. ఈలోపల హుడా వాళ్లు కొన్ని ప్లేసెస్‌లో సర్వీస్ రోడ్లు తీసుకున్నారనే విషయం మీదృష్టికి ఏమైనా వచ్చిందా? మీరు చెప్పినటువంటి R&B, MCH, Quli Qutubshah మూడే చెప్పారు. కొన్ని సర్వీస్ రోడ్లు హుడా వాళ్లు డెవలప్ చేశారు. ఆ వివరాలు కూడా ఇస్తే బాగుంటుంది. ఈ వివరాలన్నీ ఇచ్చినతరువాత ప్రశ్న వేస్తాను.

శ్రీ బి.వి. మోహన రెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా వారికి వివరాలు అందజేస్తాను.

## రాజమండ్రి, మధురపూడి విమానాశ్రయాన్ని ఆధునికీకరించుట

ప్రశ్న నెం .160( 7288)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయమును తెలిపెదరాః

అ) రాజమంత్రి దగ్గరలోని మధురపూడి విమానాశ్రయాన్ని దాదాపు రూ. 8.00 కోట్లను ఖర్చు చేస్తూ ఆధునీకరించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, దీనిని ఏ కారణం చేత విమానాలకు ఉపయోగించడం లేదు?

ఇ) రెగ్యులరుగా విమానాలు నడిపేటట్లు చూడడానికి రాష్ట్రప్రభుత్వం తీసుకొంటున్న చర్యలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):**

అ) అవునండీ, దాదాపు రూ. 8.67 కోట్లను ఖర్చు చేస్తూ రాజమండ్రి దగ్గంలోని మధురపూడి విమానాశ్రయాన్ని ఆధునికీకరించడం జరిగింది.

ఆ) ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు సంబంధించి నంత వరకు బోయింగ్ 737 విమానమే అతి చిన్న ఎయిర్ క్రాఫ్ట్‌గా వుంది. ఇది 120 మంది ప్రయాణీకులను తీసుకు వెళ్లే సామర్థ్యం కలిగి వుంది. బి. 737 రాజమండ్రి వద్ద దిగ లేదు.

ఇ) కొత్త రన్‌వేను నిర్మించడానికి వైజాగ్ విమానాశ్రయాన్ని అభివృద్ధి పరచడానికి, గౌరవ పౌర విమానయాన శాఖ మంత్రిగారు శంఖుస్థాపన చేస్తూ ఇండియన్ ఎయిర్ లైన్సు వారు ఏ.టి.ఆర్. 42 వంటి చిన్న తరహా ఎయిర్ క్రాఫ్ట్‌లను కొనుగోలు చేసే ప్రతిపాదన వుందని తెలియజేశారు. అంతేకాకుండా ఈ చిన్న తరహా ఎయిర్ క్రాఫ్ట్‌లనుతీసుకొన్నపుడు రాజమండ్రి విజయవాడలలో విమానాలను ప్రవేశ పెడతామని హామీ ఇచ్చారు.

## రాష్ట్రంలో బి.టి. పత్తి విత్తనాలను వాడిన రైతులు పొందిన నష్టాలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .160–ఎ(7617– యు.)

డా. పి. శంకర్ రావు(షాద్‌నగర్), డా.యం .వి. మైసూరా రెడ్డి(కమలాపురం), శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల)– గౌరవనీయులైన వ్యవసాయ శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ) మాన్సెంటో - మహికో కంపెనీలు సరఫరా చేసిన బి.టి పత్తివిత్తనాలు నాటిన రైతులు భారీగా నష్టపోయిన విషయం వాస్తవమేనా;
ఆ) పైన తెలిపిన కంపెనీలు సరఫరా చేసిన విత్తనాలు మన రాష్ట్రంలోని మన వాతావరణం, ఇతర పరిస్థితులకు తగినవిగా లేవని రైతులు అనుమానం వ్యక్త పరచిన విషయం కూడా వాస్తవమేనా;
ఇ) అయితే, రాష్ట్రంలోని పత్తి రైతులను కాపాడటానికి ప్రభుత్వం సంస్కర ణ చర్యలను తీసుకుంటుందా?

**వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు):**

అ) బి.టి పత్తి రకాన్ని ఇతర హైబ్రిడ్ రకాలతో పోల్చిచూసినప్పుడు గింజపరిమాణం చిన్నగా వున్నదని, ముఖ్యంగా పొడవు తక్కువగా వున్నదని కొంత మంది రైతులు ఫిరాజు చేశారు. వీటితో పాటు దిగుబడి ఆశించినన దాని కంటే తగ్గిపోవడం మూలంగా మార్కెటు ధర ఆశించిన దానికంటే తగ్గిపోయింది.
ఆ) లేదండీ.
ఇ) 1. ప్రస్తుత కాలంలో బి.టి పత్తిపై గడించిన అనుభవాన్ని రైతులకు తెలియజేయడమవుతుంది.
2. విత్తన వ్యయాన్ని అధికంగా తగ్గించవలసిందిగా కంపెనీని కోరడమవుతుంది.
3. అధిక దిగుబడి సామర్థ్యం, ముఖ్యంగా పొడవయిన ట్రాన్స్‌జెనిక్ హైబ్రెడు విత్తనాలను అభివృద్ధి చేయాలని ప్రయివేటు విత్తనాల కంపెనీలకు సలహా ఇవ్వడం అవతుంది.

డా. పి. శంకర రావు: అధ్యక్షా, మంత్రి గారు (ఎ) ఆన్సరులో చెప్పారు సీడ్ లెస్ yield ఇచ్చిందని. అదే విధంగా (బి) ఆన్సర్‌కు చెప్పారు నో అని. It is a fact that the seeds ఏవైతే వున్నాయో, సబ్‌స్టాండర్డ్ సీడ్స్ వున్నాయి, తరువాత రైతులకు yield ఎక్కువ ఇస్తే రోగాలు రావని చెప్పారు. అదే విధంగా ఆఫీసర్లు రైతులకు నచ్చ చెప్పారు, కాని తరువాత చూస్తే రోగాలు విపరీతంగా వచ్చాయి. అదే విధంగా గ్రోత్ yield అనుకున్న దాని కంటే చాలా తక్కువ వచ్చింది.
ఉ.9.40

దిగుబడి రెండు క్వింటాళ్లు పర్ ఏకర్ వచ్చింది. అదే విధంగా దీని ధర నార్మల్ సీడ్స్‌కన్నా ఎక్కువే వున్నది. ఒక క్వింటాళు రూ. 2500 లు వుంది. నార్మల్ సీడ్స్ కు సంబంధించిన కాటన్ ధర రూ. 1600 లు క్వింటాళు వుంది. దీనిమీద రైతులకు ఎకరానికి రూ. 16వేలు ఖర్చు సుమారుగా వచ్చింది. కాని ఎకరానికి మూడు, నాలుగు వేల రూపాయల దిగుబడి కూడా రాలేదు. సుమారుగా రూ. 12, 13 వేలు రైతులకు నష్టం వచ్చింది. మంత్రిగారు ఇచ్చిన ఆన్సర్ కన్‌విన్సింగ్‌గా లేదు. మంత్రిగారు కంపెనీ వాళ్లకు లాభంవచ్చే విధంగా మాట్లాడడం మంచిది కాదు. రైతులు సుమారు నాలుగు జిల్లాలలో తొమ్మిద వేల ఎకరాలలో ఈ పంటను పండించారు. మహబూబ్‌నగర్, కరీంనగర్, గుంటూరు, వరంగల్ జిల్లాలలోని వేలాది మంది రైతులకు ఈ కంపెనీ అబద్ధాలు చెప్పి రైతులకు నచ్చజెప్పి ఈ పంటను వేయించడంవల్ల రైతులు విపరీతమైన నష్టానికి గురయ్యారు. వారికి పెట్టుబడి కూడా రాలేదు. రూ. 12, 13 వేలు ఎకరానికి నష్టం వచ్చింది. వేరే సీడ్స్ వల్ల ఎకరానికి సుమారు రూ. 20వేలు లాభం వచ్చింది. ఈవిధంగా బి.టి. కాటన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. కంపెనీలకు లాభం చేకూర్చే విధంగా మంత్రిగారు సమాధానం చెబితే ఎలా? ఈ బి.టి. కాటన్ వల్ల కనీస లాభం కూడా లేకుండా నష్టపోయిన రైతులందరికీ సదరు కంపెనీ నుంచి నష్టపరిహారం ఇప్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

రైతులను నష్టానికి గురి చేసి ఆ కంపెనీని వెంటనే బ్యాన్ చేసి సదరు కంపెనీ నుంచి నష్టపోయిన రైతులందరికీ కూడా నష్టపరిహారం ఇప్పించేలా వెంటనే ముఖ్యమంత్రిగారు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు ఒకవైపు ఈ బిటి కాటన్ సీడ్స్ నాణ్యత లేకపోవడం వల్ల ఉత్పత్తి తగ్గిపోయిందని, మార్కెట్‌లో గిట్టుబాటు ధర రైతులకు లభించలేదని అంగీకరిస్తూనే, ఆ విత్తనం గురించి ఎటువంటి నెగెటివ్ రిమార్కు లేకుండా చెప్పారు. కరీంనగర్ జిల్లాలో ఈవిధంగా రైతులు నష్టంపోవడం మొదటి సారి కాదు. గతంలో ఎక్సెస్ కంపెనీ పత్తి విత్తనాలు నాటడం వల్ల వరంగల్, కరీంనగర్ రైతాంగం పూర్తిగా పంట నష్టపోవడం జరిగింది. ఇదే గౌరవ వ్యవసాయశాఖామంత్రిగారు ఇదే శాసనసభలో వరంగల్, కరీంనగర్ జిల్లాల రైతులను ఆదుకోవడానికి కంపెనీ నుంచి నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని ప్రకటన చేశారు. కాని అమలులో చూస్తే కేవలం వరంగల్ జిల్లా రైతులకు మాత్రమే నష్టపరిహారం ఇప్పించారు. కరీంనగర్ జిల్లాకు చెందిన గౌరవ మంత్రి దామోదర్‌రెడ్డి గారి నియోజకవర్గంలో ఎక్సెల్ కాటన్ పత్తి విత్తనాలు నాటడం వల్ల రైతులు నష్టపోయారు. గతంలో ఒకసారి ఎక్సెల్ కంపెనీ పత్తి విత్తనాల మూలంగా నష్టపోయిన కరీంనగర్ జిల్లా రైతులకు నష్టపరిహారం అందలేదు, పైగా మళ్లీ ఈ బిటి కాటన్ విత్తనాల మూలంగా అక్కడి రైతాంగం నష్టపోయారు. ఈ విత్తన కంపెనీని వెంటనే బ్లాక్‌లిస్టులో పెట్టి సదరు కంపెనీ వాళ్లతో నష్టపరిహారం రైతులకు ఇప్పించాలని గౌరవ వ్యవసాయ శాఖా మంత్రిగారిని కోరుతున్నాను. ఆవిధంగా చేసినపుడే రైతులను ఆదుకున్న వారమవుతామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావుః అధ్యక్షా, ఈ బి.టి. కాటన్‌ను మన దేశంలో మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరమే కమర్షియల్ పంటగా సాగు చేయడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోబాటు ఇతర రాష్ట్రాలు కూడా ఈ బి.టి. కాటన్‌ను మొదటి పర్యాంగా కేంద్రంలో వున్నటువంటి జిఇఎసి కమిటీ వారి అప్రూవల్ ఇచ్చిన తర్వాత వేయడం జరిగింది. మన రాష్ట్రంలో దాదాపు 1520 గ్రామాలలో 9341 హెక్టార్లలో 6989 మంది రైతులు వేశారు. బి.టి. కాటన్‌కు సంబంధించి ఒక్కొక్క ప్యాకెట్ 450 గ్రాములుంటుంది. ఒక ఎకరానికి ఒక ప్యాకెట్ వేస్తారు, ప్యాకెట్ ఖరీదు రూ. 1600 లు చేసి అమ్మారు. ప్రత్తి పంటను ముఖ్యంగా ఆశించేది బోల్‌వార్మ్(కాయ తొలిచే పురుగు). దానికి సంబంధించి బి.టి. కాటన్ ఎఫెక్టివ్‌గా పని చేస్తుందనే అభిప్రాయం వుంది. మన భూమిలో వుండే మైక్రో ఆర్గానిజమ్స్‌లో బ్యాసిల్లస్ స్పోరోజిన్స్ పెంచే గుణం వుండడం వల్ల టెక్నికల్లీ మోడిఫైడ్ పద్ధతి ద్వారా దీంట్లోకి చొప్పించారు. బి.టి. కాటన్ అమెరికా, ఆస్ట్రేలియా, చైనాలలో పెద్ద ఎత్తున సాగవుతోంది. మన దేశంలో కూడా దీనపై కంపెనీ వారు విచారణ చేసుకున్నారు. ఈ బి.టి. పంటలో వున్న ఆసక్తితో చాలా మంచి ఫలితాలు వస్తున్నాయనే ఆశాజనకమైన వార్తలు కొన్ని వచ్చాయి. అమెరికన్ బోల్‌వార్మ్‌కు సంబంధించి దానికి మామూలుగా వాడే నంబర్ ఆఫ్ స్ప్రేస్ కన్నా బాగా తగ్గడానికి మాత్రమే ఈ బి.టి. కాటన్ దోహదం చేస్తుందని, కాని వైట్ ఫ్లై కాని ఇఫెక్ట్స్, జాసిడ్స్ వంటి వాటికి అది ఉపయోగపడదని చాలా స్పష్టంగా అంతకు ముందునుంచి కూడా చెప్పడం జరిగింది. కంపెనీ వాళ్ల లిటరేచర్‌లో కూడా అమెరికన్ బోల్ వార్మ్ మీద ఎఫెక్టివ్‌గా పని చేస్తుందని మాత్రమే వాళ్ల మెన్షన్ చేయడం జరిగింది. దీని ఫలితాలు ఎలా వున్నాయనే విషయానికి సంబంధించి యూనివర్శిటీ పక్షంగా, వ్యవసాయశాఖ పక్షంగా సమాచారం సేకరిస్తున్నాం . దాంట్లో భాగంగానే నంబర్ ఆఫ్ బోల్స్ తక్కువగా వునాయని, సైజు కూడా తక్కువగా వుంటోందని, స్టేపుల్ లెంగ్త్ నాన్ బి.టి. వెరైటీస్‌తో పోల్చుకుంటే తక్కువగా వుండడం వల్ల మార్కెటులో ఇతర కంపేరబుల్ వెరైటీస్ కన్నా ధర వంద, రెండు వందల రూపాయలు క్వింటాళుకు తక్కువ వస్తోందని, ఆవిధంగా రైతులకు సరైన సంతృప్తి కలగడం లేదనే విషయం మా పరిశీలనలో కనిపించింది. చాలా సమాచారం సేకరించాం . మైసూరారెడ్డిగారు, శంకర్ రావు గారు కూడా ఒక లెటర్ వ్రాశారు. దానిపై కూడా సమాచారం సేకరిస్తున్నాం . ఈ పంట వేసిన తర్వాత రైతులు ఏవిధంగా ఫీల్ అవుతున్నారు, వారి రియాక్షన్స్ ఏమిటనే సమాచారాన్ని కూడా సేకరిస్తున్నాము. దీనికి సంబంధించి మన రాష్ట్రంలో మెమోరాండవ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ వుంది. దాని ప్రకారంగా జెర్మినేషన్ తక్కువగా వున్నా, ఇతర కంపేరబుల్ వెరైటీస్ కన్నా ఈల్డింగ్ తక్కువగా వచ్చినపుడు దానికి నష్టపరిహారం చెల్లించడానికి సాధ్యం

అవుతుంది. గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డి గారు ప్రస్తావించినట్లు వరంగల్ జిల్లా రైతులు మాకు స్నేహితులు కాదు,కరీంనగర్ జిల్లా రైతులు దూరం కాదు. వరంగల్ జిల్లాలో రైతులు సకాలంలో ఫిర్యాదులు చేశారు. పద్ధతి ప్రకారం రైతులు, కంపెనీ ప్రతినిథులు, రెవెన్యూ డిపార్టుమెంటు, అగ్రికల్చర్ డిపార్టుమెంటు అంతా దగ్గర వుండి సైంటిఫిక్ ఎవాల్యుయేషన్ చేయడం జరిగింది. ఆవిధంగా చేసి భారదేశంలో ఏ రాష్ట్రంలో, ఏ ప్రభుత్వం చేయని విధంగా రు. 2.5 కోట్ల నష్టపరిహారాన్ని ఎక్సెల్-35 కంపెనీ నుంచి ఇప్పించడం జరిగింది. ఈ బిటి కాటన్ విషయంలో రైతు సోదరులు తమకు నష్టం వచ్చిందని భావించి కాంప్లెయింట్ చేస్తే, దీనికి సంబంధించి కూడా మెమోరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ వుంది కాబట్టి, తప్పనిసరిగా తగు చర్యలు తీసుకుని సదరు కంపెనీ నుంచి రైతులకు నష్టపరిహారం ఇప్పించే విషయంలో ప్రభుత్వం వెనకకు పోదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః స్పీకర్ మేడమ్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేయడంలో ఎవరికీ అభ్యంతరం లేదు. టెక్నాలజీ కరెక్టా, కాదా? లేక ఈ టెక్నాలజీ వల్ల నష్టం జరిగిందా అనే విషయంలో ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ బి. టి. కాటన్ వేసి నష్టపోయిన రైతులు ఎవరైతే వున్నారో వాళ్ల ఒక రెప్రజెంటేషన్ ఇచ్చారు.

ఆ రెప్రజెంటేషన్ మీద ఎ.డి. (అగ్రికల్చర్) ఒక రిపోర్టు తయారు చేసి అందులో ఏమి చెప్పారంటే B.T. Cotton is grown in sandy clay, loose soils of the district during the first week of June, 2002 అన్నారు. ఆ తర్వాత వాళ్ళు ఇన్‌స్పెక్ట్ చేసినపుడు బోల్స్ ఫార్మేషన్ స్టేజీ 90-95 డేస్ అని అన్నారు. అంటే దాదాపు సెప్టెంబరులో ఎ.డి. గారు ఆ పంట వేసిన స్థలాన్ని ఇన్‌స్పెక్షన్ చేయడం జరిగింది.

ఉ.9.50

B.T cotton which is supposed to be resistent has got very little resistence as the farmer has to spray twice or thrice అని కూడా రిపోర్టు ఇచ్చారు. రిపోర్టు ఇచ్చినవ తరువాత సెప్టెంబర్ జరిగిన తరువాత కమీషనర్ గారు ఒక్కటే చెబుతున్నారు. బిటి కాటన్ ఎక్కడ వేశారో అక్కడకు జె. డి గారు వెళ్లి ఇన్‌స్పెక్ట్ చేసి వారం వారం రిపోర్టు పంపించమని అన్నారు. అది పత్రికలలో కూడా వచ్చింది. అది కూడా మీకు పంపిస్తాను. చూడండి. తరువాత జెనటిక్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ వచ్చింది. ఆ కమిటీలో మన కమీషనర్ గారి తరపున వెంకటేశ్వర్లు, జె. డి., అగ్రికల్చర్ గారు కూడా నవంబర్‌లో వెళ్లి కరీంనగర్, నల్గొండ, వరంగల్ జిల్లాలు పరిశీలన చేసి బాగా ఉంది అన్నారు. మరి అప్పుడు బాగా ఉంటే ఇప్పుడు ఎందుకు నష్టపోయారు? సెప్టెంబర్‌లో జె.డి గారు మహబూబ్ నగర్‌లో చూసినప్పుడు రిపోర్టు ఎందుకు పంపించ లేదు? మేము లెటరు పెట్టిన తరువాత మీరు టెలిఫోనిక్ మెసేజ్ ఇస్తే అప్పుడు ఆయన సెప్టెంబర్‌లో పరిశీలన చేసి రిపోర్టు పంపించారు. కాబట్టి ఆ తప్పంతా కొత్తగా టెక్నాలజీ తెచ్చిన ప్రభుత్వానిదే. ఆ న్యూ టెక్నాలజీ సక్రమంగా ఉందో, లేదో చూసుకోవలసిన బాధ్యత కమిటీకి ఉంది. పూర్తి బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ప్రభుత్వం కూడా చూసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందింది. తరువాత కంపెనీ కూడా వారు చెప్పిన పద్ధతి ప్రకారం బోల్‌వారమ్స్‌కు రెసిస్టెన్స్ లేకుండా పోయి పంట నష్ట పోయారు. మహబూబ్‌నగర్‌లో ప్రత్యక్షంగా చూశారు. అది పంట ఉండగానే చూశారు. మీరు పరీక్ష చేశారు. కాబట్టి మహబూబ్ నగర్ జిల్లాలో అయితేనేమి, ఇతర జిల్లాలలో అయితేనేమి పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తారా? మీరు ఇన్‌స్పెక్ట్ చేసిన ప్రకారం ఇవన్ని సక్రమంగా లేవని మీ జె. డి గారే సెప్టెంబరులో రిపోర్టు ఇచ్చారు. జెనటికల్ ఇంజనీరింగ్ వారు బాగుంది అని ఇచ్చారు. కంపెనీ వారు చెప్పినట్లు నడుచుకుంది. ప్రభుత్వం జె. డి ఇచ్చిన రిపోర్టును ఆధారం చేసుకుని సెప్టెంబరులోనే చర్యలు తీసుకుని ఉంటే వరంగల్, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాల్లో నష్టపరిహారం చెల్లించే వారు. ఆలస్యం లేకుండా రైతుకు మేలు జరిగేది. మీరు ఎందుకు

చేయలేకపోతున్నారు? కనుక వెంటనే నష్ట పరిహారం ఇచ్చే విధంగా ఏమి చర్యలు తీసుకుంటారో ఈ వైఫల్యానికి ప్రభుత్వం అధికారుల మీద ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలి. జెడి గారు సెప్టెంబరులో రిపోర్టు పంపితే ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలి.

శ్రీ బి. నారాయణ రెడ్డి:- అధ్యక్షా, సీడ్స్ ఇచ్చిన తరువాత time to time కంపెనీ వారు గైడెన్స్ ఇవ్వాలి. గవర్నమెంట్ లాప్సెస్ వల్ల రైతులు ఇవ్వాళ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ విషయంలో కాంపెన్సేషన్ ఇప్పించడానికి ప్రభుత్వం రెస్క్యూకి రావాలి. దీని పైన చర్య తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. వారు స్పెసిఫిక్‌గా చెప్పడం లేదు.

MADAM SPEAKER: You are not seeking clarification. I call Jeevan Reddy.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు గౌరవ మంత్రి గారు వరంగల్ జిల్లా, కరీంనగర్ జిల్లా మాకు రెండూ సమానమే. ఎలాంటి బేదాభిప్రాయం లేదని చెప్పారు. చాలా సంతోషం. వరంగల్ జిల్లా పత్తి రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలి. కరీంనగర్ జిల్లాకు సంబంధించిన జిల్లా వ్యయసాయ శాఖ వారు జిల్లా కలక్టరు గారు ఎక్సెల్ పత్తి విత్తనం పెట్టడం వల్ల ఇన్ని కోట్ల రూపాయలు నష్ట పోయారని స్పెసిఫిక్‌గా నివేదిక పంపించారు. మీరు కేవలం ప్రకటనకే పరిమితం అయ్యారు తప్ప కరీంనగర్ జిల్లా ప్రజల పట్ల వ్యత్యాసం చూపిస్తున్నారు. స్పెసిఫిక్‌గా చెప్పించండి. మేము ఏమీ చూడలేదు. కరీంనగర్ జిల్లా రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని స్పెసిఫిక్‌గా కోరుతున్నాను.

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వర రావు:- అధ్యక్షా, ఇప్పుడు పత్తి పంటలో వెరైటీ టైప్ కాటన్ సీడ్స్, హైబ్రీడ్స్ అని డిఫరెంట్ టైప్స్ ఆఫ్ సీడ్స్ ఉంటాయి. దానిలో జి.ఇ.ఏ.సి కమిటీ వారు ఇంకా కొంతమంది ఈల్డ్ బాగా వచ్చే వాటిని పరిశీలన చేస్తూ జెనిటికల్లీ మాడిఫైడ్ ఆర్గానిజమ్స్‌ని ఈ కొత్త పంటలోకి చొప్పించినప్పుడు ఫలితాలు ఏ విధంగా ఉంటాయి? ఎన్విరాన్‌మెంట్ కాని, హ్యూమన్ సేఫ్టీ కాని, ఫుడ్ విషయంలో కాని ఏమైనా పొరపాట్లు జరగడానికి అవకాశం ఉన్నదా అని ఆ లైనులో మూడు సంవత్సరాలు పరిశీలన చేసిన తరువాత వారు ఆమోదం ఇచ్చారు. ఈ సబ్జెక్ట్ పైన ఇప్పటికీ ఇంకా సైంటిస్టులలోనే బేధాభిప్రాయాలు ఉన్నాయి. కొంతమంది దీనిని చాలా గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. బయోటెక్నాలజీని మనం ఉపయోగించుకునే దానిని గురించి కొంత మంది వాదన చేస్తున్నారు. This is beyond the purview of our capacity. కానీ మేము దీనికి సంబంధించినంతవరకు క్లోజ్‌గా మానిటర్ చేయడానికి ప్రయత్నం చేశాము. ఎందుకంటే We thought that the farmer should get educated. గత మూడు సంవత్సరాలుగా ఈల్డింగ్ కంపేర్ చేసి కాంపెన్సేషన్ ఫిక్స్ చేస్తాము. ఈ సంవత్సరం మొట్టమొదటి సారి పత్తి పంట వేశారు కాబట్టి రైతులు కంప్లయింట్ చేస్తే కంపెనీ వారికి చెప్పిన ఈల్డ్‌తో పోల్చి దాని పైన కాంపెన్సేషన్ ఇప్పించడానికి తప్పనిసరిగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

రెండవది – కరీంనగర్ జిల్లాలో ఇందాక నేను చెప్పినట్లు ఎమ్.ఓ. యు లు కూడా ఫలానా విధంగా ఉండాలని అన్నప్పుడు ఆ ప్రకారం సరైన నిర్ణయం జరగలేదు అనుకుంటే రాష్ట్ర కమిటీకి అపీల్ చేసుకోవడానికి ప్రొవిజన్ పెట్టడం జరిగింది. దానిలో కూడా గతంలో కూడా గౌరవ సభ్యులు కొంతమంది అడగడం జరిగింది. ఆ రకంగా ఉన్నటువంటి ఎమ్.ఓ.యు ప్రకారం ప్రొసీడ్ అయ్యి ఆరోజు ఇచ్చాము. ఇప్పుడు కూడా ఇస్తూనే ఉన్నాము. తప్పని సరిగా ఆ విధంగా చేస్తాము. పరిశీలన చేయలేదు అని గౌరవ సభ్యులు చెప్పడం సరైనది కాదు. రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటుంది అని మీ ద్వారా గౌరవ సభ్యులకు, అలాగే రైతు సోదరులకు ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.
ఉ.10.00

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి:అధ్యక్షా, సమాధానం సూటిగా రాలేదు. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్ ఒక రిపోర్ట్ పంపించారు. ఆయన సెప్టెంబర్ ప్రాంతంలోనే ఈ ప్రాంతాన్ని విజిట్ చేసి యిక్కడ వేసిన పంటలను పరిశీలించి, ఈ పంట నష్టపోయినట్లుగా ఒక రిపోర్టు తయారు చేశారు. ఆ రిపోర్టును కమిషనర్ గారికి పంపించారో, లేదో తెలియదు. జవాబు సమగ్రంగా లేదు. వారు రిపోర్టు అడిగినప్పుడు మాత్రమే పంపించారు. ఇన్‌స్పెక్ట్ చేసిన వెంటనే రిపోర్టు పంపించవలసిన అవసరం వుంది. ఆ రిపోర్టును ఎందుకు పంపించలేదు? మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన జెడి చర్యలు తీసుకుంటారా? బోన్ సైజ్ ఫార్మ్ అయి రైతులకు అన్యాయం జరుగుతోందని కంప్లయింట్ యిచ్చారు. జెడి యిన్‌స్పెక్ట్ చేసిన తరువాత పంట బాగాలేదని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు నష్టపరిహారం కంపెనీ ద్వారా యిప్పించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు: మైసూరారెడ్డిగారు చెప్పిన విషయం తప్పకుండా పరిశీలిస్తాము. మీ ద్వారా చెప్పేది ఏమంటే , కొన్ని నేలల్లో హైబ్రీడ్ కాటన్ వేయడం సూటబుల్ కాదు. ఎర్ర నేలలు, దుబ్బ నేలలు, తేలిక నేలల మీద హైబ్రీడ్ కాటన్ వేయడం వల్ల సంతృప్తికరమైన ఫలితాలు, దిగుబడి రాదని ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. తెలంగాణా జిల్లాలలో వర్షాధారం ద్వారా పండించే హైబ్రీడ్ కాటన్ , రెడ్ సాయిల్‌లో పండించే కాటన్ దిగుబడి తగ్గుతోంది. ఏ కారణం వల్ల దిగుబడి తగ్గిందనేది రిపోర్టు తెప్పించుకొని కంపెనీ పొరబాటు వుంటే నష్టపరిహారం తప్పకుండా యిప్పిస్తాము. అక్కడి సాయిల్ కండిషన్స్, రైతుల యొక్క కల్టివేషన్ ప్రాక్టీసెస్ కూడా పరిగణనలోనికి తీసుకోవలసిన అవసరం వుంది.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: విత్తనాలు సప్లయ్ చేసింది కంపెనీయే కదా.

మేడమ్ స్పీకర్: ఒక్కొక్కరికి రెండు సార్లు అవకాశం యిచ్చాను. మళ్లా అడుగుతే ఎలా?

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సరిగా సమాధానం చెప్పలేదు. మీరు మా రెస్క్యూకి రావాలి. మంత్రిగారు జవాబులో సాయిల్ బాగుందా, లేదా, కండిషన్స్ ఏమిటనేది పరిశీలిస్తామని అన్నారు. సాయిల్ సూట్ అవుతుందా , లేదా అనేది కంపెనీ పరిశీలించిన తరువాతనే విత్తనాలు సప్లయ్ చేయాలి. కంపెనీ వారు వేయమన్నారు కాబట్టి కంపెనీ వారి తప్పు వుంది. రెగ్యులేటరీ మెకానిజం చేయడంలో ప్రాబ్లం వచ్చింది. కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో పత్తి రైతాంగానికి జరిగిన నష్టాన్ని పూరించడానికి కంపెనీ మీద ఒత్తిడి తెచ్చి పే చేయించడం కోసం చర్యలు తీసుకుంటారా? కంపెనీ అక్కడకు వెళ్లి విత్తనాలు యిచ్చింది.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, ఇందాక కూడా చెప్పాను. కంపెనీవల్ల పొరబాటు జరిగినట్లుగా నిర్ధారణ అవుతే తప్పకుండా యిప్పిస్తామని చెప్పాను. అందులో వెనక్కి పోయే ప్రశ్నే లేదు.

## గిద్దలూరు నియోజక వర్గంలోని 18వ శతాబ్దపు శివాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .160-బి(7615 -యం)

శ్రీమతి పి. సాయి కల్పన – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ఏమైనా ప్రతిపాదన వుందా?

ఆ) అయితే గిద్దలూరు నియోజకవర్గంలో వున్న 18వ శతాబ్దపు శైవ దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నదా?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి తరపున ప్రొహిబిషన్ శాఖా మంత్రి( శ్రీ టి. సీతారాం):**

అ) లేదండీ. అయినప్పటికీ రాష్ట్రంలోని ఈ క్రింది ప్రాంతాలలోని పెద్ద దేవాలయాల వద్ద అనేక సౌకర్యాలను అభివృద్ధిపరచడాన్ని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చేపట్టింది:

1. తిరుపతి – చిత్తూరు జిల్లా
2. శ్రీశైలం – కర్నూలు జిల్లా
3. ద్వారకా తిరుమల – పశ్చిమ గోదావరి జిల్లా
4. భద్రాచలం – ఖమ్మం జిల్లా
5. కీసరగుట్ట – రంగారెడ్డి జిల్లా
6. బాసర – అదిలాబాదు
7. యాదగిరిగుట్ట – నల్గొండ జిల్లా
8. అమరావతి – గుంటూరు జిల్లా
9. మంత్రాలయం – కర్నూలు జిల్లా .

ఆ) లేదండీ.

గౌరవ సభ్యురాలు గిద్దలూరు నియోజక వర్గ పరిధిలోని దేవాలయాలను గురించి అడిగారు. అది కూడా పరిశీలనలో వుందని తమ ద్వారా గౌరవసభ్యురాలికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. సాయికల్పన: పెద్ద దేవాలయాలలో యిన్‌కం ఓరియంటెడ్ దేవాలయాలలో సౌకర్యాలను అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారు. ఎన్నో శతాబ్దాల నాటి పురాతన దేవాలయాలు కనీస సౌకర్యాలు కూడా లేకుండా వున్నాయి. అటువంటి దేవాలయాలను పర్యటన శాఖ తీసుకుంటే కనీస సౌకర్యాలు, రోడ్డు, కరెంట్ మొదలైనవి ఏర్పాటు చేస్తే , పురాతన దేవాలయాలు అభివృద్ధి చెందడానికి అవకాశం వుంది. గిద్దలూరు నియోజకవర్గంలో మూడు మండలాల్లో పురాతన దేవాలయాలు వున్నాయి. బెస్తవారి పేటకు దగ్గర మోక్షగుండం దగ్గర ముఖలింగేశ్వరాలయం వుంది. అది 12 వ శతాబ్దికి చెందిన చోళ రాజుల కాలం నాటిది. అక్కడ రోడ్డు సౌకర్యం, కరెంట్ సౌకర్యం లేదు. వాటర్ కూడా నేచురల్ పెరేనియల్ సోర్స్ ద్వారా వస్తోంది. అదేవిధంగా సురవేశ్వర కోనలోని దేవాలయం కూడా 12వ శతాబ్దం నాటిది. ఆ దేవాలయాన్ని జైమిని మహర్షి కట్టినట్లుగా చెబుతారు. ఈనాటికి ఆ దేవాలయం పూజకు నోచుకోలేదు. ఈమధ్య రెండు, మూడు పర్యాయాలు దొంగలు గుప్త నిధుల కోసం అక్కడ తవ్వకాలు జరపడం జరిగింది. అటువంటి పాత దేవాలయాలను పునరుద్ధరణ చేయగలుగుతే బాగుంటుంది. అదే విధంగా గిద్దలూరులోని పాతాళ నాగేశ్వర స్వామి దేవాలయం శివక్షేత్రం . ఇది భూమిలోపల బిలంలో వుంది. టూరిజం శాఖ వారు ప్రతి జిల్లాలో టూరిజం ఫెస్టివల్స్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు జిల్లాలలో ఈమధ్య టూరిజం ఫెస్టివల్స్ కండక్ట్ చేశారు. పురాతన దేవాలయాలు వున్న జిల్లాలలో ప్యాకేజ్ టూర్ ఏర్పాటు చేసి వీటన్నింటిని కనెక్ట్ చేస్తే కనీసం పురాతన దేవాలయాలు వున్నాయనే గుర్తింపు కలుగజేస్తే బాగుంటుంది. ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ వారు పూనుకొని నిత్య పూజకు అవకాశం కలుగజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, రాష్ట్రంలోని దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా మార్చుతామని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన దేవాలయాలు నాలుగు వున్నాయి. ఒకటి – టెక్కలి మండలం లోని ఎడ్ల మల్లికార్జునస్వామి దేవాలయం . రెండు – రాయవలస దగ్గర వున్న శ్రీముఖలింగం దగ్గర గల శ్రీముఖలింగేశ్వర ఆలయం . మూడు – అరసవిల్లిలోని సూర్యనారాయణ స్వామి దేవాలయం . నాలుగు – శ్రీకూర్మం లోని కూర్మనాథస్వామి దేవాలయం . ఈనాలుగు దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా మార్చడానికి ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం దగ్గర వుందా? లేనట్లయితే ఈ నాలుగు దేవాలయాలను పర్యాటక కేంద్రాలలో చేర్చవలసిందిగా కోరుతున్నాను.

డా.యన్. సుధాకరరావు( చెన్నూరు): వరంగల్ జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలో పాలకుర్తి దేవస్థానం వుంది. గత అసెంబ్లీలో కూడా టూరిజం మంత్రిగారు పరిశీలిస్తామన్నారు. పాలకుర్తి దేవస్థానాన్ని ప్యాకేజ్‌లో తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్: మేడమ్ స్పీకర్, తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు తిరుపతి, శ్రీశైలం, ద్వారకా తిరుమల మొదలైన దేవాలయాలను గురించి చెప్పారు. ఈ దేవాలయాలను సందర్శించే భక్తులకు కావలసిన సదుపాయాల విషయంలో కొన్ని లోటుపాట్లు వున్నాయి. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? షిర్డీకి వెళ్లేవారు చాలామంది వుంటారు కాబట్టి అక్కడ టూరిజం వారు టూరిజం భవన్ కడుతున్నట్లుగా పేపర్స్‌లో వచ్చింది. అది ఎప్పటివరకు పూర్తవుతుంది?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ: గతంలో హౌస్‌లో డిబేట్ కూడా అయింది. బాసర లోని సరస్వతి టెంపుల్‌ను డెవలప్ చేసిన విధంగా సూర్యనారాయణ స్వామి టెంపుల్‌ను కూడా డెవలప్ చేస్తామని మంత్రిగారు చెప్పారు. మేము అందుకొరకు యాక్షన్ ప్లాన్ పంపించాము. కాని అన్ని దేవాలయాలతోబాటు దానికి కూడా యాక్షన్ ప్లాన్ తయారు చేయవచ్చునని అలా వుంచివేశారు. దేశం మొత్తం మీద సూర్యనారాయణ స్వామి టెంపుల్ అరసవెల్లిలో వుంది. ఆ దేవాలయానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ ఎప్పుడు విడుదల చేస్తారని మీ ద్వారా కోరుతున్నాను.
ఉ.10.10

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, గోదావరి నదీ తీరప్రాంతంలో, భద్రాచలం నియోజకవర్గంలో పర్ణశాల దేవాలయం ఉన్న ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దవలసిన అవసరం ఉంది. దాని గురించి ఏమైన ఆలోచిస్తున్నారా? సుందర సీతారామస్వామి శ్రీరామగిరి కూడ గోదావరి నదీ తీరాన ఉంది. దానితోపాటు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సరిహద్దుగా ఉన్న పాపికొండలను కూడ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తారా?

శ్రీ టి. సీతారాం : ఇప్పుడు గౌరవ సభ్యులు అడిగిన వాటి గురించి ఆయా జిల్లాల యొక్క టూరిజం బ్యాక్‌గ్రౌండ్ రిపోర్టులు సబ్మిట్ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, కమిటీలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. అందులో పురాతన స్ట్రక్చర్స్ అంటే బౌద్ధ స్థూపాలు, ఆరామాలు , చారిత్రాత్మక పురాతన కట్టడాలు ప్రసిద్ధి చెందినటువంటి పురాతన దేవాలయాలన్నింటిని స్టేట్ ఆర్కియలాజికల్ డిపార్టుమెంట్ మరియు ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వాళ్లు వాటిని పరిరక్షించడానికి ఉమ్మడిగా యాక్షన్ ప్లాన్ తయారుచేస్తున్నారు. అట్లాగే అరసవిల్లి గురించి సభ్యులు అడిగారు. దాని యొక్క యాక్షన్ ప్లాన్ రావడం జరిగింది. దానిని కూడ ఈ సంవత్సరం చేస్తున్న దాంట్లో ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. ఇకపోతే, షిర్డి దగ్గర వాళ్లు సైట్ కేటాయించడం జరిగింది. దానిని కూడ ఈ సంవత్సరపు యాక్షన్ ప్లాన్‌లో పెట్టాం . పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి చేసి, త్వరలోనే దానిని ప్రారంభించడం కూడ జరుగుతుంది. అట్లాగే గిద్దలూరు ప్రాంతంలోని

దేవాలయాల గురించి సాయికల్పన గారు చెప్పారు. ఆ జిల్లా యొక్క టూరిజం యాక్షన్ ప్లాన్‌లో వాటిని ఇన్‌క్లూడ్ చేసి పంపించమని కలెక్టరుకు మనం ఇప్పటికే కోరడం జరిగింది. ఒకవేళ అందులో గౌ.సభ్యురాలు చెప్పినవి మిస్ అయితే, వారు మరొక రిప్రజెంటేషన్ ఇచ్చినట్లయితే, వాటిని కూడ యాక్షన్ ప్లాన్‌లో ఇన్‌క్లూడ్ చేసి, ఈ సంవత్సరం చేసే దాంట్లో దానిని తప్పనిసరిగా పరిశీలన చేసి పూర్తి చేయడం జరుగుతుంది. అట్లాగే అరసవిల్లి , శ్రీ కూర్మం, శ్రీ ముఖ లింగేశ్వరస్వామి, ఎండల మల్లిఖార్జునస్వామి దేవాలయాల గురించి సభ్యులు చెప్పారు. అవన్నీ జిల్లా టూరిజం యాక్షన్ ప్లాన్‌లో ఉన్నట్లయితే తప్పకుండా వాటి గురించి కూడ చర్యలు తీసకోవడం జరుగుతుంది. అందులో అరసవిల్లికి సంబంధించి ఆల్‌రెడీ యాక్షన్ ప్లాన్ రావడం జరిగింది. ఈ సంవత్సరం చేసే దాంట్లో దానిని ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది.

మేడమ్ స్పీకర్ : నౌ జీరో అవర్.

## జీ రో అ వ ర్

శ్రీ పి. రామచంద్రా రెడ్డి (పీలేరు): అధ్యక్షా, ఇది హౌజింగ్ మినిస్టర్‌కు సంబంధించినది. చిత్తూరు జిల్లాలో నా నియోజక వర్గంలోని ఎర్రవారిపాలెం మండలం చాల వెనుకబడిన ప్రాంతం . జిల్లాలోని అటవీ ప్రాంతంలో అది ఉంది. అక్కడ చాల ప్రత్యేకమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. అన్ని పల్లెల్లోని దళిత కాలనీలను రెవెన్యూ డిపార్టుమెంట్ సర్వే చేయించి కొందరికి ఇందిరా ఆవాస్ యోజన క్రింద ఇండ్లు శాంక్షన్ చేయడం జరిగింది. దాదాపు ఏడు దళిత కాలనీల్లో 116 మందికి ఇళ్లు శాంక్షన్ చేసి, ఫౌండేషన్ వేసిన తరువాత, ఎందుకో కారణం తెలుపకుండా,అబెయన్స్‌లో పెట్టడం జరిగింది. కాబట్టి తక్షణమే మంత్రిగారు ఇంటర్‌ఫియర్ అయి ఆ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తి చేసే కార్యక్రమాన్ని టేకప్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. రామసుబ్బారెడ్డి : సభ్యులుచెప్పిన దానిని నోట్ చేసుకోవడం జరిగింది. చర్యలు తీసుకొంటాం .

డా.కె. లక్ష్మణ్ : మేడమ్‌స్పీకర్, ఈ అంశం పాఠశాల విద్యాశాఖ మంత్రికి సంబంధించినది. మన రాష్ట్రంలో అనియత విద్యా బోధకులు, సూపర్‌వైజర్స్ దాదాపు 30 వేల మంది పనిచేస్తూ ఉండగా, కొన్ని కేంద్రాలను రద్దు చేయడంతో వీళ్లు ఉద్యోగాలను కోల్పోయారు. అయితే వారిని సర్వ శిక్ష అభియాన్ పథకం కింద ఉద్యోగాలు కల్పించమని కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా ముఖ్యమంత్రిగారు, పాఠశాల విద్యా శాఖ మంత్రిగారు కూడ వారికి హామీ ఇవ్వడం జరిగింది. మంత్రిగారు గత అసెంబ్లీ సమావేశాల్లో కూడ చెప్పడం జరిగింది. కాబట్టి ఉద్యోగాలు కోల్పోయిన వీరిని పూర్తి స్థాయి ఉద్యోగులుగా పరిగణనలోకి తీసుకొని, విలేజ్ సెక్రటరీస్‌గా గాని, రాష్ట్రానికి చెందిన వివిధ శాఖల్లో వారికి ఉద్యోగాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో దాదాపు రెండున్నర వేల మంది సూపర్‌వైజర్లు, 25 వేల మంది బోధకులు ఉన్నారు.

శ్రీ మండవ వేంకటేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియచేసిన అంశాన్ని పరిశీలించడం జరిగింది. అలాగే నేను గత అసెంబ్లీ సమావేశాల్లో హామీ ఇచ్చినట్లుగా చెప్పారు. ఉద్యోగాలు కోల్పోయిన వారికి, ఉద్యోగాలు కల్పించవలసపిందిగా సర్వ శిక్ష అభియాన్ పథకాన్ని అమలుపరిచే ఎన్.జి.ఓ.లకు రిఫెర్ చేయడం జరుగుతున్నది. వీళ్లకు ప్రయార్టీ ఇవ్వవలసిందిగా చెప్పడం మాత్రమే జరిగిందని గత సమావేశాల్లో నేను చెప్పాను. క్లారిటీ కోసం నేను ఇది చెపుతున్నాను.

جناب سید سجاد۔ محترمہ اسپیکر صاحبہ یہ مسئلہ ریونیو منسٹر صاحب سے تعلق رکھتا ہے۔ حیدرآباد کے اندر 1950ء سے ایکس سرویس مین جو محمدی لین اور فتح میدان میں رہتے ہیں انھیں ریونیو ڈپارٹمنٹ والے مکانات خالی کرنے کیلئے نوٹس دیئے تھے اور انہیں مکانات خالی کرنے کیلئے مسلسل دباؤ ڈال رہے ہیں۔ 1997-1996ء میں ڈپٹی اسپیکر صاحب مسٹر این محمد فاروق جو پٹیشن کمیٹی کے صدر نشین تھے تب یہ مسئلہ کمیٹی سے رجوع کیا گیا تھا۔ کمیٹی مکمل جائزہ لینے کے بعد 28/ نومبر 1997ء میں حکومت کو رپورٹ دی تھی کہ ایکس سرویس مین کے مکانات خالی نہ کروائیں۔ یہ لوگ کافی مشکلات میں ہیں' سب اپوزیشن پارٹیاں اسکی تائید کئے تھے لیکن اس مسئلہ کو آج تک حل نہیں کیا گیا۔ محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ ریونیو منسٹر سے مطالبہ کرتا ہوں کہ ایکس سرویس مین نہایت ہی پریشان ہیں اُن کو اور انکے بچوں کو محکمہ ریونیو کے آفیسرس مکانات خالی کرنے کے لئے دباؤ ڈال رہے ہیں۔ میں مطالبہ کرتا ہوں کہ ان کے مکانات کو خالی نہ کروانے کا تیقن دیں کہ یہ مکانات ایکس سرویس مین کے بچوں کو الاٹ کردیں گے کمیٹی نے اپنی رپورٹ میں جو سفارشات پیش کی تھیں اس کو قبول کریں اور ریونیو منسٹر صاحب اس تعلق سے واضح تیقن دیں کہ ایکس سرویس مین اور ان کے بچوں کے مکانات کا تخلیہ نہ کروائیں گے۔

SRI P.ASHOKGAJAPATHI RAJU: I have noted down what the Hon'ble Member has said and I will look into it and will initiate necessary action in the matter.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమరి ద్వారా ప్రస్థావించే అంశం గీత కార్మికులకు సంబంధించినది. దీనిని ఎక్సైజ్ మినిస్టర్‌గారు పరిశీలించవలసిన అంశం . కల్తీ కల్లు అమ్ముతున్నారు, మరణాలు సంభవిస్తున్నాయనే నెపంతో హైదరాబాద్‌లో కొన్ని కల్లు షాపులను మూసివేశారు. దాంతో గీత కార్మికులకు తగిన రక్షణ లేకుండా ఉంది. ఇంకొక విషయం అధ్యక్షా, నాలుగు సంవత్సరాల నుండి హైదరాబాద్‌లో సుమారు 1500 మంది గీత కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దీని మీద ప్రభుత్వం వైపు నుండి తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల, యాజమాన్యాల నుండి అనేక ఇబ్బందులు కల్గుతున్నాయి. ప్రత్యేకంగా ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి, జి.ఓ. ఇంతవరకు రాలేదు. 50 వేల రూపాయాలను ఆపద్బందు కింద మరో 50 వేల రూపాయాలను ప్రభుత్వం ఇస్తుంది అనే స్పష్టత ఇప్పటి వరకు రాలేదు. దీని వల్ల వేలాది మంది గీత కార్మికులకు నష్టం జరుగుతున్నది . ఈ విషయంగురించి చెప్పాలి.

ఉ. 10.20

చెట్లకు సంబంధించి గీత కార్మికులకు కొందరు రూ.100 చెల్లిస్తున్నారు. అందువల్ల రూ.15 చెల్లించే ఈతచెట్టుకు, రూ.18 చెల్లించే తాడిచెట్టుకూ కూడా రూ.100 చొప్పున చెల్లించాల్సిన పరిస్థితి వస్తోంది. అంత మొత్తం ఇవ్వలేక చాలా మంది వ్యవసాయ కూలీలుగా మారిపోతున్నారు. గ్రామ పంచాయతీలలో భూస్వాముల దాడులు పెరిగిపోతున్నాయి. గీత కార్మికుల ఫెడరేషన్ ఎన్నికలు జరగలేదు. దీనికి రూ.25 కోట్లు కేటాయించి, జిల్లాల వారీగా ఎన్నికలు జరపడం వల్ల వాళ్ల మనోభావాలను ఆధారం చేసుకుని చేసినట్లవుతుంది. టిఎఫ్‌టి గాని, సొసైటీ గాని చేయకపోతే ప్రతి షాపుకి ఇబ్బందులు అవుతున్నాయి. బోగస్ సభ్యత్వానికి సంబంధించి వాటిని రద్దు చేయాల్సిన అవసరం ఉంది. ఇక్కడ మంత్రి గారి స్పందన బాగానే ఉంది గానీ క్రింది స్థాయిలో గీత కార్మికుల పట్ల సరిగా జరగడం లేదు. నేను ప్రత్యేకించి కోరేది, 4 సంఘాల వాళ్లు కలిసి కల్లు గీత పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కాబట్టి మంత్రి గారు వీరిని ఒక సమావేశానికి పిలిచి వారి డిమాండ్లును పరిష్కరించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం :- అధ్యక్షా, తప్పనిసరిగా త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమస్యలను పరిష్కరించడానిక ప్రభుత్వం కృషి చేస్తుంది.

శ్రీ భద్రయ్య, శ్రీరాం(మహబూబాబాద్):- అధ్యక్షా, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారికి సంబంధించిన అంశం ఇది. మా నియోజకవర్గంలో గిరిజన రైతులు 2002-03లో పంటకు సంబంధించి క్రాప్ లోన్సు తీసుకున్నారు. ఆ ఋణాలు తీసుకున్న సమయంలోనే పంటల బీమా ఇన్సూరెన్సు చేశారు. కాని తర్వాత వరుణ దేవుడు సహకరించకపోవడం వల్ల వర్షాలు లేక కరువు ఏర్పడి, గిరిజన రైతుల పంటలన్నీ ఎండిపోయాయి. మా నియోజకవర్గంలో గూడూరు, కొత్తగూడెం మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. మంత్రి గారిని కోరేది, మా ప్రాంతంలో ఉన్న రైతులు తీసుకున్న పంట ఋణాలపై వడ్డీ మాఫీ చేయాలని, వసూలు చేస్తున్న ఋణాలను నిలిపివేయాలని, అలాగే పంటల బీమా చెల్లించినందున వారికి కంపెనీ నుంచి రావాల్సిన డబ్బు మొత్తం దయచేసి వారికి ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎం. మణికుమారి :- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు చర్య తీసుకుంటాం.

శ్రీమతి జోహార్ మోచర్ల (అచంట):- అధ్యక్షా, ఆర్ అండ్ బి మంత్రి గారికి సంబంధించింది ఇది. మా నియోజకవర్గంలో అతి ముఖ్యమైన గుమ్మలూరు రోడ్డు ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే ఆర్ అండ్ బి టేకెనోవర్ రోడ్లు పాడైపోయాయి. వాటిని రిపేరుకి ఎస్ఆర్ ప్రోగ్రాం కింద 1 కిమీ, 2 కిమీ ఇస్తున్నారు. టోటల్‌గా చూస్తే 6 కిమీ లోపు ఉంటున్నాయి. వాటిని పూర్తిగా కంప్లీట్ చేయాల్సిందిగా కోరుతున్నాను. కోడేరు-పాల□కొల్లు రివెట్‌మెంటుకి కట్టాను. చాలా వాహనాలు దానిమీద తిరగలేని పరిస్థితి ఉంది. ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ రోడ్డును త్వరలో శాంక్షను గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అట్లాగే టేకెనోవర్ రోడ్సు 4 ఉన్నాయి. కవిటం-పోడూరు, ఆచంట-ములపర్రు, పెనుమంచిలి-కరుగోరుమిల్లి , సిద్ధాంతం-నడిపూడి రోడ్డు -- వీటి విషయంలో మంత్రిగారు తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన రోడ్సు డీటెయిల్సు పంపిస్తే తగు చర్య తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, రాష్ట్రంలో వాద్య కళాకారులను పోలీసులు వేధిస్తున్న సమస్య. అట్లాగే, పట్టు పరిశ్రమలో పనిచేస్తున్న 1887 మందిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. వారిని కొనసాగించవలసిందిగా కోరుతున్నాను. (పిటిషను పంపించారు.)

(మేడమ్ స్పీకర్‌కి అర్జీని సమర్పించారు)

శ్రీ ఆర్. శ్రీనివాస్ (మిర్యాలగుడ):- మంచినీటి సమస్యకి సంబంధించింది. మంచి నీరు లేక ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తెచ్చాము.

(మేడమ్ స్పీకర్‌కి అర్జీని సమర్పించారు)

మేడమ్ స్పీకర్ః అర్జీలు సమర్పించబడినవి.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of the Report of the Commission of Inquiry on the incident of theft of Crown and Jewellery of Sri Kanaka Durga Devasthanam, Vijayawada on the intervening night of 25th and 26th of April, 1998 together with the Memorandum of action taken thereon, as required under Section 3 (4) of the Commissions of Inquiry Act, 1952.

## ప్రభుత్వ ప్రతిపాదనలు

### **2003-04**వ సం.నకుగాను ప్రభుత్వ లెక్కల సమితి, అంచనాల సమితి మరియు ప్రభుత్వరంగాల సమితికి సభ్యుల ఎన్నిక గురించి

SRI N. CHANDRABABU NAIDU: Madam Speaker, I beg to move:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 226 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Public Accounts for the year 2003-2004"

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 228 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Estimates for the year 2003-2004"

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Public Undertakings for the year 2003-2004"

MADAM SPEAKER: The question is:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 226 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Public Accounts for the year 2003-2004"

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 228 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Estimates for the year 2003-2004"

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Public Undertakings for the year 2003-2004"

(PAUSE)

The motion was adopted.

## ప్రకటన

## ప్రభుత్వ లెక్కల సమితి

MADAM SPEAKER: In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme of dates for the elections to the Committee on Public Accounts, Committee on Estimates and the Committee on Public Undertakings for the year 2003-2004:

| | |
|---|---|
| Laste date for filing of nominations | 3.00 P.M. on 20-03-2003 (Thursday) |
| Date for scrutiny of nominations | 11.00 A.M. on 21-03-2003 (Friday) |
| Last Date for withdrawal of candidature | 3.00 P.M. on 26-03-2003 (Wednesday) |
| Date on which poll shall, if necessary, be held | 9.00 A.M. to 2.00 P.M. on 27-03-2003 (Thursday) |

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎ. చితంబరరెడ్డి గారి మృతి పట్ల

మేడమ్ స్పీకర్ :- ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎ. చితంబరరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

వీరు 1955-62 వ సం.లలో అనంతపురం జిల్లా పెనుగొండ నియోజకవర్గమునకు శాసన సభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు 19 సం.లుగా శాసన పరిషత్ సభ్యునిగా కూడా ఉన్నారు. 1942వ సం.లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, జైలు శిక్ష అనుభవించారు. వీరు బడుగు వర్గాల మరియు తన నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వీరు మచ్చ లేని రాజకీయ నాయకులు.

వీరు 2003, ఫిబ్రవరి 24వ తేదీన మరణించారు. వీరి వయస్సు 90 సంవత్సరములు.

### 2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎన్.ఎం.సూర్యనారాయణగారి మృతిపట్ల

మేడమ్ స్పీకర్ః ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎన్.ఎం. సూర్యనారాయణ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ ఎన్.ఎం. సూర్యనారాయణ గారు 1996 సం.లో జరిగిన ఉప ఎన్నికలలో మహబూబునగరు జిల్లా కొడంగల్ నియోజకవర్గమునకు శాసనసభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు టిటిడి ట్రస్టు బోర్డు సభ్యులుగా పని చేశారు. వీరు

తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వీరు వరంగల్ జిల్లా జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మార్చి 6వ తేదీన మరణించారు. వీరి వయస్సు 43 సంవత్సరములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.)

MADAM SPEAKER: Now tea break for ten minutes.

(The House then adjourned for tea break for ten minutes at 10.30 a.m.)

( సభ తిరిగి ఉ 10 . 46 ని.లకు సమావేశమయింది )
( శ్రీ ఎం వి కృష్ణారావు అధ్యక్షస్థానంలో వున్నారు )

CHAIRMAN: Both notices posted under Rule 304 and calling attentions are postponed. Now let us take up short discussion on "Empowerment of Women."

## లఘుచర్చ
## రాష్ట్రంలో మహిళా సాధికారత గురించి

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సపూర్): అధ్యక్షా, అర్ధరాత్రి ఆడది ఒంటరిగా తిరగలిగినపుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చేది అని జాతిపిత మహాత్మాగాంధీ అన్నారు . కాని ఈ నాటికి మనకు అటువంటి స్థితి కనిపించడంలేదు . పట్టపగలు, అన్యాయాలు, అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ కూడా ఎటువంటి ప్రభావం ప్రభుత్వం మీద కనిపించకపోవడం నిజంగా చాలా బాధాకరం . మొన్న మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన సంఘటన దీనికి నిదర్శనం అని చెబుతున్నాను . మొన్న మార్చి 8వ తేదీ ప్రజా తంత్ర మహిళా సంఘం ఎఫ్‌సి ఐ గోడౌన్ల ముట్టడికి పిలుపు ఇచ్చారు . కరువుతో రాష్ట్రం తల్లడిల్లుతున్న పరిస్థితిలో గోడౌన్లలో మగ్గుతున్న బియ్యం వారికి పంచాలనే ఆలోచనతో గోడౌన్లను ముట్టడించడానికి మహిళాలు వెళితే , వారిని మహిళలు అని చూడకుండా వారిపై బూటుకాలతో తన్నడం, లాఠీతో పొట్టలో కొట్టడం వంటి కిరాతకమైన చర్యలు పోలీసులు చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమానికి సంబంధం లేని, రోడ్‌పై వెళుతున్న మహిళలను కూడా బంధించి వారిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ పెట్టి రిమాండ్‌కు పంపడం జరిగింది .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : సార్, చాలా బాధాకరం, మహిళా సాధికారత గురించి చర్చ జరుగుతుంటే కన్సరన్ మినిస్టరు తప్ప ఇంకొక మినిస్టరు లేరు . ముఖ్యమంత్రిగారితో సహా ఒక్కరు లేరు . ఒక్క భూమన్నగారు తప్ప మూడవ మంత్రిని చూపించండి . ఇది బాగాలేదు సార్ . దయచేసి మీరు డైరెక్టు చేయండి . లేకపోతే సభను వాయిదా వేయండి . Let all the Ministers including the Chief Minister come here. మహిళలు అంటే , మహిళా సమావేశాలు అంటే ఇదేనా గౌరవం ? ఇక్కడ మాత్రమే వున్నాము చూడండి సార్ . Summon the Ministers.

CHAIRMAN: Please do not try to take advantage of this.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి ః అధ్యక్షా, మగ పోలీసువారు ఆడవారి చీరలను, జాకెట్లను చించడం, జుట్టుపట్టి ఈడ్చడం, బూటుకాలితో తన్నడం చాలా హేయమైన చర్యగా భావిస్తున్నాము . మహిళాభివృద్ధికి తోడ్పడుతాము అంటూనే మహిళలపై ఇటువంటి చర్యలు చేయడం చాలా బాధాకరమైన విషయం . ప్రపంచమంతా మహిళా హక్కుల గురించి మాట్లాడుతున్న ఈ తరుణంలో ఇటువంటి వివక్ష మహిళలపై చూపడం అనే ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది అని మనవిచేస్తునాను .

ఉ.10.50

కరువు వచ్చిన నేపథ్యంలో 10 కిలోల బియ్యం ఇస్తామని చెబుతున్న మాటను నిజం చేయాలన్న ఆలోచనతో కన్న బిడ్డలకు ఒక్క పూటైనా గంజి పోద్దామనే ఆలోచనతో అటువంటి కార్యక్రమాన్ని చేపట్టగా, ఈ ప్రభుత్వం కరువు గురించి ఆలోచించడం లేదు. ఇటువంటి చర్యపైన వెంటనే మీరు కఠిన చర్యలు తీసుకుని, ఇటువంటి కార్యక్రమానికి సంబంధించిన వారు ఎవరైతే వున్నారో, వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కూడా ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మొన్న మేము అంగన్‌వాడి వర్కర్లకు, హెల్పర్లకు శాలరీస్ చెల్లించడం గురించి ఎడ్జర్నమెంట్ మోషన్‌ను ఇవ్వడం జరిగింది. మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ఆ విషయం గురించి ప్రస్థావించకపోవడం చాలా బాధాకరమైన విషయం. ఎందుకంటే, ప్రతిసారీ అంగన్‌వాడి వర్కర్స్ గురించి సభలో ఇటువైపున వుండే సభ్యులు మాట్లాడడమే తప్ప అటు వైపున వుండే సభ్యులు ఎవరూ స్పందించకపోవడం చాలా బాధాకరం. ధర్మాన ప్రసాదరావు గారు మహిళలను విమర్శించారని అటు వైపున వున్న మహిళా సోదరీమణులందరూ పోడియం దగ్గరకు వెళ్లడం జరిగింది. మహిళలపట్ల జరుగుతున్న ప్రతి అన్యాయం విషయంలోనూ వారు కూడా బాగా స్పందించి, మాట్లాడినప్పుడే ప్రభుత్వం పైన ఎక్కువ వత్తిడి తేవడానికి అవకాశం వుంటుంది కాబట్టి వారికి కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మహిళల సమస్యలపైన అందరమూ ఐక్యంగా, కలసికట్టుగా వుండి ప్రభుత్వం పైన వత్తిడి తేవలసిన అవసరం ఎంతైనా వుంది.

అంగన్‌వాడి వర్కర్ల శాలరీస్‌ను కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. కాని మన ప్రభుత్వం వారికి శాలరీస్ ప్రతినెలా ఇవ్వకుండా ఏదో 3, 4 నెలలకు ఒకసారి ఇవ్వడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న శాలరీస్ గ్రాంట్‌ను రాష్ట్ర బడ్జెట్ కంట్రోల్‌కి తీసుకుని వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నది ఈ ప్రభుత్వం. ఇది సరియైన పద్ధతి కాదు. జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఈ గ్రాంట్‌ను రాష్ట్ర బడ్జెట్ కంట్రోల్‌లోకి తీసుకురావడం జరిగింది. కాబట్టి వారి శాలరీస్‌ను బడ్జెట్ కంట్రోల్ లోంచి రిలీజ్ చేసి ప్రతి నెలా 1వ తారీఖున వారికి జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వారికి శాలరీస్ సక్రమంగా రావడం లేదని, బడ్జెట్ కంట్రోల్ లోంచి రిలీజ్ చేయాలని స్పీకర్ గారి దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి, మంత్రి గారి దృష్టికి, ప్రతిపక్ష నాయకుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ కూడా దీనిపైన ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. కాబట్టి వెంటనే వారికి శాలరీస్‌ను బడ్జెట్ కంట్రోల్ లోంచి రిలీజ్ చేసి చెల్లించవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా వారికి ఇచ్చే శాలరీస్ కూడా మన రాష్ట్రంలో చాలా తక్కువగా వున్నాయి. ఇతర రాష్ట్రాలలో, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం చెల్లించే వేతనాల తో పాటు వారి రాష్ట్ర ప్రభుత్వాల తరపున కూడా అదనంగా కొంత మొత్తాలను చెల్లించడం జరుగుతోంది. మన రాష్ట్రంలో కూడా ఆ విధంగా చెల్లించాలని కోరుతూ, 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని పెట్టుకుని ఇక్కడకు రావడం జరిగింది. కాని ఆ కార్యక్రమాన్ని మాత్రం మన రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదు. మన మంత్రులు కాని, ముఖ్యమంత్రి గారు కాని వాగ్దానాలు చేయడమే తప్ప వారికి ఎటువంటి ఆర్థిక సహాయమూ చేయడం లేదు.

మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసారీ ఇతర రాష్ట్రాల వారి అభివృద్ధితో పోల్చుకుంటుంది కాని ఇక్కడ చూస్తే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మొత్తం నుంచే అంగన్‌వాడి టీచర్లకు రు.1000, వర్కర్లకు రు.500 ఇస్తున్నారు. కాని కేరళ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న దానికి అదనంగా రు.300, తమిళనాడులో రు.1000, కర్నాటకలో రు.300, మహారాష్ట్రలో రు.175, వెస్ట్ బెంగాల్‌లో రు.200, త్రిపురలో రు.330, పాండిచేరిలో రు.700, హర్యానాలో రు.200, హిమాచల్ ప్రదేశ్‌లో రు.200 ఇస్తూ, ఫెస్టివల్ అలవెన్స్‌లు కూడా ఇస్తున్నారు. అదే విధంగా ఇక్కడ కూడా ఆ కార్యక్రమాన్ని చేపట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము. మహిళాభివృద్ధికి తోడ్పడుతున్నామని మన ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వారికి సంబంధించిన మౌలిక సమస్యలను పట్టించుకోకపోవడం, పైపైన మెరుగులకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోంది మన రాష్ట్ర ప్రభుత్వం . రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో మహిళలంటే కేవలం 'డ్వాక్రా' గ్రూపులు మహిళలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలుగా పరిగణిస్తున్నారు. కాని అది తప్పు. బిలో పోవర్టీ లైన్‌లో వున్న మహిళలను దృష్టిలో పెట్టుకుని, కార్యక్రమాలను ఇంప్లిమెంట్ చేయాలని హైకోర్ట్ కూడా ఇటీవల ఒక తీర్పును చెప్పడం జరిగింది. కాని ఆ విధంగా ఇక్కడ జరగడం లేదు. కాబట్టి దానిని తప్పకుండా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

మన రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు 1.38 కోట్ల మంది వున్నారు. అందులో 60 శాతం మహిళా కూలీలే వున్నారు. వారి సమస్యలు వర్ణనాతీతం. వారికి కనీస వేతనాలను కూడా కల్పించే పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టకపోవడం చాలా బాధాకరమైన విషయం. దేశంలో వ్యవసాయ కార్మికుల వేతనాలు 2.5 శాతం పెరిగితే, కేరళలో 7.9 శాతం పెరిగితే మన రాష్ట్రంలో మాత్రం కేవలం 1.3 శాతం మాత్రమే పెరిగాయి. మన రాష్ట్రంలో మహిళా కూలీలు ఎక్కువమంది వున్నారు.

1990-91 నుంచి 2001 వరకూ కూడా మార్జినల్ వర్కర్స్ అంటే కనీసం 180 పని దినాల కంటే తక్కువ వున్న వారి సంఖ్య మన రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది వుంటే, అందులో 25 లక్షల మంది మహిళలే వున్నారు. వారికి పని కల్పించవలసిన అవసరం ఎంతైనా వుంది. కేరళలో కూలీలకు ఉపాధి కల్పించడానికి, వారికి ఇవ్వవలసిన వేతనాలు సరిగా చెల్లించడానికి, వారిని ఆదుకోవడానికి శ్రామిక బ్యాంకులను ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ కూలీలకు సరియైన వేతనాలను కల్పించడానికి రైతుకు వారే అప్పు ఇచ్చి, వారి పంట నుంచి ఆ అప్పు మొత్తాన్ని కట్ చేసుకుని ఇవ్వడం జరుగుతోంది. దాని వల్ల మహిళలకు న్యాయం జరగడానికి ఎక్కువగా అవకాశం వుంది. కాబట్టి అటువంటి శ్రామిక బ్యాంకులను ఇక్కడ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని నేను అడుగుతున్నాను. అటువంటి శ్రామిక బ్యాంకులను ఇక్కడ కూడా ఏర్పాటు చేస్తే, కూలీలకు సరియైన వేతనాలను కల్పించడంతోపాటు, పని కూడా కల్పించడానికి అవకాశం వుంటుంది కాబట్టి అటువంటి కార్యక్రమాన్ని సత్వరమే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మరీ ముఖ్యంగా గిరిజన, దళిత మహిళలందరూ కూడా ఎక్కువగా తునికాకు పైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ తునికాకు ద్వారా, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి రు.36 కోట్ల లాభం వస్తోంది. గత సంవత్సరం 50 కట్టలకు 50 పైసలు ఇచ్చారు. ఈ సంవత్సరం 1/2 పైస మాత్రమే పెంచడం జరిగింది. ఎప్పుడూ ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటూ వుంటుంది మన రాష్ట్ర ప్రభుత్వం. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో 34 నుంచి 36 కోట్ల రూపాయల లాభం వస్తోంది. ఆ లాభం మొత్తాన్ని కూడా బోనస్ రూపంలో కూలీలకు ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా ఇక్కడ ఎందుకు ఇంప్లిమెంట్ చేయడం లేదని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

కాబట్టి అటువంటి మహిళలను అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం చాలా కార్యక్రమాలను సత్వరమే చేపట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వారిపై అణచివేతలు, వరకట్న వేధింపులు, అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. వాటిని నివారించడానికి అనేక చట్టాలు తెచ్చినప్పటికీ కూడా వాటిని

ఆచరణలోకి తీసుకు రాకపోవడం వల్ల అవి రోజురోజుకీ పెరిగిపోతున్నాయి కాని తగ్గడం లేదు. కాబట్టి చట్టాలను సక్రమంగా అమలు చేసి, దోషులను కఠినంగా శిక్షించినపుడే వారిపై జరుగుతున్న అరాచకాలు తగ్గుముఖం పడతాయి.

జి.ఒ. ఎం.ఎస్. నెం.47, తేది 12-7-1999 నాడు విడుదల చేయడం జరిగింది. దాని ప్రకారం అన్యాయానికి గురి కాబడ్డ మహిళలకు ఆర్థిక సహాయం చేసి, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. కాని మన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి 1999 నుంచి 2003 వరకూ కేవలం 13 కేసులు మాత్రమే రావడం జరిగింది. అందులో కేవలం నలుగురికి మాత్రమే ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు చేసింది గోరంత అయితే, ప్రచారం మాత్రం కొండంత చేసుకుంటూ వుంటారు. పబ్లిసిటీ బాగా చేసుకుంటూ వుంటారు. మహిళలకు సంబంధించిన చట్టాలకు మాత్రం ఎందుకు పబ్లిసిటీ ఇవ్వడం లేదని తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఎందుకంటే అటువంటి చట్టాలు వున్నాయనే సంగతి ఒక శాసన సభ్యురాలిగా నాకే తెలియదు, ఇక గ్రామాలలో వుండే సామాన్య మహిళలకు ఏ విధంగా తెలుస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా జి.ఒ.ఎం ఎస్. నెం.144 ను 29-9-1997 రోజున తేవడం జరిగింది. దాని ప్రకారం మహిళలు అత్యాచారాలకు కాని, అన్యాయాలకు కాని, ఇతర వేధింపులకు కాని గురైతే మానిటరింగ్ సెల్స్‌ను ప్రతి గ్రామంలోనూ ఏర్పాటు చేయవలసి వుంటుంది.
ఉ.11.00

ఇది ఎక్కడా తెరిపించిన దాఖలాలు లేవు. ప్రతి గ్రామంలో ఇటువంటి మానిటరి సెల్‌ని ఏర్పాటు చేసి మహిళలకు జరుగుతున్న అత్యాచారాలకుగాను సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ఈ సంధర్భంగా కోరుతున్నాను. మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే అక్షరాస్యత అవసరం. దేశంలో మహిళా అక్షరాస్యత 54.16 శాతం ఉంటే మన రాష్ట్రంలో 51.2 శాతం ఉంది. దేశంలో29వ స్థానాన్ని మనరాష్ట్రం పొంది ఉంది. అన్నింటిలోనూ మొదటి, రెండవ స్థానంలో ఉన్నామని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం ఈ మహిళల పట్ల ఎంత వివక్షత చూపుతోందో తెలుస్తుంది. ముఖ్యమంత్రిగారు స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధిద్దామని, అందరూ కలసి శ్రమిద్దామని స్లోగన్స్ ఇస్తూ ఉంటారు. వారు మహిళా జన్మభూమి సంధర్భంగా అనేక వాగ్దానాలు చేయడం జరిగింది. రాష్ట్రంలో 10వ జన్మభూమి సంధర్భంగా ముఖ్యమంత్రి 4 లక్షల ఇళ్ల పట్టాలు మహిళలకు ఇస్తామని చెప్పడం జరిగింది. ఎక్కడా కూడా ఈ పట్టాలు ఇవ్వడం లేదు. 20,000 ఐసిడిఎస్ సెంటర్స్ తెరిపిస్తామన్నారు. మహిళా బ్యాంకులు తెరిపిస్తామని అన్నారు. ఆపద్బంధు స్కీమ్ ప్రతి సంవత్సరం చేస్తాము, ఎవరు ఆపదలో ఉన్నారో వారికి ఈ స్కీమ్ వర్తిస్తుందని అన్నారు. అది ఎక్కడా జరగలేదు.

మా నాయకులు అమృతమ్మఅనే వికారాబాద్ దళిత మహిళ భర్త చనిపోతే ఆ విషయం తమ ద్వారా వారి దృష్టికి తీసుకువచ్చినా వారికి సహాయం అందచేయలేదు. ప్రతి మండలంలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ఏర్పాటు చేస్తామన్నారు. 40,000 రేషన్ షాప్స్‌ని మహిళలపేరున ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఇవన్నీ ఎక్కడా చేయడం లేదు. ఇంప్లిమెంట్ కావడం లేదు. అదే విధంగా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలు ఎక్కడా కూడా నెరవేరకపోవడం చాలా బాధాకరమయిన విషయం. 2003-04 బడ్జెట్‌లో రు.527 కోట్లు మహిళా అభివృద్ధి కోసం కేటాయించడం జరిగింది. మన రాష్ట్రంలో చూసినట్లయితే, 3 కోట్ల 74 లక్షల మంది మహిళలు ఉన్నారు. బడ్జెట్ శాంక్షన్ చూసినట్లయితే, ఒక్కొక్కమహిళకి రు.120 మాత్రమే వస్తుంది. ఇక్కడ 200 పథకాలు ఉన్నాయి. అవి ఏ విధంగా ఇంప్లిమెంట్ అవుతాయని ఈ సంధర్భంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మహిళలకు కేటాయించిన నిధులు సరిపోవు. కాబట్టి ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఉన్న పథకాలను కరెక్ట్‌గా అమలుచేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. దీనికిగాను ముఖ్య కారణం ఉన్న పథకాలకు సరయిన ప్రచారం లేకపోవడమే. అందువల్ల మహిళలకు సరిగ్గా తెలియడం లేదు. వారు ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి సరయిన ప్రచారం ఇవ్వవలసిన అవసరం ఎంతయినా ఉంది.

నోబుల్ ప్రైజ్ విన్నర్ పాపులర్ ఎకనామిస్ట్ "అమృత్‌సేన్'గారు మహిళాభివృద్ధి స్త్రీలకు చెందిన సమస్య కాదు. స్త్రీ విద్య సమాజానికి వెలుగునిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మహిళాభివృద్ధికి ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో, ఎటువంటి ప్రణాళికలు తయారుచేయాలో అవన్నీ చేస్తే మహిళాభివృద్ధి చెందే అవకాశం ఉంది. లింగ వివక్ష కారణాల వల్ల రాష్ట్రంలో 10 లక్షల మంది మహిళలు అంతర్థానమయ్యారు. ఆంధ్ర యూనివర్సిటి ప్రొఫెసర్ నళినిగారు చెప్పడం జరిగింది. కాబట్టి ఇవన్నీ దృష్టిలోపెట్టుకొని కార్యక్రమాలు చేపట్టాలి. ఆంధ్ర రాష్ట్రంలో చూసినట్లయితే 1000 మందికి 65 మంది పసి పిల్లలు చనిపోతున్నారు. కేరళలో చూస్తే 14 మంది చనిపోతున్నారు. కేరళ రాష్ట్రంలో చూసినట్లయితే 93 శాతం ఆసుపత్రులలో ప్రసవంఅయి మహిళలు సుఖంగా ఉన్నారు. అదే మన ఆంధ్ర ప్రదేశ్‌లో చూసినట్లయితే, కేవలం 50 శాతం ఆసుపత్రులలో ప్రసవం జరుగుతుంది. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లో ప్రసూతి మరణాలు కూడా ఎక్కువ. మహిళల్లో ఆరోగ్యపరమయిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాల్లో పబ్లిసిటి ఎంతయినా ఇవ్వవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో 2002లో కరువు వల్ల 40 లక్షల మంది వలస పోయారు. అందులో 60 శాతం వరకూ మహిళలు ఉన్నారు. మహిళలపట్ల ప్రభుత్వం ఎంత వివక్షత చూపుతుందో దీనివల్లనే అర్థమవుతోంది.

కనీసం గ్రామాలలో ఉన్నవారికి ఉపాధి కల్పించలేని దుస్థితి ఈనాడు రాష్ట్రంలో ఉంది. కరువు సంధర్భంలో జరిగిన ఒక సంఘటన తమ దృష్టికి తీసుకువస్తున్నాను. కరువులో చాలా మంది కడుపు నిండా తినలేని పరిస్థితి ఉంది. కనీసం ఒక్క పూట కూడా తినలేని పరిస్థితికూడా ఉంది. చాలాసార్లు అసెంబ్లీలో మాట్లాడాము. సూర్యాపేట జూనియర్ కాలేజీలో మహిళలు టిఫిన్ తీసుకువస్తేనే కాలేజీలో రానిస్తామని చెబితే, సరయిన తిండి దొరకసందువల్ల కాలేజీకి టిఫిన్‌బాక్స్‌లో ఇటుక పెళ్లలు పెట్టుకొని రావడం జరిగింది. ఒక రోజు టిఫిన్ బాక్స్ తెరచిచూస్తే ఇటుక పెళ్లలు ఎక్కువగా పెట్టుకొని రావడం జరిగింది. ఇటువంటి దుస్థితి ఈ రాష్ట్రంలో ఉన్నందుకు సిగ్గుపడవలసిన అవసరం ఉంది.ఆర్థికంగా, రాజకీయంగా సమన్వయం అనేది లోపిస్తుంది. ఆర్థికంగా బాగుపడాలంటే అక్షరాస్యత ఎంతయినా అవసరం. దానికి సంబంధించి ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో వాటిని చేపట్టాలి. మహిళా కార్యక్రమాలను చేపట్టాలి. మహిళల్లో అక్షరాస్యతకి సంబంధించి మహిళా వాలెంటీర్లని ఏర్పాటు చేసి వారికి అక్షరాస్యత పూర్తిగా అందే విధంగా తగిన కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది.

ప్రతిసారి డ్వాక్రా గ్రూపుల గురించి ముఖ్యమంత్రిగారు చెబుతూ ఉంటారు. డ్వాక్రా గ్రూప్స్‌లో ఈనాడు రివాల్వింగ్ ఫండ్ ఇవ్వని పరిస్థితి మనం చూస్తున్నాము. ఈ గ్రూప్‌లో ప్రతిఒక్కరికి మంచి ఆరోగ్యం ఉండాలి. పొగ బారి నుండి కాపాడాలని దీపం కార్యక్రమం తెచ్చారు. దానిని వివక్షతతో కొంత మంది మహిళలకే ఇవ్వడం, ఒకే గ్రూప్‌కి ఇవ్వడం జరుగుతోంది. మిగతా వారికి ఇవ్వడం లేదు. ప్రతి ఒక్కరికి ఈదీపం పథకం ఇవ్వాలని ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను. మహిళలకోసం అన్ని కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతూ ఉన్నారు. పెంచిన డీజిల్, కిరోసిన్, గ్యాస్ అన్నీ పరోక్షంగా మహిళలమీదనే పడుతుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని తగిన కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అగ్రికల్చర్ లేబర్స్ ఉన్నారు. కనీసం చేసే పని అదే అయినప్పటికీ వేతనాలలో వివక్షత చూపడం జరుగుతోంది. వారికి వేతనాలు పురుషులతో సమానంగా ఇప్పించవలసిన అవసరం ఉంది.

ఈ రాష్ట్రంలో చూసినట్లయితే, పసి పిల్లలను అమ్ముకుంటున్నారు. ఆ దుస్థితి మన రాష్ట్రంలోనే అధికంగా ఉంది. అందుకుగాను సిగ్గు పడుతున్నాము. ఇటువంటి సంఘటనలు జరగకుండా, ఈ పసి పిల్లలను అమ్ముకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. చైల్డ్ ట్రాఫికింగ్ కమిటి ద్వారా అన్ని రాష్ట్రాల్లో పరిశీలించినా మన రాష్ట్రంలోఉన్న దుస్థితి ఏ రాష్ట్రంలో కూడా లేదు. ముఖ్యంగా గిరిజన తాండాలలో ఉండేవారికి సరయిన ఆరోగ్యం లేదు. అక్కడ ఎలక్ట్రిఫికేషన్ లేదు. ఎన్నో

సందర్భాల్లో చూశాము. అక్కడ అవన్నీ చేయించవలసిన అవసరం ఎంతయినా ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

ఉ.11.10

ఈ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలు, అత్యాచారాలు, ఆత్మహత్యలు, అకృత్యాలపై సరైన నిఘాలేకపోవడం వల్లనే ఇటువంటివి జరుగుతున్నాయి. వరకట్న హత్యలు, వరకట్న మరణాలు, ఆత్మహత్యలు, వేధింపులు, హత్యలు, అత్యాచారాలు, బహు భార్యత్వము తదితర అంశాలపై 1999-2002 సంవత్సరాల్లో చూస్తే దాదాపు మూడింతలు అధికమయ్యాయి. చట్టపరమెన చర్యలు సరిగా చేపట్టకపోవడం వల్లే ఇవి అధికమౌతున్నాయి. వీటి విషయంలో కఠినమైన చర్యలు గైకొని మహిళలను ఆదుకోవాలని కోరుతున్నాను. మహిళలను కించపరిచే విధంగా కాకుండా, గౌరవించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలి. మహిళలంటే ప్రభుత్వానికి ఎంత చిన్న చూపో మన రాష్ట్ర శాసనసభలోనే తెలియజేయడం జరిగింది. కరువుతో సతమవుతూ, మహిళలు బిందెలు పట్టుకొని దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకొంటున్నారు. వారి బాధను ప్రభుత్వ దృష్టికి తేవడానికి శాసనసభ సమావేశాలు ప్రారంభం అవుతున్న వేళ ఖాళీ బిందెలను పట్టుకు వచ్చి ప్రదర్శన నిర్వహిస్తే ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ వారు చేసింది ' హై డ్రామా ' అని అభివర్ణించడం జరిగింది. మహిళల సమస్యలు చెపుతుంటే ముఖ్యమంత్రి గారు అలా మాట్లాడడాన్ని మహిళలందరూ గర్హించాలని చెపుతున్నాను. నా నియోజకవర్గానికి ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు, కనీసం మహిళా శాసనసభ్యురాలు ఉందని, ఆమెతో మాట్లాడించాలని కూడా చూడకుండా సమస్యలను చెప్పనీయకుండా సమావేశాన్ని ముగించాలని చెప్పడం జరిగింది. ఇదేనా మహిళలను గుర్తించడం అంటే, సమానత్వం చూపించడమంటే ఇదేనా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు మహిళా సాధకారతపై చెపుతారు. ఈ విధంగా కార్యక్రమాలు చేపట్టకుండా ఉంటే మహిళలు ఏ విధంగా ముందుకు వెళ్లగల్గుతారని అడుగుతున్నాను. స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో, ఎక్కడ గుర్తించబడతారో అక్కడ సుఖశాంతులు వెల్లివిరుస్తాయని పెద్దలు చెప్పడం జరుగుతుంటుంది. ఇటువంటి కార్యక్రమాలు చేసినప్పుడు, కష్టాలు పోయి సఖం రావడానికి అవకాశం ఉంటుంది. మహిళలను సముచితమైన స్థానం కల్పించి గుర్తించడం ద్వారానూ, అనేక కార్యక్రమాలు చేపట్టినప్పుడు ప్రజలంతా సుఖాశాంతులతో ఉండడానికి అవకాశం ఉంటుంది. అటువంటి కార్యక్రమాలును చేయాలని విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా.జి. ఉమ :- అధ్యక్షా, మొట్టమొదటగా మహిళా సాధికారతపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భారతీయ మహిళ సంస్కృతి, సాంప్రదాయానికి పెట్టింది పేరు. భారతీయ మహిళలు ఈనాడు కూడా తన హక్కుల కోసం పోరాడే పరిస్థితి తీసుకు వచ్చింది ఏ ప్రభుత్వమో ఆలోచించాలి. గతంలో ఉన ప్రభుత్వాలు ఏనాడూ మహిళలకు తగిన స్థానం గానీ, గౌరవం కానీ కల్పించకపోవడం వల్ల, నానాటికి మహిళాలోకం పోరాడాల్సిన పరిస్థితి ఈ నాడు దేశంలో చూస్తున్నాము. ఓట్ల కోసం, సమాజంలో సగ భాగం ఉన్న మహిళలను ఉపయోగించుకొనే పరిస్థితి ఆనాడు ఉంటే, ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న మహిళలు ఎంతో ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళుతున్నారంటే, దానికి కారణం స్వర్గీయ నందమూరి తారక రామారావు గారే. ఆస్థిలో సగభాగం హక్కు కల్పించి, మహిళలకు చట్ట పరంగా ఆత్మవిశ్వాసం కల్పించింది వారైతే, ఈనాడు మన ముఖ్యమంత్రి గారు ప్రతి విషయంలో మహిళలను ఆత్మ విశ్వాసంతో వెళ్లాల్సిందిగా చెపుతూ, వారికి పెద్దపీట వేశారు. ఈ మహిళా లోకమంతా ముఖ్యమంత్రి గార్కి ఋణపడి ఉంటుంది. ఇంతకు ముందు శాసనసభ్యురాలు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం మహిళలు అనగానే డ్వాక్రా మహిళలకే ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ లోని మహిళలు ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా ముందుకు తీసుకురావడానికి ఈ ప్రభుత్వం కృషిని గుర్తుంచుకోవాలి. విద్యా, ఆరోగ్య, రాజకీయ రంగాలలో మహిళలను ముందుకు తీసుకువ వెళ్లడం జరుగుతోంది. విద్యారంగంలో మహిళల నిరక్షరాశ్యత ఎక్కువగా ఉంది. ఇప్పటికి సాధించిన ప్రగతి లో 29వ స్థానంలో ఉన్నాము. ఈ స్థానం రావడానికి గత 7 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం చేసిన కృషిని గుర్తుంచుకోవాలి. అక్షరాశ్యత శాతంలో ఎక్కడో వెనుకబడి ఉన్న ఆంధ్ర రాష్ట్ర మహిళలు, ఈనాడు ప్రభుత్వం చేసట్టిన విద్యా

విధానం ద్వారా ముందుకు వెళుతున్నారు. ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా బాలికలకు రెసిడెన్షియల్ స్కూల్స్, అక్షరాశ్యత శాతం పెంపొందించుకొని ముందుకు వెళుతున్నాము. ఆరోగ్య రంగంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్రంలో ఉన్న మహిళలకు, చిన్న పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇస్తూ, ఐ.సి.డి.ఎస్. రాష్ట్రంలో ప్రారంభించి ముందుకు వెళుతోంది. ఈనాడు 351 ఐ.సి.డి.ఎస్. ప్రాజక్టుల ద్వారా పౌష్టికాహారం, మెరుగైన ఆరోగ్యవిధానం అందించే విధంగా సూచనలు చేశారు. కేంద్రాలకు వస్తున్న మహిళలకు, గర్భిణీ స్త్రీ లకు మంచి ఆరోగ్య సేవలను అందించి ముందుకు తీసుకువెళుతున్నారు. అంగన్‌వాడి సెంటర్లు నెలకొల్పడం జరిగింది. వాటిలో పనిచేస్తున్న టీచర్ల వేతనాలు పెంపుదల చేయడం జరిగింది. కొంత వరకు వారికి వస్తున్న జీతాలు ఆలస్యమౌతున్నప్పటికి వారిపైన ప్రభుత్వం శ్రద్ధ హించి ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తోంది. రాజకీయ రంగంలో చూస్తే, కేవలం మాటలకు పరిమితం కాకుండా చేతలతో చేపట్టే విధంగా ప్రభుత్వం ఉంది. ఈనాడు శాసనసభలో ఇంత మంది మహిళలు ఏ పార్టీలో ఉన్నారో ఒకసారి గమనిస్తే తెలుస్తుంది. మనందరం గర్వించే విధంగా, గౌరవప్రదమైన స్థానంలో, శాసనసభాధిపతి గా శ్రీమతి ప్రతిభా భారతిగారు ఉన్నారు. అంటే దాని వెనుక కారణం ఎవరో గుర్తుంచుకోవాలి. శాసనసభకి సంబంధించిన మహిళా కమిటి, ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు అక్కడ సంబంధిత కమిటి లేకపోవడం, కొన్ని రాష్ట్రాల్లో ఉన్నా మహిళా సభ్యురాళ్లు తక్కువగా ఉండి, మగవారే ఎక్కువ ఉండడం చూసి ఆశ్చర్యపోయాము. మన రాష్ట్రం అవలంభిస్తున్న విధానాలకు మేము గర్వపడుతున్నాము. ఆంధ్ర రాష్ట్ర డ్వాక్రా మహిళలు దేశంలోనూ, ప్రపంచంలోనూ విప్లవాన్ని తీసుకు వచ్చారు. ఈనాడు దేశ వ్యాప్తంగా ఒక కోటి మంది ఉంటే అందులో మన రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు 60లక్షల వరకు ఉన్నారు. ఇంత ఎక్కువగా ఉండి వారు, సమాజంలో ఉన్న సమస్యలన్నింటిని ఎంతో చురుకుగా ఎదుర్కొంటున్నారు. అయితే, మహిళలను కించపరిచే విధంగా ఈ శాసనసభలో మాట్లాడం చాలా దురదృష్టకరం. మహిళలు, ఆర్థికంగా, సామాజికంగా ముందుకు వెళితే, చేపడుతున్న ప్రతి కార్యక్రమం కూడా వారి ఆర్థిక పరిపుష్టికి ఎంతో ఉపయోగపడుతుంది. వారి ఎకనామిక్ యాక్టివిటీ మెరుగయ్యే విధంగా, ఇన్‌కం జనరేటింగ్‌కి సహకరించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది. డ్వాక్రాబజారు ద్వారా, డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తులకు వంద కోట్ల వరకు సొమ్ము వచ్చిందంటే గర్వకారణమౌతోంది. పేద మహిళలు ఈనాడు అవలంభించిన విధానంతో, ఆత్మ విశ్వాసంతో ఈనాడు ముందుకు పోతున్నారు. ఈ రోజు రాష్ట్రంలో 23 జిల్లాల్లో మహిళా ప్రాంగణాలను ఏర్పాటు చేసుకొన్నాము. వాటిలో ఇస్తున్న శిక్షణా కార్యక్రమాల ద్వారా మెరుగైన శిక్షణతో ముందుకు వెళుతున్నారు. ఒకేషనల్ ట్రెయినింగ్ క్లాస్‌లు ఉన్నప్పటికి వాటిని ఈ ప్రాంగణంలో కొంత సమన్వయంతొ ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. ఉమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ శాఖ మన ఆంధ్ర రాష్ట్రంలో చేపడుతున్న కార్యక్రమాలను చూస్తే, బాలికా సంరక్షణ పథకాన్ని ప్రరంభించింది మన రాష్ట్రమే. ఈనాడు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోని ఏ రాష్ట్రంలో కూడా ఈ కార్యక్రమం లేకపోవడాన్ని గమనించాలని కోరుతున్నాను. ఆడపిల్లని కనగానే ఎంతో దురదృష్టకరమైన విషయంగా ఇది వరకు భావించే వారు. ఇప్పుడు అది పోయి, లింగవివక్షని చూపించడం లేదు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం పెద్దఎత్తున ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. అలాగే, ఈనాడు రూ.25లతో ప్రారంభించి రూ.45 వరకు ఈ బ్యాంకు ద్వారా మంజూరు చేస్తున్నాము.

ఉ.11.20

ముఖ్యంగా బాలికా శిశువుల పట్ల చూపిస్తున్న వివక్షను తగ్గించడానికి ప్రభుత్వంచే చేపట్టబడిన కార్యక్రమాలకు నేను ప్రత్యేకంగా అభినందిస్తూ, బాలికా సంవృద్ధి ద్వారా ఈ నాడు బాలికలపట్ల సమాజంలో ఉన్నటువంటి వ్యతిరేక భావాన్ని పోగొట్టడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నది. అయితే ఈ నాడు in the Constitution of India it granted equality. ఈ నాడు సమాజంలో ఉన్న మహిళలకు సముచిత స్థానాన్ని కల్పించడంలో గత ప్రభుత్వం చట్టాన్ని తెచ్చినా వాటి పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడంతో ఈ నాడు మహిళలు తమకు వున్న హక్కుల కోసం పోరాడవలసిన పరిస్థితి వచ్చింది. 2003 సంవత్సరాన్ని ఇయర్ ఆఫ్ గర్ల్ ఛైల్డ్‌గా ఈ ప్రభుత్వం ప్రకటించింది. ఆ విధంగా మనం ముందుకు వెడుతున్నాము. ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మనం గమనించాలి. ఎపి సోషల్ వెల్ఫేర్ మార్కెటింగ్ ప్రోగ్రాం అన్నది పెద్ద ఎత్తున చేపట్టే స్థితి ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇన్ఫెంట్ మోర్టాలిటీ రేట్, మెటర్నల్ మోర్టాలిటీ రేట్ ఉన్నాయో వాటిని

తగ్గించడానికి ఈ ప్రోగ్రామును పెడుతున్నాము. అలాగే సుఖీ భవ, జనని కార్యక్రమాల ద్వారా ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్ అన్న వాటికి ఈ రోజు ప్రాముఖ్యత ఇస్తూ ఆరోగ్యపరంగా కూడా ప్రభుత్వం ఎంతో ముందుకు తీసుకుపోతున్నది. ఈనాడు మొట్టమొదటిసారిగా మేము అందరం కూడా అలాంటి చట్టాలకు పర్మిషనే కాకుండా వాటిని అమలు చేసే నమ్మకం కూడా వుండాలని కోరుతున్నాము. లేకపోతే గత ప్రభుత్వాలు చేపట్టిన చట్టాలు ఏ విధంగా మహిళలకు సహాయపడగలవని మనం ఈ నాడు ఆలోచించాలి. ఎస్‌సి, ఎస్‌టిలకు ఏ విధంగా రిజర్వేషను ద్వారా బ్యాక్‌లాగ్ పోస్టులను ఇస్తున్నారో, ఆ విధంగా మహిళలకు ఇవ్వవలసిందిగా మేము ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అలాగే కంపల్సరీ మ్యారేజ్ రిజిస్ట్రేషన్ యాక్ట్ అన్నది మనం ఈ సభలోనే ఆమోదించాము. అలాగే చట్టాలకు పర్మిషనే కాకుండా వాటిని అమలు చేసే విధంగానూ, నమ్మకం లేకపోతే గత ప్రభుత్వాలు చేపట్టిన చట్టాలు ఏ విధంగా మహిళలకు సహాయపడగలవని మనం ఆలోచించాలి.creation of noble environment for women through economic and social policies and protection of right to equality ఈ ప్రభుత్వ విధానం . ఆ విధంగానే ఈ నాడు మనం ముందుకు వెళుతున్నాము. ఈ రోజు మనం తరుణి కేంద్రాలను ప్రారంభించాము. వాటి ద్వారా మెరుగైన మార్కెటింగ్ విధానంతో డ్వాక్రా మహిళలను మనం ముందుకు తీసుకు పోతున్నాము. బిజినెస్ కౌన్సిల్ సెంటర్స్ ద్వారా వారికి మంచి మార్కెటింగ్ ఫెసిలిటీస్ అందజేయడం జరుగుతోంది. మనం చట్టాలకే పరిమితం కాకుండా మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలను అరికట్ట వలసి వుంది. అందుకోసం మహిళలకు సోషల్ రిఫార్మ్స్‌ను ఈ ప్రభుత్వం ఈ నాడు ప్రారంభించింది. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్‌ను , పిటిషన్స్ సెల్స్‌ను కూడా ప్రారంభించడం జరిగింది. చట్టాలను చేయడం కంటే వున్నటువంటి చట్టాల గురించి ప్రజలలో అవగాహన కల్పించవలసిన బాధ్యత మన మీద ఉంది. మహిళా కమిషన్‌ను మొట్టమొదటగా 1999 లో ప్రారంభించడం జరిగింది. దీని ద్వారా మహిళల హక్కులను కాపాడటం, అలాగే చట్టాల సవరణ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు నడుస్తున్నది. ఈ కమిషను ద్వారా ఒక్కొక్క గ్రామంలో ఇద్దరు ఆడపిల్లలకు శిక్షణను ఇవ్వడం జరుగుతోంది. వారితో పెయర్ గ్రూప్స్ ఏర్పాటు చేసి గ్రామాలలో వున్నటువంటి ప్రజలకు ఈ చట్టాలు తెలిసే విధంగా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నది. ముఖ్యంగా డ్వాక్రా మహిళలకు వెలుగు కార్యక్రమం ద్వారా మహిళలు అందరిలో కూడా ఆర్థిక స్వావలంబన కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే ఏ రాష్ట్రంలోనూ, ఎక్కడా కూడా ఇంత పెద్ద ఎత్తున రుణాలు ఇవ్వడానికి అంగీకరించని బ్యాంకులు మన రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలకు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం ఎంతో గర్వకారణం .

4 లక్షలు ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని సభ్యులు అన్నారు. అది వాస్తవం కాదు. మా నియోజక వర్గంలోనే కాదు, ఇతర నియోజక వర్గాలలో కూడా ఈ విధంగా ఇళ్ల పట్టాలను ,ఫెయిర్ ప్రైయిస్ షాపులు గానీ, ఇతర పథకాలు గానీ ఈ ప్రభుత్వం మహిళల పేరుతో ఇవ్వడం జరుగుతోంది. అది మనకు గర్వకారణం . అలాగే దీపం పథకం ద్వారా రాష్ట్రంలో 15 లక్షల గ్యాస్ స్టౌవ్‌లు ఇచ్చినటువంటి ఇతర రాష్ట్రం దేశంలో వేరే ఏదైనా ఉందాని అడుగుతున్నాను. మహిళల ఆరోగ్య పరిస్థితి , వారి ఇబ్బందిని గుర్తించిన ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున దీపం పథకం చేపట్టినందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. కేవలం మనం చట్టాలకే పరిమితం అవడం కాకుండా మహిళా దినోత్సవం జరపడమే కాదు, ఈ నాడు కేవలం రాజకీయాలలో కూడా ప్రాధాన్యం ఇచ్చి, మహి ళా శాసన సభ్యురాలిగానే కాకుండా మహిళలను కించ పరచకుండా ప్రతి ఒక్క వ్యక్తిని గౌరవించి ఎంతో ఉన్నత స్థానంలో నిలబెట్టే విధంగా ముందుకు తీసుకు వెడుతూ, ఆత్మవిశ్వాసాన్ని కల్పించినందుకు , మా అందరికీ ఇక్కడ అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MS. DELLA GODFREY(Nominated Member): Thank you very much Sir for giving me this opportunity. This is the 73rd year of women's empowerment. It was first started as labour day and after the women made demands it was also included as a women's international day. It is the day when we all have to introspect and look in retrospection. Introspection is when we look into our own organizations, our own Government activities and what we are doing as women and what our society is doing for women in general. The Father of the Nation, Mahatma Gandhi has said '"When woman is educated the whole family is educated." Sir, we make 51% of the population. In Andhra Pradesh the

female population is 376 lakhs, the rural population is 274 lakhs and the urban population is 102 lakhs. The reason for my giving these details is that we have to put in more focus and thrust on the rural areas because more than half of this per centage is in the rural areas. While we are talking about literacy rates and empowerment, there are a few areas where I would like to lay stress. While we are talking about literacy and empowerment, the most important in empowerment of women is to educate her and to make her literate in various matters. It is not only that we take the children to school; it is not only empowering the child in school, but literacy makes a person as a whole. When we are talking of literacy, particularly in the rural areas and the strides that the Government have taken, we must see that while in the empowerment of women we should teach them how to self-employ themselves and be able to earn some income, because now as you know double income in a family is the need of the day. Otherwise it is not only being dependent on the husband or on the man's earning. It is also very important that women are able to stand on their own feet and face the new challenges that are being put across to female. When we are also talking of empowerment it is important that we educate the girl child. It is important that we lay stress on the girl children and we insist or there should be many more schemes that we are going to involve girl children. Girl children have to be educated. Right from the primary age they have to be taught how to be educated not only in academics, but they have to be given various skills by which as they grow older they will be able to stand on their own feet. Today is the day when on the women's international day we not only look into education for girl children aspect but also for adult women. When we talk about DWCRA schemes there are many schemes which the Government implement and there are many more which we can perhaps think of implementing. So we all know that they are taking up most of the schemes for groups. But I think we should go beyond that. There should be opportunities for marketing their products not only in our State but we should find market for the products of our women across the areas in other parts of the world. In a few months to come we will be running the Afro-Asian Games. In all other parts of the world when such games are held there are special items which are put up on sale. Our DWCRA women I think are looking into the possibility of generating income by making more special items which would be sold at this kind of big programmes.
ఉ.11.30

Sir, the goal of development of women would only be possible basing on their success in education. This is the surest way to bring in economic development. Sir, literacy for women should not only meaningful but also valuable. When we talk of meaningful literacy, we have to look at what our women really require. We are stressing the fact that we not only teach them academics of being able to learn in schools, starting from primary education, but also look at what our women really need to come into real literacy level. Literacy level means that we are able to empower women to be able to handle matters on their own when comes to banking, when it comes to hygienic conditions and when it comes to taking care of their own families.

Sir, AIDS is a great concern for us in Andhra Pradesh. I think the women should be taught as to how to live hygienically and to know as to what AIDS is all about. While we are going in big way to bring in the much needed awareness on AIDS among our women, we should also make use of these literacy classes to make them know the dangers of AIDS, which unfortunately took the shape of endemic these days.

Sir, while we look into social welfare aspect, there is a need to throw more light on our hostels. Hostels have to be fair, hostels should be run in a secured atmosphere, hostels should be clean and hostels should welcome the women and girl children, who not only come from other parts of the State but also from far off places in the country. It is very important that we should improve our hostel facilities, because, a hostel is a home away from home.

Sir, another important aspect which need our concentration is Health Education of Women, Pre-natal and Post-natal checks for women, because this is one area where we have a large number of infanticides. Therefore, women have to necessarily know about the AIDS, about which I have already made a mention. They should know what pregnancy is all about. They should also bring up their children in a healthy atmosphere.... a hygienic atmosphere.

Sir, the other issue, which I want to mention was about atrocities on women. It is unfortunate that every day we hear or read in the newspapers the atrocities being perpetuated on women or girl children. As a matter of fact, many of these incidents will not appear in the newspapers and go unnoticed. I think we have to give a more serious thought to it and decide as to what sort punishment should be given to a rapist in such cases.

Sir, in the first place, there have been many forums where the matter has been discussed as to what should be the penalty for a rapist. 84 countries in the world thought that death penalty is the only solution for a rapist. Sir, if a rapist is left scot-free and could not get the required punishment due to him within a short time, he would definitely go and attack another victim. There is every possibility that he may attack more and more women. Therefore, it is very important that the most stringent punishment must be given to the rapist. The rapist, whoever he may be, should be kept in police custody till such a time, when the forensic tests would be completed. As soon as the reports would be received, due punishment should awarded to the person who was charged with rape. Sir, I would request the Government through you, to establish more and forensic labs throughout the State to speed up the testing process.

Sir, the girl children who are going to schools and colleges, are fearing when returning from their respective places. There have been incidents that such of the girl children and women working in different places were being raped and murdered.

Sir, there is another point on which I want to say a few words, that is, women working in domestic sphere. There is also a Supreme Court Judgement for the protection for girl and women who work as domestic assistants. Sir, we have to really look into this matter, because most of the women are unable to work in better places where they get more dignity. Sir, I am talking about the women who work in houses as domestic assistants. There are many incidents wherein these women were abused in these homes. They were beaten and were even sexually abused and made to do all kinds of menial works. Sir, we need to apply a relook into this matter and find out ways to protect these women who would take up a job to get their families going.

Sir, there is also a need to protect the girl children in their own schools and colleges. There have been incidents, where ragging is taking place beyond what is accepted as mere ragging. Therefore, girls must be protected. We should find ways to protect these children right from their adolescence.

Sir, women are also facing lot of inconveniences at their working places. They are also being sexually harassed. This issue must be necessarily addressed. I think women groups and the Women Welfare Department should take necessary steps to see that women should be protected at their work places.

Sir, while we are talking about empowerment of women, we need to look into all these issues, because, we want women to take active role in everything and want to be partners in economic stability in their families. Therefore, it is important that we should give them protection apart from giving them motivation and encouragement. While we talk of empowering women, we should make them feel secured in their work places. Sir, we should have more and more legal cells, where women could go and address their problems and grievances.

Sir, through you, I would request the Government to give a serious thought on the issues mentioned by me. Sir, I thank you for giving me this opportunity for being able to speak on the subject of Empowerment of Women.

శ్రీమతి బి.శోభానాగిరెడ్డి:అధ్యక్షా, ఈ రోజు మహిళాసాధికారతపై మీద నాకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు నా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. యత్రనార్యంతు పూజ్యతే తత్రరమతే దేవతా, ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో, గౌరవింపబడతారో అక్కడే దేవతులు సంచరించుతూ వుంటారు. ఆ దేశం సకల సిరిసంపదలతో సౌభాగ్యాలతో వర్ధిల్లుతుందని

చెప్పి ఆ సత్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది కాబట్టే యావత్తు భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయని మహిళల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలియచేస్తున్నాను. అదే విధంగా మహిళాసాధికారత మీద మాట్లాడేదానికి ముందుగా మేము కోరినప్పటికి మీరు కాంగ్రెస్ పార్టీ నుంచి సునీతాలక్ష్మారెడ్డిగారికి ఇచ్చినప్పుడు ఎవరమైనా అందరం మహిళలమే కదా అని చెప్పి మేము మహిళలను ఆత్మధైర్యంతో ముందుకు తీసుకొనే విధంగా వారు కొన్ని సూచనలు ఇస్తారని అనుకున్నాము. దురదృష్టం మహిళలు ఆత్మధైర్యంతో ఆలోచించే విధంగా వారు మాట్లాడలేకపోవడం కొంత బాధాకరంగా వుంది. ఇది పార్టీలకు అతీతంగా మన మహిళలను ఆత్మధైర్యంతో ముందుకు తీసుకొని వెళ్లే విధంగా సూచనలు చేయవలసిన అవసరం వుంది. మహిళలు ఆదర్శవంతంగా ఎన్నో ఉన్నత పదవులను అధిష్టించినా వాళ్లను ఆదర్శంగా చూపించి వాళ్లలో ఆత్మధైర్యం పెంచే విధంగా ముందుకు తీసుకురావాలి. మహిళగా శ్రీమతి ఇందిరాగాంధీగారు దేశ ప్రధాన మంత్రిగా ఉన్నత పదవిని అధిష్టించారు.
ఉ.11.40

అదేవిధంగా పాకిస్తాన్‌కు బేనజీర్‌భుట్టో ప్రధానమంత్రిగా చేశారు, శ్రీలంకలో కూడా మహిళ ప్రధానమంత్రిగా పనిచేశారు. కొన్ని రాష్ట్రాలలో ముఖ్యమంత్రులుగా మన మహిళలే ఉన్నారు. మొట్టమొదటి మహిళా ఐ.పి.ఎస్. కిరణ్‌బేడి ఉన్నారు. ఇటువంటి మహిళలగురించి చెప్పి మహిళల్లో ఆత్మధైర్యాన్ని తీసుకురావాలిగాని వారిని భయపెట్టేవిధంగా శాసనసభలో మనం మాట్లాడటం కరెక్ట్ కాదని నేను అనుకుంటున్నాను. ఏ పార్టీ అయినా కానీయండి, మనందరం ఒకటి మాత్రం ఒప్పుకోవాలి. మొట్టమొదటిసారిగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే మహిళలకు ఒక గుర్తింపు వచ్చిందనే సంగతి సభకు తెలియచేస్తున్నాను. రాజకీయరంగంలో చూస్తే తెలుగుదేశంనుండి 25 మంది మహిళా శాసనసభ్యులు ఉన్నారు. కాంగ్రెస్‌వైపునుండి 7గురు మహిళా శాసనసభ్యులు ఉన్నారు. కారణాలు నేను చెప్పటంలేదు. ఎంతమంది ఉన్నారనేదే చెబుతున్నాను. ఈవిధంగా మహిళల్లో ఆత్మధైర్యం వచ్చింది కాబట్టే ఈ రోజు చట్టసభల్లోకి 32 మంది మహిళలం రాగలిగాము. ఈనాడు ఇక్కడే కాదు మొదటినుండి స్వాతంత్ర్య పోరాటంలో కూడా మహిళలు ముందున్నారు. నేను అండమాన్స్ వెళ్లినప్పుడు స్వాతంత్ర్య పోరాటంలో మరణించిన మహిళల ఫోటోలు చూసి చాలా గర్వపడ్డాను. ఆరోజునుండే మహిళలు అన్నివిధాలుగా ముందుకుపోతున్న సంగతి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అవకాశం వస్తే ఎవరికీ తీసిపోని విధంగా అనేక రంగాల్లో మహిళలు ముందుకుపోగలరు. రాజకీయంగా, వ్యాపారపరంగానే కాకుండా ఏ రంగంలోనైనా వారు ముందుకుపోగలరు. వారికి అవకాశం ఇస్తే ఏదైనా సాధించగలరనేదానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి.

ఈనాడు డ్వాక్రాసంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలవారిని ఒక పార్టీకి సంబంధించిన వారుగా చిత్రీకరించటం కరెక్ట్ కాదు. మన మహిళల్లో ఆర్థిక పరిపుష్టి కలుగచేయటానికి, వారిలో ఆత్మధైర్యాన్ని తీసుకురావటానికి ఈ డ్వాక్రా సంఘాలు ఏర్పాటుచేయబడ్డాయి. రాజశేఖరరెడ్డిగారు డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. ఆనాడు కేవలం 10,000 సంఘాలు మాత్రమే ఉండేవి. వాటి సంఖ్య ఈనాడు 4,50,000కు పెరిగిందంటే వారిలో ఎవరు చైతన్యం తీసుకురాగలిగారని అడుగుతున్నాను. ఎవరు చట్టాలు చేశారనేది కాదు, ఎవరు ఇంప్లిమెంట్ చేస్తున్నారనేదే ముఖ్యం. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని సంఘాలు ఈనాడు మన రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడి రోజుకు ఒక్క రూపాయి చొప్పున సేవింగ్స్ చేస్తూ సుమారు రూ.700 కోట్లు వరకు ఈరోజు సేవింగ్స్ చేయగలిగారంటే అది మన రాష్ట్రానికి ఒక గర్వకారణం. స్థానికసంస్థలలో మహిళల భాగస్వామ్యం ఏర్పడి ఈరోజు వారు కూడా పరిపాలించగలుగుతున్నారంటే దానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వమే. మొట్టమొదటిసారి లోకల్‌బాడీస్‌లో మహిళలకు రిజర్వేషన్ కల్పించి, వారికి పరిపాలించే స్తోమతను కల్పించిన తెలుగుదేశం పార్టీకి, మాజీముఖ్యమంత్రి దివంగత రామారావుగారికి ఋణపడి ఉంటాము. ఉద్యోగాలలో 33% రిజర్వేషన్ కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానిది కాదా అని మిమ్మల్నందరినీ అడుగుతున్నాను. ఇవన్నీ కాకుండా నేను ముఖ్యంగా ప్రభుత్వాన్ని కోరేదేమంటే మహిళలో ఇంకా ఎవేర్‌నెస్ తీసుకురావలసిన అవసరం ఉన్నది. అక్షరాస్యత పెంచితే తప్ప మహిళలలో చైతన్యం రాదు. సునీత

లక్ష్మారెడ్డిగారు అక్షరాస్యతలో చాలా వెనుకబడి ఉన్నామని చెబుతున్నారు. మేము కూడా ఏకీభవిస్తున్నాము. గతంలో నిర్లక్ష్యం చేయటంవల్ల మహిళా అక్షరాస్యతా శాతం చాలా వెనుకబడి ఉన్నదని నేను అనుకుంటున్నాను. ఈ 4, 5 సంవత్సరాల్లో 17% గ్రోత్ రేటు సాధించటం జరిగింది. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత త్వరితగతిన ప్రగతి సాధించలేదు. అది ఒక్క ఆంధ్రరాష్ట్రానికి మాత్రమే వీలయ్యింది. ఇంకా మహిళల్లో ఎవేర్‌నెస్ తీసుకువచ్చి అక్షరాస్యతా శాతాన్ని ఇంకా పెంచటానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలి.

కాంగ్రెస్‌పార్టీ తరపునుండి మాట్లాడేప్పుడు చట్టసభల్లో రిజర్వేషన్స్‌గురించి వారు అడుగుతారని అనుకున్నాను. వారు అడగకపోవటం శోచనీయం. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ చాలా అవసరం. ఈనాడు అన్నివిధాలుగా అర్హత ఉండి అవగాహన కలిగి ఉన్న మహిళలు రాజకీయాల్లో కూడా రాణించగలుగుతున్నారు. ఈ శాసనసభద్వారా మనందరం ఆరోజు ఒక తీర్మాన ం ఆమోదించి పంపించటం జరిగింది. దురదృష్టం ఏమోగాని ఇంప్లిమెంట్ కావటంలో చాలా డిలే జరుగుతోంది.

శ్రీమతి కొండా సురేఖ: మీ ముఖ్యమంత్రిగారికి చెప్పండి.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి: ముఖ్యమంత్రిగారికి ఏమి సంబంధం. మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. మీరు ఎన్నో మాట్లాడినప్పుడు మేము మొత్తం విన్నాము. మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించవలసిన అవసరం ఉంది కాబట్టి కేంద్రప్రభుత్వం కూడా వెంటనే అమలుచేయాలని కోరుతున్నాము. దీంట్లో ఒకే ఒక కారణంవల్ల ఆలస్యం అవుతోందని అంటున్నారు. అందులో బి.సి., ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్ పెట్టినప్పటికీ మాకు అభ్యంతరం లేదు. మాకు కావలసినది చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కాబట్టి ఇది వెంటనే ఇంప్లిమెంట్ చేసేవిధంగా అన్ని పార్టీలు వెంటనే చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వరకట్ననిషేధ చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. కాని దానిని చాలా స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయలేదు. ఈనాడు వరకట్నం సరిపోలేదని వేధించి చంపేవారు కొంతమంది అయితే ఆడపిల్ల పుట్టిందంటే పురుషులతో సమానంగా చదివించి అన్ని హోదాలు ఏర్పాటుచేసిన తరువాత కూడా వరకట్నం ఇచ్చుకోవాలి కాబట్టి ఆడపిల్లను చదివించాలంటేనే భయపడే పరిస్థితి ఉంది. కనుక దీనిని నిషేధించటానికి కఠినమైన చర్యలు తీసుకోవాలి.

వివాహ రిజిస్ట్రేషన్ చట్టం కూడా గత శాసనసభలో ఏర్పాటుచేసుకున్నాము. దానిని కూడా స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయాలి. దీనివల్ల ఎక్కువగా ముస్లిం మైనార్ సోదరీమణులకు ఎక్కువ న్యాయం జరిగే అవకాశం ఉంది కాబట్టి దీనిని స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మహిళల మీద రోజురోజుకు అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. దానిపై మేము ఎంతో ఆవేదన చెందుతున్నాము. మహిళ మీద అత్యాచారం చేసినవారు ఎవరైనా, ఎంతటి హోదాలో ఉన్నప్పటికీ కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఎస్.సి., ఎస్.టి.లపై అత్యాచారం జరిగితే ఏవిధంగా చర్యలు తీసుకుంటున్నారో అదేవిధంగా మహిళలపై అత్యాచారం చేసినవారిపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలి. మహిళలపై అత్యాచారాలు చేయాలంటేనే భయపడేవిధంగా చట్టాలు మార్చాలని కోరుతున్నాను. కాంపెన్‌సేషన్ ఇవ్వటంవలన పెద్దగా ఉపయోగం ఉండదు. డబ్బు ఉన్నవారు తప్పుచేసి డబ్బు కట్టేసి పోవటం కరెక్ట్ కాదు. మహిళలమీద నేరాలు చేయాలంటేనే భయపడేవిధంగా చట్టాలు రూపొందించాలి.

ఉ.11.50

ఈ రోజు ఈ సభ ద్వారా నేను అందరినీ కోరేదేమంటే చట్టసభల్లో కాని, లోకల్ బాడీస్‌లోకాని మహిళలకు ఇంత కేటాయించాం, అంత కేటాయించామని సంఖ్యా పరంగా కాకుండా వారికి కూడా పరిపాలనలో భాగస్వామ్యం కల్పించడం కోసం

అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలి. ఈసమాజం వారికి అటువంటి గౌరవం అందుకోవసరమైన చిరు ప్రోత్సాహం కల్పించవలసిన అవసరముందని నేను ఈ సభాముఖంగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.ఎమ్.ఎస్.పార్థ సారథి(కదిరి) : అధ్యక్షా, ఈ రోజు మన సమాజంలో దాదాపు 50 శాతం వున్న స్త్రీల విషయంలో అన్ని పార్టీలు కూడా పూర్తి శ్రద్ధతో ప్రయత్నం చేస్తున్న మాట వాస్తవం . ఈ రోజు మహిళలకు సంబంధించిన చట్టాల విషయంలో కాని, పథకాల విషయంలో కాని దేశవ్యాప్తంగా పెను మార్పులు వచ్చి సమాజంలో స్త్రీలకు పురుషులతో సమాన స్థాయి ఏర్పడే అవకాశం వచ్చింది. అయితే ప్రస్తుతమున్న చట్టాలు కాని పథకాలు కాని సక్రమంగా ఇంప్లిమెంట్ చేసినప్పుడే అవి సంపూర్ణంగా అమలు జరిగి వారికి ప్రయోజనం చేకూర్చగలవు. ఈనాడు విద్య, ఉద్యోగాల విషయంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారు. కాని ఇంతకుముందు గౌ.సభ్యురాలు చెప్పినట్లు ఆవిధమైన రిజర్వేషన్స్ కల్పించినప్పటికీ ఆ విధమైన ఖాళీల విషయంలో మహిళలు పూర్తిగా రానప్పుడు వాటిని బ్యాక్‌లాగ్ పెట్టకుండా వేరే వారితో ఫిలప్ చేయడం జరుగుతున్నందు వల్ల మహిళల సంఖ్య తగ్గిపోతున్నది. ఈ నాడు పంచాయతిరాజ్ వ్యవస్థలో 33 శాతం రిజర్వేషన్ చేయడం వలన మంచి ఫలితాలు వున్నాయని మనం అనుకుంటున్నాము కాని వాస్తవాలు పరిశీలించినట్లయితే ఫలితాలు మనం ఆశించిన స్థాయిలో వుండడం లేదన్న విషయాన్ని మనం అంగీకరించక తప్పదు. ఇలాంటి సందర్భాలలో కొంత మంది వ్యక్తులుతమ చెప్పుచేతల్లో వుండేవారిని, అనుభవం లేని వారిని ఆ పదవులకు పోటీ చేయించి వారితో తమ పబ్బం గడిపించుకుంటున్నారు.అందుకు ఉదాహరణగా పంచాయతి సర్పంచ్‌గా ఎన్నికైన తరువాత కూడా ఒక మహిళ చాకలి పని చేస్తూ పంచాయతిలో కేవలం బొటనవ్రేలు ముద్ర వేస్తున్న విషయాన్ని మనం పేపర్లలో చూశాము. ఆ విధంగా ఇటువంటి రిజర్వేషన్ నిబంధనలను అడ్డు పెట్టుకొని దానిని దుర్వినియోగం చేసే ఒదుకు ఎప్పుడూ కొంతమంది ప్రయత్నిస్తూనే వుంటారు. అలాంటి వారిని కంట్రోల్ చేయడం కోసం అటువంటి అనుభవం లేని మహిళలకు వాళ్లు పోటీ చేసే పదవులకు సంబంధించి ఎన్నికలకు ముందు మరియు ఆ తరువాత వాటికి సంబంధించిన విధులు, అధికారాలు, బాధ్యతల గురించి తెలియజేసే విధంగా వారికి స్వాభిమానం, స్వావలంబనపూర్తి అవగాహన కలిగేవిధంగా ప్రభుత్వం అవసరమైన ట్రెయినింగ్ ఇవ్వడం ద్వారా అలాంటి వారికితగిన స్వాభిమానం, స్వావలంబన చేకూరడానికి వీలుగా ప్రభుత్వం వారికి కొన్ని కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వారిలో తగిన అవగాహన కల్పించే దిశలో కృషి చేయవలసిన అవసరముంది. మనం అవలంబించే విధానాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా వారిలో ఆ పదవుల పట్ల, వారు నిర్వహించవలసిన బాధ్యతల పట్ల సంపూర్ణమైన అవగాహన కల్పించనిదే వారిలో జవాబుదారీ తనం రాదు కాబట్టి ప్రభుత్వం అటువంటి చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఈ రోజు మహిళల పేరుతో పట్టాల గృహనిర్మాణం చేస్తున్నారు. దానివల్ల కొంతమేరకు ప్రయోజనాలుంటాయి. ఈనాడు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని NDA మిగతా పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. అది త్వరగా చేసినట్లయితే మహిళలకు ఇంకా ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. ఈనాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం అమలు చేస్తున్న భాగ్యరేఖ, రాజరాజేశ్వరి, బాలికా సమృద్ధి యోజన, సుఖీభవ లాంటి పథకాలకు అప్లికేషన్లు పెట్టుకోవాలంటే మహిళలు పురుషుల సహాయం లేకుండా చేసుకోగలగాలి. నాకు తెలిసినంతవరకు ఆర్థిక స్వావలంబన వుంటేనే మహిళలు మరింతగా పురోగమించగలుగుతారు. డ్వాక్రా సంఘాలు ఆ దిశలో పయనిస్తూ మహిళల్లో ఎంతో చైతన్యం తీసుకురాగలుగుతున్నాయి. ఈనాడు ఈ డ్వాక్రా సంఘాలు ఎంతో చైతన్యంతో గ్రౌండ్ లెవెల్ నుండి తమ కార్యకలాపాలను విస్తరించుకొని పటిష్టంగా పని చేస్తున్నాయి. ఇందుకు ఉదాహరణగా మా దగ్గర 105 డ్వాక్రా సంఘాలు కలుపుకొని ఏర్పాటైన ఒక మహిళా సమాఖ్య UNDP ఆధ్వర్యంలో ఒక ట్రెయినింగ్ క్యాంప్‌లో పాల్గొని వచ్చిన అనంతరం కేవలం రెండున్నర సంవత్సరాల కాలంలో రెండున్నర కోట్ల రూపాయల టర్నోవర్ చేయడమే కాకుండా నూటికి నూరు శాతం ప్రభుత్వం ఇచ్చిన అప్పును వాపసు చేసింది. అంతేకాకుండా వాళ్లు ఇచ్చిన అప్పును 98.9 శాతం రికవరీ చేసి ప్రపంచంలోనే ఏ బ్యాంకు కూడా రికవరీ చేయని విధంగా చేయగలిగింది. సొంత డబ్బుతో దాదాపు ఏడు లక్షలరూపాయల విలువైన ప్రాంగణాన్ని నిర్మించుకొని ప్రతి 15 రోజులకొకసారి సమావేశమై ఎవరికి లోన్స్ ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదన్న విషయాలను గ్రౌండ్ లెవెల్ నుండి పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటూ చక్కటి ఫలితాలను సాధిస్తున్నారు. అందువల్ల వారు పొదుపు చేసిన దానికి పది రెట్లు అప్పుగా ఇచ్చినా దానిని నూటికి నూరు

శాతం రికవరీ చేయగల స్థితిలో వున్నారు. అయితే వారికి అప్పు ఇచ్చే విషయంలో కాని మిగతా విషయాల్లో కాని ప్రస్తుతమున్న నిబంధనలను కొంతవరకు సడలించవలసిన అవసరముంది. వారు పది వేలు పొదుపు చేస్తే కేవలం 20 వేలు మాత్రమేrevolving fund గా ఇవ్వాలన్న bar వుంది కాబట్టి దానిని కనీసం లక్షరూపాయలైనా చేస్తే వారికి ప్రయోజనముంటుంది. ఈ రోజున ప్రభుత్వం వాళ్లకు తొమ్మిది శాతం వడ్డీకి అప్పు ఇస్తున్నది. దానిని అవసరమైతే కేంద్రం మీద ఒత్తిడి తీసుకువచ్చి ఆరు శాతానికి ఇవ్వడానికి ప్రయత్నం చేసినట్లయితే ఆ సంఘాల వారికి ఆర్థికంగా మరింత వెసులుబాటు కలుగుతుంది. ఫలితంగా వాళ్లు మరింత ఎక్కువగా స్వయం సమృద్ధి సాధించడానికి అవకాశముంటుంది. మేము పొరుగున వున్న కర్నాటకరాష్ట్రం వెళ్లినప్పుడు అక్కడ ఈ డ్వాక్రా సంఘాలకు సంబంధించి ఒక విషయాన్ని గమనించడం జరిగింది. ఆ రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలు మన రాష్ట్రంలో వున్న వాటిలో పది శాతం కూడా లేకపోయినా అక్కడ ఒక చక్కటి ఆలోచన చేసి స్త్రీ శక్తి అనే పేరుతో లేటెస్ట్ టెక్నాలజీతో వచ్చిన ఎక్విప్‌మెంట్స్‌ను కొనుగోలు చేసి వాటిని ఆయా డ్వాక్రా సంఘాల వారికి నామ మాత్రం రుసుముతో అద్దెకిస్తున్నారు. వారు ఈ ఆధునిక యంత్ర పరికరాల సహాయంతో వేరుసెనగ పప్పుకు కొబ్బరి నీళ్లతో కోటింగ్ ఇచ్చి వాటిని తయారు చేసి మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఈ యంత్ర పరికరం ఖరీదు రెండు లక్షల రూపాయలుంటుందని వాళ్లు తెలిపారు. రెండు లక్షలు పెట్టి దానిని కొనుగోలు చేయడం సాధ్యం కాదు కాబట్టి ఈ విధంగా వాళ్లు డ్వాక్రా సంఘాలకు నామమాత్రపు రుసుముకు అద్దెకిచ్చి ఆయా డ్వాక్రా సంఘాలు లేటెస్ట్ టెక్నాలజీని వుపయోగించుకొని తయారు చేసిన వస్తువులను బెంగుళూరులోని అన్ని ప్రాంతాలకు మార్కెటింగ్ చేయడం ద్వారా వాళ్లు ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తున్నారు. అదేవిధంగా మనం రోజూ వుపయోగించే రాగులతో రాగిపిండిని తయారు చేసి ఒక బ్రాండ్ నేమ్ ఇచ్చి మార్కెట్ చేయడం వల్ల ఆయా సంఘాల వాళ్లు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్లో విస్తృతమైన ప్రచారం లభించి అవి ఎక్కువ సంఖ్యలో అమ్ముడవుతున్నాయి. మన దగ్గర కూడా అటువంటి లేటెస్ట్ టెక్నాలజీతో వచ్చిన ఆధునిక పరికరాల సహాయంతో అటువంటి ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్ చేయడంలో ప్రభుత్వం డ్వాక్రా సంఘాల వారికి చేయూత నివ్వ వలసిన అవసరముంది.

మ.12.00

ముఖ్యంగా మహిళలకు టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను నియోజకవర్గ స్థాయిలో అందించే విషయం గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. విదేశాలకు వెళ్లినపుడు మేము చైనా వాల్ చూడడానికి ముందు ఒక హోటల్ దగ్గర మమ్మల్ని ఆపారు. అక్కడ రిసీవ్ చేసుకునే దగ్గర నుంచి, మేనేజ్‌మెంట్ దగ్గర నుంచి, సర్వ్ చేసే దగ్గర నుంచి, లాస్ట్‌లో బిల్ తీసుకునే దగ్గర కూడా కనీసం ఒక్క పురుషుడు కూడా లేనటువంటి పరిస్థితిని చూశాం . ఆదేశంలో 120కోట్ల మంది వున్నా అక్కడ వున్న మహిళలందరూ కూడా పనిచేసే పరిస్థితులున్నాయి, పని చేయడానికి మహిళలు కూడా ముందుకు వస్తున్నారు. అందుకే ఆ దేశం ప్రగతి పథంలో వుంది. మన దేశంలో వంద కోట్ల మంది వున్నా అందులో యాభై, అరభై శాతం వున్న మహిళల్లో పని చేయడానికి తక్కువ మంది ముందుకు వస్తున్నారు, పని చేసే పరిస్థితులు కూడా సజావుగా లేవనే చెప్పాలి. కాబట్టి మనం కూడా ఆ దిశలో ప్రయత్నాలు చేయాలి.

అధ్యక్షా, ఇంకొక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు మనం మహిళా హాస్టల్స్ పెడుతున్నాము. దానికి గాను ఒక వ్యవస్థను తోడ్పాటు చేసి కొంతమంది టీచర్స్‌ను అక్కడ పెట్టి వున్న మహిళలందరికీ రెసిడెన్షియల్ సదుపాయం కల్పించగలిగితే వాళ్లు ఏ ప్రమాదాల బారిన పడే అవకాశం వుండదు. వాళ్లకు అక్కడే చదువుకునే అవకాశం వుంటుంది కాబట్టి తప్పనిసరిగా మంచి చదువు అలవడడానికి అవకాశం వుంటుంది. ఈనాడు ఐసిడిఎస్ ద్వారా అనేక కార్యక్రమాలు మహిళలకోసం చేస్తున్నారు. మేము కమిటి టూర్‌లో వెళ్లినపుడు పోషకపదార్థాలకు సంబంధించి మహిళలకు ఇవ్వాలని ఉద్దేశించిన ఐరన్ ట్యాబ్లెట్స్ ఆ కేంద్రంలోనే పడి వుండడాన్ని గమనించాము. ఆ రిజిష్టర్ చూస్తే మాత్రం అందరికీ సర్వీసు చేసినట్లుగానే వుంది. దీంట్లో మార్పు రావాలంటే

ఏమేరకు ప్రభుత్వం సప్లై చేస్తోంది, వాటిని ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే విషయాలకు సంబంధించి స్థానికంగా వుండే పంచాయతీ సెక్రటరీ, సర్పంచులకు అవగాహన కల్పించి వారి ద్వారా ఈ కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

అధ్యక్షా, గత శాసనసభా సమావేశాలలో ఇంద్రసేనారెడ్డిగారు ఒక తీర్మానం పెట్టారు. మహిళల గౌరవం నిలిపే విధంగా, మహిళ కూడా పురుషునితో సమానమని చెప్పడానికి వీలుగా ఒక రెజల్యూషన్ పెట్టారు. ప్రతి ఒక్క అప్లికేషన్ ఫార్మ్‌లో తండ్రితోబాటు తల్లి పేరు కూడా తప్పని సరిగా సూచించాలన్నారు. ఇది చాలా చిన్న విషయం . ఈ చిన్న విషయంలో కూడా ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం తీర్మానాన్ని పాస్ చేసి చట్టం తీసుకరావడానికి ఆలోచన చేస్తోందో నాకు అర్థం కావడం లేదు. ప్రతి అప్లికేషన్‌లో తండ్రి పేరుతోబాటు తల్లి పేరు కూడా తప్పని సరిగా సూచించే విధంగా చట్టాన్ని తీసుకరావలసిన అవసరం వుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మహిళపై అత్యాచారం జరిగినట్లు రుజువు అయితే దోషికి మరణ శిక్ష విధించే విధంగా అద్వానీ గారు చట్టాన్ని తీసుకొస్తున్నారు. ఈవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల స్వావలంబన కోసం ప్రయత్నం చేస్తున్నా ఒకే ఒక మార్పు మాత్రం రావాలి. మనమందరమూ మహిళలకు ఆత్మవిశ్వాసం కల్పిస్తున్నా, ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, సదుపాయాలు వారికోసం చేస్తున్నప్పటికీ, వాటన్నింటినీ వారు సక్రమంగా వినియోగించుకునే విషయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినపుడు మాత్రమే ఫలితాలు వస్తాయి. అలాగాకుండా రాజకీయ పార్టీలు తమ లబ్ధి కోసం ఒకపార్టీని మరొక పార్టీ విమర్శించుకుంటూ పోతే మహిళల పరిస్థితుల్లో మార్పు రాదని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి హైమావతీదేవి, శోభ(శృంగవరపుకోట): అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు సమాజంలో సగం భాగం వున్న మహిళలు అన్ని రంగాలలో చైతన్యమంతులై, అనేక విధాలుగా అభివృద్ధిలో సగం భాగంగా వుండాలని, అందుకు అన్ని విధాలుగా సహకరిస్తున్న ముఖ్యమంత్రిగార్కి ముందుగా నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు సమాజంలోని మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల గురించి చాలా మంది మహిళా సోదరీమణులు మాట్లాడారు. ఈరోజు డ్వాక్రా సంఘాలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులలో సగం మంది మహిళలు సభ్యులుగా వుంటూ వీటి ద్వారా చైతన్యవంతులవుతున్నారు. నిజానికి ఈ డ్వాక్రా సంఘాలను కాంగ్రెస్ ప్రభుత్వం వున్నపుడు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే 1994 వ సంవత్సరంలో కేవలం పదివేల గ్రూపులుంటే ఈనాడు అవి 46రెట్లకు పెరిగాయి. దేశంలో ఏరాష్ట్రంలో చూసినా మన సంఘాల సంఖ్యలో సగం కూడా లేవు . ఈనాడు రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన చేయూత మూలంగా పెద్ద సంఖ్యలో సంఘాలు ఏర్పడి అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో మహిళలు పాలుపంచుకుంటూ పురోగమిస్తున్నందుకు నిజంగా నాకు చాలా గర్వంగా వుంది. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా ఈ ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీని స్థాపించిన అన్న ఎన్.టి. రామారావు గార్కి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చట్ట సభలలో కూడా మహిళలు ఎంఎల్‌ఏ లుగా, ఎంపి లుగా రావలసిన అవసరం వుంది. ఎందుకుంటే జనాభాలో 50 శాతం వున్న మహిళలకు చట్టసభలలో కనీసం 33 శాతం రిజర్వేషన్‌ను కల్పించే విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఇంకా ఎందుకు ఆలోచిస్తున్నాయో అర్థం కావడం లేదు. చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలనే ప్రతిపాదన తెలుగుదేశం ప్రభుత్వం తరపున ముందుగా చంద్రబాబు నాయుడు గారు తీసుకొచ్చారనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మహిళలకు అవకాశం కల్పిస్తే ఏ రంగంలోనైనా వారు రాణిస్తారని, తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటారనడానికి ఎటువంటి సందేహం లేదు. ఈరోజు ప్రప్రథమంగా ఒక మహిళగా ప్రతిభాభారతి గారు ఈ శాసనసభ స్పీకర్ పదవిని చేపట్టి ఆ పదవికే వన్నె తెస్తున్నారు. అదే విధంగా స్పేస్‌లో ప్రయాణం చేసిన కల్పనా చావ్లా చివరికి తన ప్రాణాలను త్యాగం చేసి ఈ దేశానికి గర్వకారణంగా నిలిచింది.

అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారు ఆడపిల్లల సంరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. మహిళలకు సంబంధించి సుఖీభవ, అదే విధంగా ఆడపిల్ల సమృద్ధి యోజన పథకం తదితర పథకాలను

ప్రవేశపెట్టారు. మొన్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆడపిల్ల జన్మిస్తే వెయ్యి రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఆవిధంగా బిడ్డ కడుపులో వున్నప్పటి నుంచే శ్రద్ధ పెట్టి మహిళల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోంది. ఇది చాలా ఆనందదాయకంగా వుంది. ఈ మధ్య కాలంలో మానవ వనరుల అభివృద్ధి మండలి ప్రకారం సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన శిక్షణ, ఉపాధి, ఉత్పత్తి కేంద్రాల ద్వారా మహిళలకు ప్రయోజనాలు చేకూర్చడంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో వున్నందుకు ప్రభుత్వానికి మహిళలందరి తరపున నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈవిధంగా చేపట్టిన శిక్షణా కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఏ ఒక్క మహిళకు కూడా ప్రయోజనం చేకూర్చలేకపోయాయనే విషయాన్ని గుర్తించి, ఇక్కడ వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు సిగ్గుపడాలని మనవి చేస్తున్నాను. మహిళా సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, మహిళలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది తమ పార్టీనేనని అన్నారు. ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు లిక్కర్ బిజినెస్ చేస్తూ బెల్ట్ షాపులను రన్ చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. డ్వాక్రా సంఘాలలో వున్నది పదివేలు, ఇరవై వేల మంది మహిళలు కాదు, యాభై, అరవై లక్షల మంది వున్నారు. సగానికి పైగా ఈ సంఘాలలో వుంటూ అభివృద్ధి చెందుతున్నారు. రెండు సార్లు శాసనసభలో వున్న మహిళలను అవమానపరిచే విధంగా ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడారు. ఇక్కడ శాసనసభలో వున్న మహిళలనే గౌరవించనపుడు ఇక రాష్ట్రంలో వున్న మహిళా సోదరీమణులను ఏవిధంగా గౌరవిస్తారో తెలియదు. శాసనసభలో వున్న మహిళలకే ఆయన గౌరవం ఇవ్వలేకపోయారు. వారి పార్టీ లీడర్ కూడా మహిళలకు క్షమాపణ చెప్పే పరిస్థితుల్లో లేరు. ఇది చాలా సిగ్గుచేటైన విషయం . ధర్మాన ప్రసాదరావుగారు చేసిన వ్యాఖ్యలను మహిళా శాసనసభ్యులమైన మేము మాత్రమే గర్హించలేదు, శ్రీకాకుళం జిల్లాలో వున్న డ్వాక్రా సంఘాలన్నీ కూడా ఒక ఉద్యమంగా లేచి ఆయన తమకు క్షమాపణ చెప్పాలని పేపర్ స్టేట్‌మెంటు ఇచ్చిన విషయాన్ని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. ఈనాడు మహిళలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసం ముఖ్యమంత్రిగారు పాటుపడుతున్నారు. ఇంకా కొన్ని చట్టాలలో మార్పులు రావలసిన అవసరం వుంది. వరకట్నం నిషేధ చట్టం 1961 లో వచ్చింది, అది వచ్చి కూడా 40 ఏళ్లు దాటిపోయింది. ఈనాటికి కూడా ఇంకా వరకట్న చావులు సంభవిస్తున్న పరిస్థితులను మనం చూస్తున్నాం . మహిళలపై అత్యాచారాలు కూడా జరుగుతున్నాయి.

మ 12.10

అధ్యక్షా, కుప్పంలో జరిగిన సభలో ముఖ్యమంత్రిగారు చెప్పినది పేపర్లో చూడడం జరిగింది. ఈ సభలో వారు అత్యాచారాలు చేసిన వారిని ఉరిశిక్ష వేసినా మంచిదే అన్నట్లుగా వారి అభిప్రాయం తెలియజేశారు. నిజంగా అటువంటి కఠినమైనటువంటి శిక్షలు వున్నప్పుడే మహిళల మీద అత్యాచారాలు తగ్గే అవకాశం వుంది. కాబట్టి ఆ విధంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేవలం పంచాయితీ రాజ్ వ్యవస్థలోను, 3 అంచెల విధానంలోను మహిళలు 83,780 మంది వుండడం చాలా సంతోషం . ఈ విధంగా ఒక్క అధికారపక్షంతో సంబంధము లేకుండా మహిళలు పార్టీ పరంగా ఎక్కువ సంఖ్యలో వున్నారు. ముఖ్యమంత్రిగారు మా పార్టీతరపు నుంచేగాక, శాసనసభలో వున్న రిజర్వేషన్‌తో సంబంధం లేకుండా మహిళలను ఇక్కడ వుంచడం జరిగింది. ఆ విధంగా ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రిగారికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. కాంగ్రెస్ పార్టీలో వున్న మహిళా శాసనసభ్యులకు నాదొక విన్నపం . మీరు కాంగ్రెస్ పార్టీ మహిళా శాసనసభ్యులుగా కాదు ఆలోచించవలసింది. ఒక మహిళా శాసనసభ్యులుగా, ఆంధ్ర రాష్ట్ర మహిళగా మీరు పూర్తిగా ఆలోచించండి. మీకే ఆ విషయం అర్థం అవుతుంది. ఇంతవరకు ఎప్పుడైనా సరే, ఈ విధంగా మహిళలు డెవలప్‌మెంట్ అయ్యారా? ఇంతకు ముందు వున్న పాలిత రాష్ట్రాల్లోగాని, ప్రభుత్వ పాలనలో గాని ఏవిధంగా అభివృద్ధి చెందారు? ఈ రోజు ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నారు అనేది కేవలం కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులుగా కాకుండా, మహిళా శాసనసభ్యులుగా ఆలోచించండి, తప్పకుండా మీకే అర్థం అవుతుందని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను. చాలా మంది పెద్దలు, మహాత్ముడు అర్థరాత్రిపూట మహిళ ఒంటరిగా నడిచి వెళ్లేదాని గురించి చెప్పారు. అదే విధంగా కందుకూరి వీరేశలింగంగారు, టంగుటూరి ప్రకాశం పంతులు గారు మహిళల్లో బాల్యవివాహాలు మొదలగునవి అరికట్టినట్లయితే ఆరోజు

మహిళ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ దిశగా ముఖ్యమంత్రిగారు మహిళల అభ్యున్నతికోసం, మహిళల కోసం తీసుకున్న చర్యలు చూస్తుంటే వారు కలలుగన్న రాజ్యం తిరిగి తప్పకుండా వస్తుందని సంతోషం వ్యక్తం చేస్తూ, ఇప్పుడు వున్న చట్టాలను మరింత సమర్థవంతముగా అమలు చేయవలసిందిగా కోరుతున్నాము. బాల్య వివాహాలు, వితంతువుల గురించి ఈ శాసనసభలో వున్నటువంటి చట్టాలు సమర్థవంతముగా అమలుజరిగే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, మహిళల అభ్యున్నతికి అన్ని విధాలుగా పాటుపడుతున్న ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో మహిళల అత్యాచారాలపై చర్చ జరుగుతుంది. ఈ రోజు మహిళ సాధికారత కోసం, విద్య, ఉపాధిలో వున్న అసమానతలు తొలగించడం , మహిళలపై అత్యాచారాలను నివారించడం, మహిళలలో చైతన్యం పెంచడం, ఆరోగ్య, సంక్షేమ, ఆర్థిక కార్యకలాపాల విషయంలో, మహిళలలో విజ్ఞానాన్ని అధికం చేయడం అనే అంశాల మీద దృష్టి సారిస్తున్నట్లుగా ప్రభుత్వం వారు ఈ రోజు సభా దృష్టికి తీసుకువచ్చారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ గురించి, ప్రభుత్వం మరియు ప్రభుత్వరంగ సర్వీసులలో అమలు చేయడానికి ఒక జి.వోను విడుదల చేయడం జరిగింది. ఆ జి.వో ద్వారా ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో, ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగంలో వున్న 33 శాతం రిజర్వేషన్ అమలును సమీక్షిస్తున్నారని తెలియజేయడం జరిగింది గాని ఇంప్లిమెంటేషన్ ఎంతవరకు అవుతుందనే విషయం తెలియడం లేదు. 33 శాతం రిజర్వేషన్ మహిళలకు ఏర్పాటుచేస్తూ, అందులో కులాలపరంగా కూడా రిజర్వేషన్‌ను అమలుచేస్తే బాగుంటుంది. ఇవన్నీ కూడా యింప్లిమెంట్ అవడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ రోజు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ గురించి అటునుండి మాట్లాడిన సభ్యులు, మాట్లాడతారని అనుకున్నా మర్చిపోయామని చెప్పడం జరిగిందనుకుంటాను. సునీతా లక్ష్మారెడ్డిగారు కూర్చున్న తరువాత ఆ మాట మాట్లాడడం మర్చిపోయామని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని రాజీవ్‌గాంధీ గారు తీసుకురావడం జరిగింది, కాని దానిని అమలు చేసే అవకాశం మీకు వచ్చింది. ఆ చట్టం తీసుకువచ్చింది మాత్రం కాంగ్రెస్ పార్టీ గవర్నమెంటని చెప్పి సభాముఖంగా ఈరోజు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. చట్టసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీకూడా గట్టిగా సపోర్టు చేస్తుంది. ఈ రోజు ఆ బిల్లు పార్లమెంటులో వున్న విషయం కూడా మనందరికీ తెలుసు. ఈ రోజు ఇక్కడ తెలుగుదేశం ప్రభుత్వం అక్కడ సెంట్రల్ గవర్నమెంటుకి సపోర్టు యిస్తుంది. మీతో మేము జత కలుపుతాం. మహిళా ప్రతినిధులందరూ కలసి ముఖ్యమంత్రిగారికి ఒక మెమొరాండం ఇద్దాము. 33 శాతం రిజర్వేషన్ చట్టసభల్లో అమలయ్యేవిధంగా సెంట్రల్ గవర్నమెంట్‌పై వత్తిడి తీసుకురావలసిందిగా ముఖ్యమంత్రిగారికి చెబితే బాగుంటుంది. ఈ రోజు మహిళల గురించి మాట్లాడుతూ, మా ముఖ్యమంత్రిగారు, మా ముఖ్యమంత్రిగారు అంటూ చెబుతారు. ముఖ్యమంత్రిగారు మనందరి ముఖ్యమంత్రిగారు. మహిళల మీద చర్చ జరిగేటప్పుడు ముఖ్యమంత్రిగారు సభలో లేకపోవడం వారికి మహిళల మీద వున్న గౌరవం ఏమిటో అర్థమవుతుంది. చట్టసభల్లో రిజర్వేషన్ తీసుకువస్తారో, లేదో తెలియదుగాని ఎ.ఐ.సి.సి. తరపున మహిళలకు 33 శాతం గురించి కాంగ్రెస్ పార్టీ వాళ్లు తీర్మానం చెయ్యడం జరిగింది. మన చట్టసభల్లో తీసుకువచ్చినా, రాకపోయినా కూడా 33 శాతం రిజర్వేషన్ మాత్రం మా కాంగ్రెస్ పార్టీ మహిళలకు వుంటుందని నేను సగర్వంగా తెలియజేస్తున్నాను. ఈ రోజు 33 శాతం రిజర్వేషన్ యిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ వారికి దక్కింది. ఈ రోజు మహిళలలో సర్పంచులుగా, ఎమ్.పి.పిలుగా, జడ్.పి.టి.సి.లుగా ఎంతో మంది అధికారాన్ని చేపట్టడం జరిగింది. అందులో కులాలవారీగా యస్.సి., యస్.టి.,లు ప్రతి ఒక్కరూ ప్రజాప్రతినిధులుగా నిలదొక్కుకోవడం జరిగింది. పంచాయితీ రాజ్ చట్టంలో వున్న అధికారాలన్నీ ఎంతమందికి యింప్లిమెంట్ చేసుకొనే అవకాశం కల్పించారని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నోడల్ వ్యవస్థనొకదానిని మీరు ఇంట్రడ్యూస్ చేసి వారియొక్క హక్కులను మీ చేతులలోకి తీసుకొని వారు ప్రజలకు న్యాయం చేయలేనటువంటి పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పించిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ రోజు మహిళల గౌరవం గురించి, 33 శాతం రిజర్వేషన్ గురించి మాట్లాడుతున్నారు. ఇక్కడ వున్న శాసనసభే దానికి ఒక ఉదాహరణ. ఈ రోజు మీదగ్గర వున్న శాసన సభ్యులు ఎంతమంది, మహిళా మంత్రులు ఎంతమంది అనే

విషయం మీరు చెబితే బాగుంటుంది. ఆరుగురు మహిళలను మంత్రులుగా పెట్టారు. అందులోనుంచి ముగ్గురిని తీసివేశారు. ఆ మంత్రులను తొలగించారంటే వారు అవినీతిపరులన్నా అయ్యుండాలి లేదా అసమర్ధులన్నా అయ్యుండాలి. వారిని ఎందువల్ల తీసివేశారో నాకు తెలియదు గాని ఆ ముగ్గురికి బదులు మరి ముగ్గురిని పెట్టవలసింది పోయి, మరలా ముగ్గురు మగవాళ్లను పెట్టడం చాలా సిగ్గుచేటయిన విషయం . మీ ముఖ్యమంత్రిగారికి మహిళల మీద ప్రేమే వుంటే, ఆ ముగ్గురికి బదులు ఇంకో ముగ్గురిని, ఆరుగురు మహిళా మంత్రులను రిక్రూట్ చేయమని చెప్పండని నేను ఛాలెంజ్ చేస్తున్నాను. మా గవర్నమెంట్ వున్నప్పుడు మహిళా విప్‌లను కూడా రిక్రూట్ చేసిన సందర్భాలు వున్నాయి. మీలో ఒక్కరు కూడా విప్‌లకు తగినటువంటి సమర్థత కలిగినటువంటివారు లేరా? ఒక మహిళా విప్‌ను పెట్టండి. ఈరోజు 4గురు విప్‌లు వున్నారు. కనీసం పేర్లు రాయడం రానివారు కూడా విప్‌లుగా వున్నారు. ఇక్కడ మహిళల్లో డాక్టర్లు, ప్రొఫెషనల్ చదువు చదువుకున్నవాళ్లు కూడా వున్నారు. వాళ్లల్లో ఒక్కరిని కూడా విప్‌లుగా పెట్టేటటువంటి ఉద్దేశ్యం ముఖ్యమంత్రిగారికి లేదేమో? మరి మీ మహిళలంతా కూడా ముఖ్యమంత్రిగారికి కోరితే బాగుంటుందని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా మహిళల మీద అత్యాచారాల గురించి, వాటిని నివారించే చట్టం ఒకదానిని తీసుకురావడం జరిగిందని తెలియజేస్తున్నాను. మహిళల మీద అత్యాచారాలు రోజు రోజుకూ యింకా ఎక్కువ అవుతున్నాయే గాని తక్కువ కావడం లేదు. రక్షించవలసిన రక్షకభటులే మహిళలమీద అత్యాచారాలు చేసి వాళ్లను భక్షిస్తుంటే ఇక్కడ మహిళలకు న్యాయం ఎక్కడ జరుగుతుంది. చట్టాలకు విలువ ఎక్కడ వుంది? చట్టాలను సరిగా యింప్లిమెంట్ చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద వుందని తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా ఈ అత్యాచారాలు జరిగేటప్పుడు

( అధికార పార్టీ నుండి అంతరాయం )

ఏమిటి అధ్యక్షా ఇది. వారు విమర్శించేటప్పుడు మేము లేవలేదు కదా.

శ్రీమతి హైమవతి దేవి, శోభ : అధ్యక్షా, మా పార్టీలో మహిళలకు యిచ్చే గౌరవం గురించి కోట్ చేసే అధికారం కాంగ్రెస్ పార్టీకి లేదు. ఇటువైపు ఎంతమంది మహిళలు వున్నారో , అటువైపు ఎంతమంది మహిళలు వున్నారో ఒకసారి కౌంట్ చేసుకోమనండి.

శ్రీమతి కొండా సురేఖ: అధ్యక్షా, పాపం హైమవతి గారికి సరిగా తెలియదు. 33 శాతం మెంబర్స్‌కు టిక్కెట్లు యివ్వడం జరిగింది కావాలంటే లిస్టు పంపిస్తాము. కాకపోతే వారు బలంతోటి, అధికారబలంతోటి మమ్మల్ని ఓడగొట్టడం జరిగింది. అంతేకాని మాకు టిక్కెట్లు యివ్వలేదనడం వాస్తవం కాదు. తెలియకపోతే, తెలుసుకొని మాట్లాడమని చెప్పండి.
మ. 12.20

అధ్యక్షా, ఎస్.సి, ఎస్.టి లు ఎవరైతే వున్నారో, అత్యాచారం చట్టం క్రింద ఒన్లీ ఎస్.సి, ఎస్.టి లకు బెనిఫిట్స్ ఇవ్వడం జరిగిందని ఇందులో పొందుపరచడం జరిగినా. అత్యాచారం అనేది ఏ కులానికి సంబంధించినదైన మహిళల మీద జరిగినా అది అత్యాచారం అవుతుంది. వారికి సమాజంలో ఇబ్బంది కలిగే అవకాశం వుంది. కాబట్టి, ఎస్.సి, ఎస్.టి లకే కాకుండా అన్ని కులాల మహిళలకు ఈ యొక్క బెనిఫిట్స్ రావాలని ప్రభుత్వం అందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా వర కట్న నిషేధ చట్టం క్రింద 1986 సంవత్సరంలో 43 వ సవరణ చట్టం క్రింద ఈ రోజు ఈ రెండు చట్టాలను తీసుకురావడం జరిగింది. అందులో RDO లను, సబ్ కలెక్టర్లను దానికి సంబంధించిన ఛైర్మన్‌లుగా నియమించడం జరిగింది దాంట్లో కేసులు రిజిష్టర్ చేసే అధికారం, సాక్షాలను విచారించే అధికారం, శిక్షార్హులైన నేరాలను విచారించే అధికారం, ప్రాథమిక సాక్ష్యాధారం వున్నా అరెస్టు చేసే అధికారం, అధికారం ఇరవై నాలుగు గంటల లోపల నిందితుని రిమాండ్‌కి పంపించే అధికారం, నేరానికి సంబంధించి

నేరంలోఇరికించే సాక్ష్యం ఏదైనా వున్నట్లయితే దానిని సాధించి స్వాధీనపరచుకునే అధికారం అని తెలియపరచడం అయినది. ఇప్ప టి వరకు వరకట్న కేసులలో ఎన్ని కేసులు మీరు వరకట్నం తీసుకునే కేసులని రిజిష్టర్ చేశారు, ఎంతమందిని రిమాండ్‌కి పంపించడం జరిగిందని అడుగుతున్నాను. ఈరోజు మీరు ఏదైతే కమిటీఛైర్మన్ లిస్ట్ పెట్టారో ఆ ఆర్.డి.ఓలు, సబ్ కలెక్టర్‌లను వీరి వీరి కుటుంబాలలో వరకట్నం తీసుకోకుండా వుండగలుగుతున్నారా? అటువంటి దానిని పూర్తిగా ఇంప్లిమెంట్ చేయవలసిన బాధ్యత వుంది. ఎదుటి వాళ్లు ఎంత ఇస్తున్నారో, దాని కంటే ఒక లక్ష ఇస్తే ప్రెస్టీజ్ సమాజంలో పెరిగిపోతుందని రోజురోజుకి కట్నాలు ఇంకా పెంచే పరిస్థితి వస్తుంది. ఈరోజు ఇది తరగడం లేదని తెలుసుకోవలసిన అవసరం వుంది. దీనిని సరిగ్గా ఇంప్లిమెంట్ చేయడానికి బాధ్యత వహించాలని కోరుతున్నాను. ఇప్పుడు women reservation గురించి మాట్లాడడం జరిగింది. దీంట్లో ఆల్ పార్టీ మీటింగ్ కూడా కండక్ట్ చేస్తే టి.డి.పి వాళ్లు అటెండ్ కాలేదు. ఆ 33% మీద గౌరవం వుంటే ఆ పార్టీక అటెండ్ అయ్యే వారు. ఎదుటి వారి ముందు కామెంట్ చేసే ముందు మనం ఏమి చేస్తున్నామో, ఆలోచించుకొని కామెంట్ చేస్తే బాగుంటుందని సభ ద్వారా మహిళా సోదరీమణులకు తెలియజేస్తున్నాను. ఇప్పుడు కుటుంబ కౌన్సిలింగ్ కేంద్రాలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్ని కుటుంబ కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు, మహిళల మీద అకృత్యాలు ఎందుకు జరుగుతున్నాయి అని మీ ద్వారా తెలియజేసుకుంటున్నా ను. ఈ రోజు జిల్లాలలో మహిళా పోలీసు స్టేషన్లు లేవు. గతంలో వున్నవి కూడా తొలగించడం జరిగింది. మహిళ S.I లు వుంటే వారిని డ్యూటీ సరిగ్గా చేసుకోలేనటువంటి పరిస్థితి కల్పించారు. మా వరంగల్ జిల్లాలో గతంలో మహిళా పోలీస్ స్టేషన్ వుండేది. అందులో ఒక మహిళా S.I వుండేది, ఆమె డిపార్టుమెంట్ వారి వేదనలకు గురైనది. ఈ విధంగా వుంటే మహిళా పోలీసులు ఏ విధంగా కాపాడగలరు? కాబట్టి మహిళా పోలీసు స్టేషన్లు, మహిళా కోర్టులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మహిళలు, కుటుంబ సమస్యలు కొన్ని మగవారి ముందు చెప్పుకోలేరు కాబట్టి మహిళా పోలీసు స్టేషన్లు వుంటే వారికి జరిగిన అన్యాయాలను నిర్భయంగా చెప్పుకుంటారని మనవి చేస్తున్నాను. ఈ రోజు కొన్ని గ్రామాలు వ్యభిచార గ్రామాలుగా వుంటున్నాయి. వ్యభిచార కూపంలోని రావడానికి ఎటువంటి పరిస్థితులు దోహదం అయ్యాయని వారిని అడిగారా? చాలా మంది తిండి కోసం వ్యభిచారం చేసే కుటుంబాలు వున్నాయి. మీరు ఎప్పుడైనా లిస్టవుట్ చేశారా? వారికి ఎటువంటి సహాయక చర్యలు అందించారు? ఇవన్నీ కూడా మంత్రి గారు వివరిస్తే బాగుంటుందని మీ ద్వారా కోరుతున్నాను. ఈ రోజు వివాహ రిజిస్ట్రేషన్ చట్టం గురించి చెప్పడం జరిగింది. ఇది ఒక మంచి చట్టం . గ్రామగ్రామలలో ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం వుంది. గ్రామ సెక్రటరీలు గ్రామలలో వున్నారు కాబట్టి వారికి విధిగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వవలసిన అవసరం వుంది. ఏ గ్రామంలో వివాహం జరిగినా కూడా వారి బాధ్యతగా వాటిని రిజిష్ట్రేషన్ చేయడానికి ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా బాలికా సమృద్ధి యోజన గురించి చెప్పడం జరిగింది. దీంట్లో పదవ తరగతి పాస్ అయి లేదా ఫేల్ అయిన మహిళలు గ్రామాలలో చాలా మంది వున్నారు. బాల మహిళా ప్రగతి ప్రాంగణాలు ప్రతి జిల్లాలలో వున్నాయి. ఈ రోజు ప్రభుత్వం ఆ ప్రాంగణాలను చిన్న చూపు చూస్తుంది. వాటిని సరైన నిధులు కేటాయించక పోవడం వల్ల ఎంతో మంది గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న మహిళలు ఎటువంటి ఉపాధి లేకుండా ఉండడం జరిగింది. దీనిని అభివృద్ధి పరచవలసిన అవసరం వుంది. ప్రతి గ్రామం నుంచి పదవ తరగతి పాస్ లేక ఫెయిల్ అయిన మహిళను ఆ ప్రాంగణంలోని షిఫ్ట్ చేయించి ఒకేషనల్ ట్రైనింగ్, వృత్తి విద్య ఏదైతే వారికి ఇంట్రస్ట్ వుందో తెలుసుకొని వారికి శిక్షణ ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా వారికి ప్రభు త్వం నుంచి బ్యాంకు ద్వారా ఆర్థిక సహాయం అందింది వారి యొక్క కుటుంబాన్ని పోషించుకునే అవకాశం కలిగించుకునేలా చేస్త బాగుంటుదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బాలికా సంరక్షణ చట్టం క్రింద మాట్లాడేటప్పుడు మంత్రి గారు సరైన సమాధానం ఇవ్వలేదు. ఎలక్షన్స్ పిరియడ్‌లో ప్రజలను మోసగించే పద్ధతులలో , వాగ్దానాలతో గెలవడం జరిగింది. నిరుపేద కుటుంబంలోని ఇద్దరు ఆడపిల్లలు వున్నవారిలో చిన్న ఆడపిల్ల మూడు సంవత్సరాల లోపు వుంటే ఈ పథకం వర్తిస్తుందని చెప్పడం జరిగింది. ప్రతి సంవత్సరం వీటి యొక్క గైడ్‌లైన్స్ మార్చుకుంటూ వస్తున్నారు. ఎంతో మంది ఇద్దరు పిల్లలు పుట్టగానే ఆపరేషన్ చేయించుకొని ఈ పథకం కోసం అప్లై చేసుకోవడం జరిగింది. రెండు సంవత్సరాల పాప వున్న కుటుంబంలో వారికి ఈ స్కీమ్ వర్తిస్తుందని చెప్పడం జరిగింది. రెండు సంవత్సరాల వున్న పాప కుటుంబానికి ఎందుకిస్తున్నారంటే ఇంకా ఎక్కువ మందిని ఈ స్కీమ్‌లో వర్తింపచేయడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడడం జరిగిందన్నారు.

మా సోదరుడు సురేష్ రెడ్డి గారు చెప్పినట్లు పోయినసారి కంటే ఈసారి బడ్జెట్ కేటాయింపులో కాని బెనిఫిట్స్ లిస్ట్ లో కాని తగ్గించడం జరిగిందని చెప్పారు. లాస్ట్ టైం కంటే ఇప్పుడు ఎక్కువ మందికి ఇవ్వవలసిన అవసరం వుంది. దీని మీద మంత్రి గారు సరిగ్గా స్పందిస్తే బాగుంటుందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. డ్వాక్రా గ్రూపులకు ఏ రోజు ఏర్పాటు అయిందో అందరికీ తెలుసు. కాకపోతే మేము ప్రచారంతో ఎక్కువ చేసుకున్నాము. రాజకీయ ప్రయోజనాలకు ఈ గ్రూప్స్ వినియోగించుకోలేదు. ఈ రోజు పి.వి. నరసింహారావు గారు ప్రధానమంత్రి గా వున్నప్పుడు ఈ పథకాన్ని ప్రవేపెట్టడం జరిగింది. రాజకీయ లబ్ది కోసం మహిళల వోట్ల ద్వారా అధికారంలోకి ప్రభుత్వాన్ని తెచ్చుకోవడం తెలుగు దేశం పార్టీ వాళ్లను పావులుగా వాడుకుంటుదని మనవి చేస్తున్నాను. లాస్ట్టైం గ్యాస్ కనెక్షన్సు తోటి, వారి యొక్క వోట్లను సాధించి ఎక్కడ మీటింగ్స్ అయినా కూడా లోన్స్ ఇస్తామని తెలుగుదేశం పార్టీలో మొత్తం గ్రూపు ఎంత వుంటుందో ఆ గ్రూపులకు వచ్చినటువంటి బెనిఫిట్స్ వస్తాయి గ్రామాలలో తెలుగుదేశం నాయకులందరూ కూడా ప్రచారం చేస్తూ మహిళలను పార్టీలు మారాలని చెప్పారు. ఈ మధ్యకాలంలో సెల్ ఫోన్స్ విషయంలో చెప్పం జరిగింది. గతంలో హైదరాబాదులో ఒకసారి మున్సిపల్ ఎలక్షన్స్ అయినప్పుడు టెలిఫోన్ వాళ్ళ బూత్ పెట్టారేమో, ప్రతి ఇంటికి కూడా ఫోన్ చేసి సైకిల్ గుర్తుకు వోటేయండని చెప్పడం జరిగింది. జరగబోయే ఎలక్షన్స్‌లలో మహిళల వోట్లు అందుకోవడానికి ఇది కొత్త టెక్నిక్ అని చెబుతున్నాను. అప్పుడు ముఖ్యమంత్రి గారి పేషీ నుంచి మహిళా గ్రూప్ సెల్‌ఫోన్‌కి ఫోన్ చేసి మేము సీ.ఎం పేషీ నుంచి ఫోన్ చేస్తున్నాము అనగానే ఆ మహిళ పొంగిపోయి ముఖ్యమంత్రి గారు ఫోన్ చేశారు కాబట్టి వోట్ వేయాలని అని అనుకొని వోట్లు వేయించుకునే ఆలోచన ముఖ్యమంత్రిగారికి ఏమైనా వున్నదా?
మ. 12.30

గ్యాస్ కనెక్షన్స్ ఇస్తున్నారు. గ్యాస్ ధర పెంచి, గ్యాస్ స్టౌలు అటకెక్కించారు. సర్వే ఏమయినా చేశారా? ఇచ్చిన కనెక్షన్స్ ఎన్ని? వాడుకుంటున్నవి ఎన్ని? ఎంత మంది అమ్ముకున్నారు? ఎంత మంది అటకెక్కించారు? ఈ విషయాలన్నీ వెరిఫై చేస్తే బాగుంటుంది. పథకాలు వద్దని చెప్పడం లేదు. ఉపయోగించే పథకాలు ప్రవేశ పెట్టండి. రాజకీయ జోక్యం లేకుండా, అమలు జరిగేలా చర్య తీసుకోండి. డ్వాక్రా మహిళలు చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. కుటుంబ సభ్యులకు రుణం ఉంటే, బ్యాంకు వారు రుణాలు ఇవ్వని పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితిలో ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్య తీసుకోవాలి. కేవలం లోన్స్ ఇవ్వడం వరకే పరిమితం కాకుండా, వారు ఉత్పత్తి చేసిన వస్తువులకు మార్కెటింగ్ ఫెసిలిటీ కల్పించాలి. అమ్మకం పన్ను రాయితీని కల్పించండి. మార్కెట్ యార్డ్స్‌లో కొంత స్థలం వీరికి ఇవ్వండి. మండల హెడ్‌క్వార్టర్స్‌లో డ్వాక్రా మహిళలకు కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చెయ్యండి. ఇటువంటి కార్యక్రమాలు అమలు చెయ్యాలని కోరుతున్నాను. 5 శాతం గ్రాంట్ ఉంటుంది కనుక మ్యాచింగ్ గ్రాంట్ పెట్టి, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చెయ్యాలని కోరుతున్నాను. మండల ఆఫీసులకు డ్వాక్రా మహిళలు వచ్చినప్పుడు, మహిళలు చెట్ల కింద కూర్చోవలసి వస్తోంది కనుక కమ్యూనిటీ హాలు ఏర్పాటు చెయ్యాలి. కరవు పరిస్థితి వల్ల ఆకలి చావులు చస్తున్నారు కనుక ముఖ్యంగా మహిళలకు,పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఇవ్వాలి. బోగస్ కార్డ్స్ పేరుతో 40 వేల కార్డులు ఎత్తి వేశారు. అంత మంది కుటుంబాలకు బియ్యం అందని పరిస్థితి ఉంది.

ఛైర్మన్ః ముగించండి.

శ్రీమతి కొండా సురేఖః ఎన్ని చర్యలు చేపట్టినా దినదినం స్త్రీల మీద వేధింపు కేసులు, అత్యాచారాలు, అపహరణ కేసులు పెరుగుతున్నాయి. గవర్నమెంట్ వెంటనే స్పందించి, ఇక ముందు అటువంటివి జరగకుండా చర్యలు తీసుకునే అవసరం ఉంది. ఎంతో మంది సభ్యులు మాట్లాడినా అన్నిటి గురించీ చెప్పారు కానీ మహిళలు పోరాడి తెచ్చిన మద్యపాన నిషేధం గురించి మాట్లాడలేదు. నిషేధాన్ని ఎత్తివెయ్యడం వల్ల ఎన్నో కుటుంబాల వారు బజారున పడుతున్నారు. ఇటువంటి కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని మద్యపాన నిషేధాన్ని అమలు చెయ్యవలసిన అవసరం ఉంది. ఈ రోజున కాంగ్రెస్ పార్టీని తెలుగుదేశం పార్టీ వారు విమర్శిస్తున్నారు. మా కాంగ్రెస్ పార్టీలో మహిళలకు గౌరవం, విలువ ఉంది. మాకు గల బెనిఫిట్స్ మాకున్నాయి. ఒకసారి ఆలోచిస్తే,

తెలుగుదేశం పార్టీలో మహిళలకు అటువంటి బెనిఫిట్స్ లేనట్లుగా కనిపిస్తోంది. వాటిని సాధించుకోడానికి ముందు వారు పోరాటం చేస్తే, బయట మహిళల విషయం ఆలోచించవచ్చు. కనుక మహిళా శాసన సభ్యులు వాటిని సాధించి , బయట కూడా మహిళలకు పనులు చెయ్యాలని సభ దృష్టికి తెస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. పుష్పలీల(ఇబ్రహీంపట్నం): అధ్యక్షా, మహిళా సాధికారత మీద మాట్లాడే అవకాశం నాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ రోజు మహిళల పండుగను జరుపుకుంటున్నాము. అయితే మహిళగా పుట్టడం అనేది భారతదేశంలో ఒక వరంగా భావిస్తున్నాను. అన్ని రంగాలలోమహిళలు ముందుకు రావాలని ఈ దేశంలో, ఇప్పుడు గల పరిస్థితులలో అందరం కూడా ఆలోచిస్తున్నాము. 33 శాతం రిజర్వేషన్ గురించి మాట్లాడుతుంటే, నేను అన్నాను– 50 శాతం వరకూ కావాలి, మేము సగం ఉన్నాము అని అన్నాను. కొందరు మగవారు జనరల్‌గా బాధపడుతున్నారు. రిజర్వేషన్ వచ్చింది కనుక మా సీట్లు పోతున్నాయి, మహిళగా పుట్టి ఉంటే బాగుండేదనే దీనావస్థలో బాధపడుతున్నారు. ఏదేమయినా, 33 శాతం రిజర్వేషన్ మాకు వరం లాంటిది. గత ప్రభుత్వం నిరక్ష్యం చేసి మహిళలను వంటింది కుందేళ్లుగా చేసి, వంటింటికే పరిమితం చేసిన సందర్భంలోఈ నాడు మాలో రాజకీయం చైతన్యం తెచ్చి, అసమానతలు పోగొట్టే విధంగా, ఆడవారికి సమాన అవకాశాలు కల్పించి, ఈ స్థాయికి తెచ్చిన ప్రభుత్వం మా ప్రభుత్వం. గతంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి. దానికి సమాధానంగా మహిళలు ఒక శక్తిగా ఏర్పాటు కావడానికి డ్వాక్రా, మహిళా సంఘాలకు సంబంధించి ప్రతి చోట పనులకు సంబంధించి మహిళలకు ప్రాధాన్యతనిస్తూ, ప్రతి కమిటీలో అవకాశం ఇస్తున్నారు. గత ప్రభుత్వానికి పట్టలేదు. ఇంతకు ముందు కాంగ్రెస్ టైంలో బడ్జెట్ ఏ విధంగా ఉంది, ఇప్పుడు ఎట్లా ఉందనేది చూస్తే, 8 రెట్లు బడ్జెట్ పెరిగింది. ఈ విధంగా కంపేర్ చేస్తే, మహిళల మీద వారికెంత ప్రేమ ఉందో, ఈ ప్రభుత్వానికెంత ప్రేమ ఉందో అర్థం అవుతుంది. లిటరసీ రేటు 32.75 శాతం 1991లో ఉంటే ఇప్పుడు 51 శాతానికి లిటరసీ రేటు పెరిగింది. బడ్జెట్‌లో కూడా న్యూట్రిషన్‌కు సంబంధించి, మహిళలకు, పిల్లలకు డబ్బు కేటాయించడం జరిగింది. రు. 80 లక్షల వరకూ కేటాయించారు. అంతే కాకుండా, అట్రాసిటీస్ జరిగితే గతంలో రు. 10 లక్షలు ఇస్తే, ఈ సారి రు. 50 లక్షలు పెట్టారు. అంగన్‌వాడీకి సంబంధించి ప్రతి కేంద్రంలోను మహిళలకు ప్రాధాన్యతినిస్తూ, గ్రామాలలో పేద కుటుంబాల వారికి అంగన్‌వాడీ కేంద్రాలను ఒక వరంగా పెట్టారు. దత్తత తీసుకునే వారికి వారు మహిళా సంఘాల ద్వారా అవకాశం కల్పిస్తున్నారు. గిరిజనులలో అమ్మాయిలను అమ్ముకుంటున్నారని వస్తే, ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ మంజూరు చేసి, ముఖ్యమంత్రిగారు వారిని ఆదుకున్నారు. ఆడపిల్లలు పుడితే వ్యత్యాసం చూపరాదని చెప్పి, వారికి డిపాజిట్ చెయ్యడమే కాకుండా, గర్భిణీ స్త్రీలకు ఆదుకునే విధంగా , మహిళలలో చైతన్యం పెరిగే విధంగా చర్యలు చేపట్టారు. గతంలో ఈ రకమైన విధానాలు లేవు. వ్యభిచారం పొట్టకూటి కోసం చేస్తున్నారని ఒక మహిళ అనడం నాకు చాలా బాధ కలిగింది. పొట్ట కోసం చేస్తున్నారని అన్నారు. వారికి సంబంధించి ఏం కార్యక్రమాలు చేస్తున్నారని అడిగారు. దీనిపై ప్రభుత్వం స్పందించిన తీరు చాలా బాగుంది. అవకాశాలు పెంపొందించడమే కాకుండా వారికి పునరావాసం కల్పిస్తున్నారు. వారికి షార్ట్ స్టే హోమ్స్ పెట్టడం, ఎకనమిక్ అసిస్టెన్స్, వారి పిల్లలను రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చేర్చడం, ఆ పాత విధానానికి పోకుండా, వారికి అవమానం జరగకుండా ఉండే విధంగా, భవిష్యత్తులో వారి పిల్లలు బాధ పడకుండా, ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో,ప్రభుత్వం ఖచ్చితమైన ఆదేశాలు ఇస్తూ, మంచి కార్యక్రమాలు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. గతంలో కూడా చట్టాలు చాలా ఉన్నాయి. అయితే చట్టాలు ఎవరు పెట్టారని కాదు. దానిని ఇంప్లిమెంట్ చేసేది ఎవరనేది మరచపోవద్దు. ఇంప్లిమెంట్ చేసేది మా ప్రభుత్వమే.

మ.12.40

ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాతనే ఈ రోజు మహిళలు అందరూ బయటకు రాగలుతున్నారు. మాట్లాడగలుగుతున్నారు. మహిళలు అందరూ ఆదర్శంగా బయటకు రావాలని అన్న గారు పార్టీ పెట్టినప్పుడు రాజకీయంగా సమాన హక్కులు రావాలని, ఆస్తిలో సమాన హక్కులు కావాలని మా పార్టీ వారు గుర్తించి బయటకు తీసుకు వచ్చి రాజకీయంగా ముందుకు రావడానికి ఆనాడు ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు చేస్తే ఈ రోజు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

నాయుడు గారు మాకు ఆర్థికంగానే కాక, రాజకీయంగా ముందుకు తీసుకు వెళ్లాలని వారికి దోహద పడే విధంగా అన్ని రంగాలలో మహిళలకు సహాయ సహకారాలు అందచేస్తున్నారు. మేము వారికి కృతజ్ఞులుగా ఉన్నాము. శాసన సభ్యురాలు మాట్లాడుతూ అప్రస్తుతమైన మాటలు మాట్లాడారు. దానికి మేము మాజీలం కాబట్టి ఇక్కడ మాట్లాడవలసిన అవసరం కూడా ఉంది. మంత్రి పదవులు ఇచ్చినట్లే ఇచ్చి ముఖ్యమంత్రి గారు తీసి వేశారని అన్నారు. మేము అసమర్థులము అనో, చేతకాని వారము అనో అనుకుంటే పొరపాటు. అసమర్థత మహిళల సొత్తు కాదు. మహిళ ఏవరికీ తక్కువ కాదు అని నిరూపించిన కల్పనా చావ్లాను చూడండి. మగవారితో సమానంగా అంతరిక్షంలోకి వెళ్లింది. తన ప్రాణాలనే కోల్పోయింది.

అలాగే ఈ రోజు కూడా మేము అసమర్థత వల్లనో, అసమానతల వల్లనో మంత్రి పదవులు కోల్పోలేదు. ముఖ్యమంత్రి గారు ఏదో అవకాశం కోసం వాడుకున్నారని సురేఖ గారు అన్నారు. అలాంటి అవకాశం మళ్లీ వస్తే మాకే వస్తుంది కాని వారికి మాత్రం రాదు. వారు పదవులలోకి రాలేరు. వారికి పదవులు రావు. మా ముఖ్యమంత్రి గారు మా పార్టీ సౌలభ్యం కోసం ఏ నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాము తప్ప ఎప్పుడూ కూడా మా నాయకుడిని మేము ప్రశ్నించలేదు. ప్రశ్నించే స్థితిలో లేము. అది మా పార్టీలో ఉన్న క్రమశిక్షణ అని సురేఖ గారు గమనించాలి. అంతే కాకుండా ఈ రోజు తాను మాట్లాడేంతవరకే సభలో ఉన్నారు. ఆ తరువాత సభలో లేరు. వారి సభ్యత అంతే. మహిళల గురించి మాట్లాడుతూ చాలా చెప్పారు. మహిళలకు 33 శాతం మా పార్టీ పరంగా ఇచ్చారు కాని మీ పార్టీ వారే ఓడగొట్టారని చెప్పారు. మేము ఓడగొట్టడంలో ఏముంది? మొహం బాగాలేకపోతే అద్దం బాగాలేదు అన్నట్లుగా ఉంది.

అయితే మంచినీటి గురించి కొన్ని స్కీముల గురించి చెప్పారు. గతంలో కూడా డ్వాక్రా గురించి, ఇతర స్కీముల గురించి మా కాంగ్రెస్ హయాములో పెట్టారు అన్నారు. ఉర్దూలో ఒక సామెత ఉంది. '' అచ్చా కరేతో మై కరా – బూరే కరేతో బూఢా కరా'' అని మంచి చేస్తే నేను చేశాను. చెడు చేస్తే ముసలోడు చేశాడు అని ముసలోడి మీదికి నెట్టినట్లు ఉంది. మీరు ఎలాగూ ఏదీ చేయలేదు. ఏ రకమైన చిత్తశుద్ధి కూడా మీకు ఈ రోజు లేదు. మీ సంఖ్య చూడండి. మా సంఖ్య చూడండి. దానిని బట్టి మీకే అర్థం అవుతుంది. వారు మహిళల పట్ల ఏ రకంగా స్పందించారు అన్నది. ఈ రోజు అన్ని కమిటీలలో కాని దేనిలో కాని పార్టిసిపేషన్ ఉండి మహిళలకు మేము ఆదర్శప్రాయంగా ఉంటూ నడుం కట్టుకుని పని చేస్తున్నాము. మహిళల గురించి చట్టాలు ఇదివరకు వచ్చినప్పటికీ ఏ ప్రభుత్వమూ చేయని విధంగా ఒక మంచి చట్టం మా ప్రభుత్వం చేసింది. మేరేజ్ రిజిస్ట్రేషన్ యాక్ట్ ఇదే సభలో మేము చేయడం జరిగింది. మీకు నిజంగా మహిళల మీద ప్రేమ ఉంటే బాల్య వివాహాల దగ్గర నుంచి మీ హయాములో ఏదైనా కాని వివాహాలు రిజిస్ట్రేషన్ చేసినవి ఉన్నాయా? మీరే గమనించుకోండి. ఎందుకంటే సురేఖ గారు ఇంకో మాట మాట్లాడారు. ఇంత మంది మహిళలు ఉన్నారు. సమర్థవంతులు అయిన మహిళలు మీలో లేరా? విప్‌లుగా రావడానికి మీలో యోగ్యులు లేరా అన్నారు. అధ్యక్షా, మేము మహిళలకు ప్రథమ స్థానం కల్పిస్తున్నాము. దానికి ఉదాహరణ – స్పీకర్‌గా ఇక్కడ మహిళే ఉన్నారు. ప్రథమంగా మహిళ అయిన సతీనాయర్ గారిని ఛీఫ్ సెక్రటరీగా మేమే పెట్టాము. ఇంతవరకు గతంలో ఏ గవర్నమెంట్ పెట్టలేదు. ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. మహిళలకు ఆదర్శంగా ఉన్న రాష్ట్రం ఒక్క ఆంధ్ర ప్రదేశే. అదీ మా ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో చేపడుతున్నాము అన్నది మర్చిపోవద్దు. బాలికా సరంక్షణ యోజన, వుమన్ ఇన్‌స్టిట్యూషన్స్ కాని అనేక రకాల కార్యక్రమాలు చేపట్టి నప్పుడు డ్వాక్రా మహిళల గురించి మాట్లాడడం జరిగింది. డ్వాక్రా మహిళల గురించి మాట్లాడడమే కాకుండా ఇదే హౌస్‌లో మొన్న కూడా ఒక సీనియర్ సభ్యుడు చాలా అవమానకరంగా వ్యాఖ్యలు చేయడం జరిగింది. దానిని విత్‌డ్రా చేసుకోమన్నా చేసుకోలేని పరిస్థితులలో ఉన్నారు. దీనిని బట్టి మహిళల మీద ఎంత ఆపేక్ష ఉందో, ఏ రకమైన మంచితనం చూపించుకున్నారో, పెద్దతనం చూపించుకున్నారో, మహిళల మీద ఎంత గౌరవం ఉన్నదో నిరూపించుకున్నారు. విత్‌డ్రా చేసుకోమన్నా చేసుకోకుండా మొత్తం డ్వాక్రా మహిళల గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తూ వారి ఆర్థిక పరిస్థితిని గురించి ఎద్దేవా చేసే లెవల్‌లో మాట్లాడారు. అంతే కాకుండా వారికి సంబంధించిన సెల్ ఫోన్ల గురించి మాట్లాడారు. నేను అడుగుతున్నాను. మంచి పని చేసినా వీరికిఎందుకు కడుపు ఉడికిపోతుందో తెలియదు. వారు ఎక్కడ బాగుపడతారో, మాకు ఎక్కడ పునాదులు కదిలిపోతాయో అని వారికి భయం

పట్టుకుంది. సెల్ ఫోన్స్ మహిళలు మాట్లాడకూడదా? వారు సెల్ ఫోన్స్ ఉపయోగించకూడదా? అభివృద్ధి చెందిన దేశాలకు వెళ్లి వారిని చూసి రమ్మనండి. అక్కడ ఆడవారు ఏ రకంగా ముందుకు వెళుతున్నారో, ఏ రకంగా అభివృద్ధి పథంలోకి వెళుతున్నారో అర్థం అవుతుంది. ఒకసారి చైనాకి వెళ్లి చూసి రమ్మనండి. వారు కూడా మాతోబాటు వచ్చారు. అన్ని రకాలుగా వారు సాధికారత సాధించారు. వారు సెల్‌ఫోన్లు ఉపయోగించడమే కాకుండా ఈ రోజు ఇంటర్నేషనల్ లెవల్లో వారు గుర్తింపు పొందారు. ఆ పద్ధతిలో మనం కూడా ఎదగాలనే మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు డ్వాక్రా గ్రూపులకు సెల్ ఫోన్స్ ఇస్తే దానిని కూడా ఓట్ల కోసం పెట్టారని, ఓట్లు అడుక్కోవడానికి చేశారని ప్రేలాపన చేశారు. ఏది ఏమైనా మాకు ఆ అవసరం లేదు. మా కోసం ఏదైనా చేయగలరు అన్న నమ్మకం, విశ్వాసం ఉంది అంటే అది మా పైనే ఉంది. ఈ ఒక్క ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రి గారి పైన ఉందని తెలియజేస్తున్నాను. మీరు ఎంత ఉచిత సలహాలు చెప్పినా ఉచిత కరెంటు గురించి మాట్లాడినా ఏది చేసినా వీరి నోటి నుంచి ఫ్రీ అనే వస్తుంది. గతంలో వారు కూడా మాట్లాడినప్పుడు ఆలోచన లేకుండా ఏ రకమైన నిర్ణయం లేకుండా ముందుకు పోయేవారు. అందుకనే ఆ స్థానంలో ఉన్నారు. మేము అంతా పట్టుదలతో ముందుకు వెళుతున్నాము. హౌస్‌లో ఉన్నాం అని కూడా చూడకుండా వారిని కించపరచే విధంగా పదజాలం వాడుతున్నారు. దానిని పూర్తిగా ఖండిస్తున్నాము. మహిళా సాధికారత మీద మంత్రివర్యులు ఆన్సర్ చెబుతారు. ఏ ఏ డిపార్టుమెంట్స్ ఏ ఏ రకంగా చేశారు అన్నది. 5 శాతం ఉండే జడ్. పి నిధులు ఇప్పుడు 15 శాతానికి పెంచారు. ప్రతి డిపార్టుమెంటు ఆ విధంగానే ఖర్చు పెట్టాలని ఆదేశాలు ఇచ్చారు. పురుషుడు చదువుకుంటే ఆ ఇంటికి ఎలాంటి ఉపయోగం ఉండదు. అదే ఒక మహిళ చదువుకుంటే ఆ ఇంటిల్లపాదికీ మంచి వెలుగును ఇస్తుంది అనే మంచి లక్ష్యంతో ఈ రోజు మహిళల చదువుపైన ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టడమే కాకుండా ఎన్నో కార్యక్రమాలు కుటుంబ నియంత్రణ దగ్గర నుంచి ఎంకరేజ్ చేస్తు వారిని ముందుకు తీసుకు వెళుతున్న తరుణంలో వారు బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారు. అలాంటి కార్యక్రమాలలో ఏ రోజునా పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల ఇంకా మనం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాము. అంతే కాకుండా ప్రతిదానిలో పీపుల్స్ పార్టిసిపేషన్ ఉండాలని పారదర్శకత ఉండాలన్నది మా ప్రభుత్వం యొక్క విధానం. దీనిని గుర్తు పెట్టుకుని ప్రతి మహిళా కూడా ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి కార్యక్రమం లో భాగస్వామ్యం ఉండి ఈ రోజు అభివృద్ధి పథంలోకి వెళుతోంది.

అట్రాసిటీస్‌కు సంబంధించినంత వరకు ఎన్ని కేసులు ఉన్నాయి, ఏమిటి అన్నారు. కనీసం అవి జరిగినప్పుడు వాటిని నివారించడానికి మీరు ఎంతవరకు బాధ్యత వహించారు? మీరు ఏ రకమైన సలహాలు, సూచనలు ఇచ్చారు అన్నది గమనించాలి. సురేఖ గారు మాట్లాడుతూ మహిళా బిల్లుకు సంబంధించి మాట్లాడినప్పుడు మీ పార్టీ వారు రాలేదు అన్నారు. అసలు మీరెవరూ లేరని అన్నారు. కేంద్రంలో కూడా మీరే ఉన్నారు. రాష్ట్రంలో కూడా మీరే ఉన్నారు. ఆ రకంగా ఉన్నప్పుడు మహిళా బిల్లును చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు. ఇక్కడున్న మహిళలం ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా విన్నవించాము. వారు ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి వారి ప్రెజెంట్ అవసరం. మేము అధికారంలో ఉన్నాము. మా ప్రెజెంట్ లేకపోయినా మేము ఏదైనా చేయగలము, మేము చేస్తాము కూడా. మా పిరియడ్‌లోనే తప్పకుండా మహిళా బిల్లును సాధించి తీరుతాము. మా ముఖ్యమంత్రి గారికే ఆ క్రెడిట్ వస్తుంది. దానిలో ఏ మాత్రం సందేహం లేదని సభా ముఖంగా వారికి మనవి చేస్తున్నాను. వెంటనే ఆ బిల్లును ప్రవేశ పెట్టించి, మంజూరు చేయించాలని మహిళా సంఘాల తరఫున, మహిళలందరి తరఫున, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం త రఫున అందరి తరఫున ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా మనవి చేసుకుంటున్నాను. అతి త్వరలోనే దానిని ప్రవేశ పెట్టి ప్రధాన మంత్రి గారితో మాట్లాడి త్వరలోనే వచ్చేట్లు చేసి మహిళలకు చట్ట సభలలో సమాన గౌరవాన్ని, హోదాను కలిగించే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. గ్యాస్ కనెక్షన్స్ ఇస్తే ఎంతోమంది అమ్ముకున్నారు. ఎంతోమంది వాడడం లేదు అని ఎకసెక్కంగా మాట్లాడారు. కనీసం వారికి ఆ ఆలోచన రాలేదు. వారు ఎమ్. టి బ్రెయిన్‌తో ఉన్నారు. వారి పాలకులకు ఆ ఆలోచన లేదు. ఎమ్.టి బ్రెయిన్ డెవిల్స్ ప్లేస్ అంటారు. అలాంటి ప్లేస్‌లో ఆ రకమైన ఆలోచనా విధానం ఉండదు. మేము కొత్త కొత్త ఆలోచనతో మహిళలను ఆదుకోవాలని, అడవులను కాపాడాలని, ఏ స్త్రీ కూడా వంట చేసుకుంటూ బాధ పడకూడదనే ఉద్దేశ్యంతో గ్యాస్ కనెక్షన్స్ ఇప్పిస్తే దానిని కూడా రాజకీయం చేస్తున్నారు. మీ గ్రూపు వారికే పదవులు ఇచ్చుకుంటున్నారు మీ మహిళలకే ఇచ్చుకుంటున్నారు

అంటున్నారు. 50 శాతం అధికారాలు మహిళలకే ఉండేలాగ చర్యలు తీసుకోవడానికి ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వము ముందు ఉంటారు. ఎప్పటికైనా సాధించి తీరతారు. మహిళా సాధికారత అన్న దానికి పూర్తి డెఫినిషన్ అందించగలిగేది మా ఒక్క ప్రభుత్వమే అని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు వుమెన్ మహిళా సంఘాలు కాని, మహిళా శాసన సభ్యులందరి మనోభావాలు కూడా దెబ్బ తినకుండా అందరికీ ఆర్థిక పరిపుష్టి సాధించడానికి నిదర్శనం ఈరోజు బడ్జెటులో చేసిన కేటాయింపులే ఉదాహరణ. దానికి ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి మేము ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.
మ.12.50

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మహిళా సాధికారతపై యిచ్చిన నోట్ 19 పేజీలు వుంది. ఈ 19 పేజీల నోట్‌ను చూస్తే గ్రౌండ్ రియాలిటీకి సంబంధించి, మహిళలు పడుతున్న బాధలకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమీ కనబడడం లేదు. ఒక విషయం గమనించవలసిందిగా సోదరీమణులను కోరుతున్నాను. మహిళలు ఈనాడు ప్రధానంగా మంచినీటి సమస్యతో బాధపడుతున్నారు. కుళాయిల దగ్గర 90 శాతం మంది మహిళలే వుంటున్నారు. రోజుల తరబడి మంచినీరు రాని పరిస్థితుల్లో వారు యిబ్బందులపాలవుతున్నారు. జనాభాలో సగం మంది మహిళలు కాగా, వలసలు పోయే వారిలో కూడా సగానికి పైగా మహిళలు వున్నారు. వారంతా అనారోగ్యానికి గురియగుచున్నారు. ఎవరు ఏమి చేశారనేది ప్రశ్న కాదు. ఇప్పుడు మహిళలు ఎదుర్కొంటున్న యిబ్బందులను ఎలా తీర్చాలనేది ప్రశ్న. మహిళల సాధికారతకు సంబంధించి చర్చించి, నిర్ణయాలు, సూచనలు చేయవలసిన బాధ్యత మనందరిపై వుంది. బురద చల్లడం, బురద కడుక్కోవడం కాదు. నేను ప్రత్యేకించి తమ ద్వారా మనవి చేస్తున్నాను. హైదరాబాదుకు సంబంధించి 40 వేల రేషన్ కార్డులను ఊడబీకడం జరిగింది. ఇది నేను చెప్పడం కాదు, సర్వేలో తేలిన అంశం . రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల కొత్త కార్డుల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. ఇంట్లో ఏవి లేకపోయినా ముందుగా బాధపడేది మహిళలే. వీటిని గమనించవలసిందిగా కోరుతున్నాను. యస్‌సి, యస్‌టి, బిసి, మహిళల పరిస్థితి అతి దారుణంగా వుంది. వారు అనేక యిబ్బందులకు గురియగుచున్నారు. హైదరాబాదు నగరాన్నో, కొద్దిపాటి నగరాలనో చూసి మాట్లాడడం కాదు. మనది గ్రామీణ వ్యవస్థ. మహిళలు ఎక్కువగా గ్రామాలలో కేంద్రీకృతమై వున్నారు. వారికి సంబంధించి ఏమి చేస్తున్నారు? వారి యిబ్బందులు ఏమిటనేది ఆలోచించవలసిన అవసరం వుంది. సివిల్ సప్లయ్స్ గోడౌన్స్‌లో పది సంవత్సరాలుగా ఆరు కోట్ల టన్నుల బియ్యం మూలుగుతూ వుంటే , తమకు బియ్యం కావాలని చెప్పడం కోసం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు ఒక కార్యక్రమం ద్వారా సింబాలిక్‌గా '' మేము ఆకలితో అలమటిస్తున్నాము. మాకు బియ్యం పంచండి'' అంటే, విపరీతంగా దెబ్బలు కొట్టారు. బూట్ కాళ్లతో తన్నారు. అంగన్ వాడీ మహిళలు వేరే కార్యక్రమం నుండి తిరిగి వస్తూ వుంటే, వారిని దొరికించుకొని నిన్న, మొన్న, మోర్ దేన్ 24 అవర్స్ గోడౌన్స్‌లో కూర్చోబెట్టారు. వారు సింబాలిక్‌గా చేశారు. వారేమన్నా డెకాయిట్సా? మహిళలపై కేసులు పెట్టారు. ఇండ్లపై దాడులు చేశారు. పాలుత్రాగే బిడ్డలు వున్న తల్లులని కూడా చూడకుండా, మానవత్వం లేకుండా ప్రవర్తించారు. సోదరీమణులు, శాసనసభ్యులు ఈ విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను.

ఆరోగ్యం చాలా ప్రధానమైన సమస్య. 49.5 శాతం మంది మహిళలు ఆహార లోపంవల్ల యిబ్బందులకు గురి అవుతున్న పరిస్థితి వుంది. అంతే కాకుండా శిశువుల్లో 32.4 శాతం మంది పోషకాహారలోపంతో బాధపడుతూ వుండగా 14.9 శాతం మంది గ్రోత్ లేక బాధపడుతున్నారు. ఈమధ్య కాలంలో మెటర్నిటీ హాస్పిటల్స్ వారు నిర్వహించిన సర్వేలో 30 మంది మహిళలు జన్మనిచ్చిన పిల్లలను పరిశీలించినప్పుడు , అందులో 95 శాతం మంది పిల్లలు ఆహార లోపంవల్ల ఎనిమిక్‌గా వున్నట్లుగా తేలింది. ఇది ఆలోచించవలసిన విషయమా, కాదా? ఇంత తీవ్ర యిబ్బందులున్నప్పుడు ఎట్లా ఎదుర్కోవాలనేది, ఎట్లా అధిగమించాలనేది చూడాలి. మనమందరం ఈ సమస్యను గురించి ఆలోచించాలి. యంయన్‌జే క్యాన్సర్ హాస్పి టల్‌లో సోదరీమణుల బాధ వర్ణనాతీతం . వైద్యం కరువైంది. ఇవన్నీ ఆలోచించకుండా '' మీరు చేయలేదు, మేము చేశాము'' అని మాట్లాడుతున్నారు. యంయన్‌జే హాస్పిటల్ ఎప్పుడో ఏర్పాటు చేసిన హాస్పిటల్. అక్కడ ఎందుకు సౌకర్యాలు పెరగలేదు? అది మహిళలకు సంబంధించిన హాస్పిటల్ కదా. గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్స్‌లో సౌకర్యాలు ఎందుకు పెరగడం లేదు? వారెవరో చేయలేదు,

మీరు చేశారు. సరే, నేను కాదనడం లేదు. కానీ వీటిని మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఇక అత్యాచారాల సంగతి చెప్పడానికే వీలులేదు. హోం శాఖా మంత్రిగారు సభలో లేరు. ఆయనే ఒప్పుకున్నారు వీటికి సంబంధించి 2400 కేసులు పెండింగ్‌లో వున్నట్లుగా . ఈమధ్య కాలంలో టైమ్స్ ఆఫ్ ఇండియా సర్వేలో చాలా అంశాలు బయటపడ్డాయి. అన్ని రకాల అత్యాచారాలు, వరకట్న చావులు, ఆత్మహత్యలు అన్నీకలిపి 2000 సంవత్సరంలో 13,061 , 2001 సంవత్సరంలో 13,492, 2002 సంవత్సరంలో 15,617 జరిగినట్లు ఆ పత్రిక సర్వేలో తేలింది. రోజు రోజుకు మహిళలపై జరుగుతున్న వివిధరకాల అత్యాచారాలు పెరుగుతూ వుంటే , మనం తీసుకున్న చర్యల వల్ల ప్రయోజనం కలిగిందా లేక అపకారం జరిగిందా అనేది పరిశీలించవలసిన బాధ్యత బైటవున్న ఇంటలెక్చువల్స్ మీద, మహిళా మేధావుల పైన, మహిళల పైన వుంది. దీనికి బాధ్యులెవరు? నువ్వు చేశావా? నేను చేశానా అంటూ పంచాయతీ వద్దు. మహిళా ప్రొటెక్షన్ సెల్ ఒకటి హైదారాబాదులో వుంది. మైక్రోస్కోప్ పెట్టి చూసినా అది మహిళలకు దొరకదు. ఎందుకు అధ్యక్షా అది? దానివల్ల ఏమి ప్రయోజనం కలుగుతుంది? మహిళలకు రకణ యివ్వడంలో ఆ సెల్ ఏమి చేస్తోంది? మహిళలకు యిందువల్ల లాభం కలిగే విధంగా చూడాలి. నా అక్కలు బాగా ఆందోళన చెందుతున్నారు. పెరిగిన మద్యపానానికి బలి అవుతున్నది మహిళలు కాదా? ఎందుకు యిలా జరుగుతోంది? సంపూర్ణంగానో లేదా సగంపూర్ణంగానో మద్య నిషేధం వున్న కొద్ది కాలాన్ని గమనించండి. అప్పటికి యిప్పటికి పరిశీలిస్తే నేరాల సంఖ్య పెరిగిందో, తగ్గిందో చూడండి. ఆ కాలంలో నేరాల సంఖ్య తగ్గింది. మద్య నిషేధం ఎత్తివేసిన తరువాత రు. 1000 కోట్ల నుండి రు. 3000 కోట్లకు ఆదాయం పెరిగినట్లుగా ఆర్థికశాఖ మంత్రిగారు చెప్పారు. వారు ప్రజల చేత త్రాగించారు. తప్పు ఏముంది? వాడు త్రాగి వచ్చి ఆయమ్మను తంతున్నాడు. అది తప్పు కాదా? ఇంత అవమానమా? ఈ విషయం కూడా గమనించవలసిన అవసరంవుంది. మద్య నిషేధం ఎత్తివేసేనాడు ప్రభుత్వం ప్రత్యేకించి ఒక ప్రకటన చేసింది. ఏమిటది? మహిళల విద్య కోసం మద్య నిషేధం వల్ల వచ్చే ఆదాయం పెడతామని అన్నారు. మహిళల డిగ్రీ కాలేజెస్ కోసం, మహిళల విద్య కోసం ఎంత ఖర్చు చేశారనేది ఈ నోట్‌లో చెప్పారు. డిగ్రీ చదివే ఆడపిల్లలు మహిళలు కాదా? మీ మాట మీద మీరు నిలబడరు? మీరు చెప్పిన మాట మీద మీరు నిలబడని పరిస్థితి వుంది. ప్రభుత్వంలో వున్నవారు, లేని వారు అందరం కలిసి ప్రభుత్వాన్ని నిలదీయవలసిన అవసరం వుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో సంవత్సరానికి 180రోజులు మాత్రమే అటూ యిటూగా పని దినాలు వున్నట్లుగా మన దగ్గర లెక్కలు వున్నాయి. ఇది పది సంవత్సరాల క్రితం సంగతి. పని దొరుకుతే వారు మెరుగుపడతారు. పని దొరికేందుకు మనం చేసే ప్రయత్నం ఏమిటి? మనం ఏమీ ప్రయత్నం చేయలేదు. సోదరీమణులు కొంతమంది స్టేట్‌మెంట్‌ను తారీఫ్ చేస్తూ, కొంతమంది విమర్శిస్తూ మాట్లాడారు. స్టేట్‌మెంట్‌లో చాలావరకు యాంబిగ్యువస్ విషయాలున్నాయి. అస్పష్టమైన విషయాలు వున్నాయి. నాకు ఒక విషయం అర్థం కావడం లేదు. ఒక అమ్మ చెబుతుంది మహిళా రిజర్వేషన్‌ను 33.1/3 శాతం పెంచినట్లుగా . అంత శాతం మంది ఉద్యోగాల్లో నిండిపోయారా? నేను కాదనడం లేదు. చేయడం లేదని నేనెందుకు అంటాను? మహిళలను గుర్రాలతో తొక్కించారు. ఏకాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఈవిధంగా చేయలేదు. కేంద్రం యిచ్చిన డబ్బు మీరు ఎందుకు వెచ్చించరు? మీకు వచ్చిన నష్టం ఏమిటి? మెటర్నిటీ సెలవులను గురించి పెద్దగా వ్రాశారు. ఎయిడెడ్ స్కూల్స్ లోని మహిళా టీచర్స్ విషయం చూడండి. గవర్నమెంట్ స్కూల్స్‌లోని మహిళా టీచర్స్ విషయం చూడండి. జన్మనిచ్చిన ఏ అమ్మ అయినా అమ్మే. గవర్నమెంట్ స్కూల్స్‌లో పని చేసే అమ్మకు మూడు నెలలు, మరొక అమ్మకు నెల మాత్రమే సెలవు వుంది. అది ఎట్లా కరెక్ట్? మహిళల పట్ల మీకు అంత గౌరవం వుంది. వారు మహిళలు కాదా? ఈ విషయం ఆలోచించాలి. నోట్‌లో ఎక్కడా లేదు.

మ.1.00

ఇకపోతే ఐ.సి.డి.ఎస్.కు సంబంధించి అన్ని రకాలుగా ఊడిగం చేసేవారు హెల్పర్స్, అంగన్‌వాడీ వర్కర్స్. మనవద్ద ఉన్న గ్రామకార్యదర్శితో సహా వారంతా పనిచేస్తున్నారు. మరలా ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి కాబట్టి వీరికోసం మన వైపునుండి ఇవ్వాల్సింది ఖచ్చితంగా ప్రకటించండి. వరకట్నపు చావులను తగ్గించటానికిగాను వరకట్నం నిషేధిస్తూ కలెక్టర్ అధ్యక్షతన కమిటి వేశామని అన్నారు. రెయిడ్స్ చేస్తున్నాము, రెవ్యూ చేస్తున్నాము అంటున్నారు. ఛైర్మన్‌గా కలెక్టర్‌ను పెట్టారు. జిల్లాలో 'A-Z'

ఆయనే. దీనిపై ఒక స్పెషల్ ఆఫీసర్‌ను వేయండి. లేకపోతే జాయింట్ కలెక్టర్‌కో, డి.ఆర్.ఓ.కో ఇవ్వండి. జిల్లాలో ఉన్నవారు ఖచ్చితంగా రెవ్యూ చేయాలని చెబితే ఎంతో కొంత ప్రయోజనం ఉంటుంది. అది జరక్కపోవటంవల్ల కొంత నష్టం జరుగుతోంది. వ్యభిచారాన్ని నిర్మూలించటం కోసం, చిన్నపిల్లలను వ్యభిచారంనుండి సంరక్షించటం, పరిరక్షించటం, పునరావాసం కల్పించటం కొరకు అనేక రకాలుగా కార్యక్రమాలు తీసుకుంటున్నట్లు నోట్‌లో చెబుతున్నారు. ఇక్కడెక్కడా కూడా ఇంత చేశామని, ఇంక సాధ్యపడలేదని, ప్రజాప్రతినిధులు మరియు రాజకీయపార్టీలు సహకరించవలసిన అవసరమున్నదనే ఒక్క మాట కూడా చెప్పలేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి 'స్వాధర్' పథకం అంటున్నారు. క్లిష్ట పరిస్థితులలోని మహిళల కొరకు కేంద్రప్రభుత్వం రూపొందించిన పథకం ఇదని చెబుతున్నారు. ఇదెక్కడా కన్పించటం లేదు. ఈ పథకం ఏమైనా బయటకు వెళ్లకుండా ఉంచారా? ఏదైనా అఫెన్స్‌లో విక్టిమ్స్ అయిన 10 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు డబ్బులు ఇస్తామని చెప్పారు. కాని డబ్బులు ఇవ్వటం జరగటంలేదని అనేక సందర్భాలలో చెప్పాము. కలెక్టర్స్‌ను ఛైర్మన్స్‌గా పెట్టామన్నారు. ప్రతి జిల్లాలో సంబంధిత అధికారినిపెట్టి, ఆల్‌పార్టీస్ ఎమ్.ఎల్.ఏ.లతో కమిటిపెట్టి ఇది మొదలు వచ్చిందో, లేదో చూడండి. ఇది జరగకపోతే నష్టం జరుగుతుంది. ఇది కూడా ఆలోచించాలి. డ్వాక్రాకు సంబంధించి సోదరీమణులు అనేక విషయాలు చెప్పారు. నేను నిన్న వేమనలపల్లి మండలానికి చెందిన జనరల్‌బాడీ రెవ్యూ నిర్వహించాను. మండలానికి సంబంధించి 370 సమభావన సంఘాలు ఉన్నాయి. ఆ 370లో ఈ సంవత్సరం 20 సంఘాలకు మాత్రమే మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చారు. ఇప్పటిదాకా ఎన్ని సంఘాలకు ఇచ్చారో చెప్పమంటే వాటికి లెక్క తనవద్ద లేదని, ఇప్పుడు ఇచ్చినవాటికి సంబంధించిన లెక్కనే తనవద్ద ఉన్నదని చెప్పారు. అది కమాండ్ ఏరియా. ఎన్ని గ్రూపులు డబ్బు జమచేస్తున్నాయి, ఎన్ని డిఫంక్ట్ అయ్యాయంటే లెక్క లేదు. డిఫంక్ట్ అయినవారు, ఆ గ్రూప్‌వారు డబ్బు జమచేయలేక పోయినప్పటికీ మాకు రూ.1400 కోట్లు సేవింగ్స్ ఉన్నాయి, రూ.28 కోట్లు సేవింగ్స్ ఉన్నాయని చెబితే ఎట్లా? డిఫంక్ట్ అయినవి ఒక్క మండలస్థాయిలోనే కాదు. డిఫంక్ట్ అయిన వాటికి లెక్కచెప్పి మాకు ఇంత కార్పస్ ఫండ్ ఉందని సగర్వంగా చెప్పవచ్చు. అదిలేకుండా ఏది చెప్పినా కుదరదు.

మహిళా కమిషన్‌గురించి చెబుతున్నారు. తమరిద్వారా ముఖ్యమంత్రిగారిని ఒకటి కోరుతున్నాను. మహిళా లోకం తలదించుకునే జడ్జిమెంట్ ఒకటి వచ్చింది. జె.ఎన్.టి.యు.లో బిక్కు అనే ఒక గిరిజన మహిళ న్యూడ్ ఫోటోలు తీసుకుంటున్నారు. గంటకు రూ.20 ఇస్తున్నారు. ఇది కరెక్టా? ఆమె విల్‌కు, ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా కాదు, ఆమె ఇష్టపడిందని అంటున్నారు. Is it according to Article 21 of the Constitution? ఇంతకంటే మనం సిగ్గుతో తలదించుకోవాల్సిన అంశం ఇంకొకటి ఏదైనా ఉన్నదా? అది ఎటువైపునుండి వచ్చినా బాధాకరమైనదే. జడ్జిమెంట్ నావద్ద ఉన్నది. తమరికి పంపమంటే పంపిస్తాను. హైకోర్టు ఈ విషయం ధృవీకరించింది. నాకు అది మరీ బాధాకరం. ఒక స్వీపర్ పోస్ట్‌గాని, ఒక అటెండర్ పోస్ట్‌గాని పర్మనెంట్ బేసిస్‌మీద వస్తుందని ఒక గిరిజన మహిళ న్యూడ్‌గా కూర్చోవటం చాలా బాధాకరం. మహిళా కమిషన్ ఏ ఉద్దేశ్యంతో అయితే వేశారో అది నెరవేరటంలేదనే ఆందోళన ప్రజలలో ఉంది. ఈ విషయం గమనించాలి.

డి.ఆర్.డి.ఎ.కు సంబంధించి మహిళలకు వ్యక్తిగత సౌకర్యాలు ఇవ్వటం కోసం ఏర్పాటుచేసిన స్కీమ్స్ అతి కొద్దిగా ఉంటున్నాయి. పేపర్ మీద బల్క్‌గా కనపడుతున్నాయి. గ్రామానికి ఒకటి, అర వస్తున్నాయి. ఒకటి, అర అయ్యేప్పటికి ఎవరికీ సరిపోవటంలేదు. ఏ మహిళకు సహాయం చేయలేకపోతున్నాము. దాంట్లో ఇబ్బంది ఉంది. ''ఇంతింత చల్ల ముంతలో పాశం వండి శతకోటి లింగాలకు ఒక మెతుకు చొప్పున పంచినట్లు''గా ఉన్నది. ఈ విషయం గమనించాలని చెబుతున్నాను. మార్కెటింగ్‌కు సంబంధించి జోరుగా నడుస్తోందని, వారికి ఇన్‌కంటాక్స్ ఎగ్జంప్షన్ ఇచ్చామని చెబుతున్నారు. ఇన్‌కమే లేకపోతే ఇక టాక్స్ ఎక్కడనుండి కడతారు? కొంతమంది పెద్దలు హైదరాబాదుకు వస్తే హైటెక్ సిటీ చూడటానికే పనికివస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ ఏరియాకు సంబంధించి చించోడు, పీర్లగూడెం, రంగవల్లి ఏరియాల్లో 440 మంది సభ్యులతో 1981లో ఏర్పాటుచేసుకున్న మహిళాసంఘం ఆస్తులు కాజేసిన విషయంలో స్వయంగా నేను దరఖాస్తు ఇచ్చాను. దానికి దిక్కులేదు, మొక్కులేదు.

మహిళలపై ఏ రూపంలో ఎవరు మాట దొర్లినా వారి మానసిక భావాలు దెబ్బతింటాయి. అటువంటి మాటలు ఎటువైపునుండి కూడా రాకూడదు. ''సి.ఎం.గారు మీ నోటికి బిక్కెం వేస్తారు'' అని ఒక పేపర్లో వచ్చింది. అదేదో నాకు కూడా అర్థంకాలేదు. అది కావాలని అన్నారని నేను అనుకోను. ఏదో పెదవి దొర్లి ఉంటుంది. అవమానపరచాలనే ఆలోచనతో అనలేదు. మీరు మహిళలను అవమానపరిచేవారు, మేము మాత్రం మహిళలను ప్రోత్సహించేవారమని సెల్ఫ్‌సర్టిఫికేట్ ఇచ్చుకోవటం బాగోలేదు. అందరూ కలసి తగినవిధంగా ఉండాలి. ముఖ్యమంత్రిగారికి ఒక చిన్న సజెషన్. జడ్.పి.లలో, మండలాలలో ఎస్.సి., ఎస్.టి., ఉమెన్ వెల్ఫేర్ కొరకై ఇయర్‌మార్క్‌డ్ ఫండ్స్ ఉంటున్నాయి. రేపు ఫైనాన్స్ మినిస్టర్‌గారు రూ.40 కోట్లో , రూ.42 కోట్లో తీసుకోబోతున్నారు. దాంట్లో మహిళా సంక్షేమానికి ఇయర్‌మార్క్ చేసిన మొత్తం ఖచ్చితంగా ఖర్చయ్యేట్లు చూడండి. అప్పుడే వారికి కొంత ప్రయోజనం ఉంటుంది. అన్నీ చేశామంటున్నారు, చేయలేదని నేను అనటంలేదు. ''మా తాతలు నేతులు త్రాగారు మా మూతులు వాసన చూడండి'' అనే విధంగా కాకుండా తగిన విధంగా వ్యవహరించాలి. మహిళా ఇబ్బందులను తగిన విధంగా ఎదుర్కోవటానికి ప్రయత్నించాలి. వారిపై అత్యాచారాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియచేస్తు శెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి ఎస్. సరస్వతి: అధ్యక్షా, ఉమెన్ ఎంపవర్‌మెంట్‌గురించి గౌరవసభ్యులు చాలా విషయాలు సభ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత సాధించటానికి ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించింది. విద్య, ఉపాథి రంగాలను ప్రధాన అంశాలుగా పరిగణించి ముందుకుసాగుతున్నది. దీంట్లో ప్రధానంగా లింగవివక్షత రూపుమాపుట, విద్యా, ఉపాథి రంగాలను ఎంచుకోవటం జరిగింది. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టుట, మహిళలో చైతన్యం తీసుకురావటం, మహిళల ఆరోగ్యం, సంపద, ఆర్థిక సామర్థ్యాలు పెంపొందించేవిధంగా అవగాహన చేకూర్చటం అనేవి ఈ పాలసీయొక్క ముఖ్య ఉద్దేశ్యాలు.

మ. 1.10

ఈనాడు 33 శాతం రిజర్వేషనును అన్ని రంగాలలో, అన్ని శాఖలలో ముఖ్యంగా ప్రభుత్వ సంస్థలలో, విద్యా సంస్థలలో, లోకల్ బాడీస్‌లో, ప్రొఫెషనల్ కాలజీలలో పాటించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

బడ్జెటు కేటాయింపులో 15 శాతం ఇయర్‌మార్క్‌డ్ ఫండ్సు 1/3 బడ్జెట్ అన్ని శాఖలలో ఉన్నవి మహిళా సంక్షేమం కోసం ఖర్చు చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్యోద్దేశం. అప్పట్లో అయితే జడ్‌పి జనరల్ ఫండ్సు కేవలం 5 శాతం మాత్రమే ఉండేవి. దీనిని మా ప్రభుత్వం 15 శాతం వరకూ పెంచడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల హౌసింగ్‌లో, హౌస్ సైట్సు పట్టాల విషయంలో మహిళల పేరు మీద ఇవ్వడం జరుగుతోంది. ఇప్పటి వరకూ 2లక్షల 50 వేల మహిళల పేరు మీద పట్టాలు ఇవ్వడం జరిగింది. వచ్చే రెండేళ్లలో 10 లక్షల వరకూ మహిళల పేరు మీద హౌస్ సైట్సు పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం.

మహిళలకు జరుగుతున్న అన్యాయాలను నిరోధించడానికి మహిళా పోలీసు స్టేషన్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఫ్యామిలీ కోర్టులు, మహిళా కోర్టులు రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా 4 మహిళా కోర్టులు హైదరాబాదులో, విశాఖపట్నంలో, విజయవాడలో ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా పోలీసు స్టేషన్సు ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్సులో ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా ఎక్కువ చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం. మహిళల మీద జరుగుతున్న అన్యాయాలు జరగకుండా మానిటర్ చేయడానికి, ఈ సమస్యను పరిష్కరించడానికి చాలా మంది సభ్యులు సూచనలు చేశారు. దీని నిమిత్తం హైదరాబాదులో విమెన్ ప్రొటెక్షన్ సెల్‌ను హైదరాబాదులో ఏర్పాటు చేసి, దీని ద్వారా చాలా కేసులు విచారణ చేయడం, పరిష్కారం

చేయడం జరుగుతోంది. అదే విధంగా గౌ.కీ.శే. ఎన్.టి. రామారావు గారి హయాములో ఆస్తి హక్కును మహిళలకు కల్పించాలని చట్టం తేవడం జిగిందని సగౌరవంగా చెప్పుకోవచ్చును . ఆస్తి హక్కును వారికి కల్పించి, అమలు చేయాలనే ఉద్దేశంతో చట్టం చేయడం జరిగింది.

ఈనాడు ఆడపిల్లలను తల్లిదండ్రులు నెగ్లెక్టు చేస్తున్న ఈ తరుణంలో ఆడపిల్లల సంరక్షణ పథకాన్ని ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టి, దాని కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరుగుతోంది. లక్షలాది మందికి చైల్డ్ ప్రొటెక్షను స్కీము కింద ఇన్సూరెన్సు పథకాన్ని కూడా ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా మహిళలపై జరుగుతున్న అన్యాయాలను నివారించడానికి స్టేట్ లెవెల్లో కమిటీ వేయడం జరిగింది. ప్రిన్సిపల్ సెక్రటరీ, హోం గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. జిల్లాలలో అయితే జిల్లా కలెక్టరు అధ్యక్షతన ఈ కమిటీ వేయడం జరిగింది. అదే విధంగా డెస్టిట్యూట్ విమెన్‌కు స్టేట్ హోమ్సు, సర్వీస్ హోమ్సు, చిల్డ్రన్ హోమ్సు ఏర్పాటు చేయడం, ట్రైనింగ్ ప్రోగ్రామ్సు ఇవ్వడం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది.

అలాగే చాలా మంది అడిగేరు. స్వధార పథకం గురించి నరసింహయ్య గారు అడిగేరు. స్వధార పథకంలో వ్యభిచారంలో ఉన్న ప్రాస్టిట్యూట్ విమెన్‌కు రిహేబిలిటేషను కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్సు పంపించడం జరిగింది. త్వరలో అది వచ్చేక దానిని ఇంప్లిమెంటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఈరోజు మహిళలకు ఎనిమిక్‌గా ఉన్న వారికి పోషకాహార లోపంతో పుట్టే పిల్లలకు ఐసియుఎస్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 54,133 అంగన్‌వాడీ సెంటర్సును ఏర్పాటు చేసి, 351 ఐసియుఎస్ ప్రాజెక్టులను 86 లక్షల మంది పిల్లలకు ఇందులో పోషకాహార లోపం సమస్య నుంచి తప్పించడానికి ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరుగుతోంది. న్యూట్రిషన్ కమిషన్ వారు కొన్ని బ్యాక్‌వర్డు ఏరియాలను మహిళలు ఎక్కడైతే ఎనిమిక్‌గా ఉన్నారో అటువంటి ప్రాంతాలను దేశ వ్యాప్తంగా ఐడెంటిఫై చేశారు. వాటిలో మన రాష్ట్రంలో ఆదిలాబాదు, కరీంనగరులను ఎంపిక చేయడం జరిగింది. ఈ జిల్లాలలో ఎనిమిక్‌గా ఉన్న మహిళల కోసం వారు 6 కేజీల బియ్యం 3 నెలల వరకూ ఇవ్వడం జరుగుతోంది. పోషకాహార విలువలు గల ఆహారపదార్థాలను ఏ విధంగా ఉపయోగించాలో అనే దాని మీద కరీంనగరు జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. ఈ 2 జిల్లాలలో కేంద్రప్రభుత్వం నుంచి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది.

ఈరోజు ముఖ్యంగా గర్వంగా చెప్పుకోగలిగినది, డ్వాక్రా పథకం. ఈ రోజు రాష్ట్రంలో 4 లక్షల 50 వేల వరకూ డ్వాక్రా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఉన్నాయి. దీనిలో 58 లక్షల మెంబర్సున్నారు. ఫండ్సు రూ.1413 కోట్లు వరకూ ఉంది. వీరికి రివాల్వింగ్ ఫండు నాబార్డు, బ్యాంకు లింకేజీల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతోంది. ఇదే కాకుండా స్వయం సిద్ధ పథకం కూడా ప్రభుత్వం కొత్తదిగా ప్రవేశపెడుతోంది. ఈ పథకం కింద 38 ఐసిడిఎస్ సెలక్టు చేయడం జరిగింది. దీని ముఖ్యోద్దేశం దీనిలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్సు చేసి, లోనింగ్ ఇవ్వడం. అదే విధంగా ప్రాంగణాలకు ప్రతి జిల్లాలో చాలా విశాలమైన ఎన్టీఆర్ ప్రాంగణం , తెలుగు బాల ప్రగతి మహిళా ప్రాంగణం పేరుతో నిర్వహిస్తున్నారు. చాలా విశాలమైన స్థలం. చాలామంది మహిళలకు ట్రైనింగు ఇవ్వడానికి, ట్రైనింగు ఇచ్చేక ప్రొడక్షను యూనిట్సు స్టార్టు చేసుకోడానికి లోనింగ్ ఫెసిలిటీ కూడా ఇచ్చి, తిరిగి కొనుగోలు చేసుకోడానికి తరుణి షో రూమ్సును ఏర్పాటు చేయడం జరిగింది. డ్వాక్రాలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ తయారు చేసిన వాటిని మార్కెట్ చేయడానికి డ్వాక్రా బజార్లు, డ్వాక్రా బిల్డింగ్స్ వంటివి ఏర్పాటు చేయడం జరిగింది. ఇదే కాకుండా పట్టణ ప్రాంతాలలో ఉన్న మహిళలను కూడా ఎంపవర్ చేయడానికి, వారిలో స్వావలంబన తీసుకురావాలని ప్రభుత్వం డ్వాక్వా గ్రూప్సును చేసి, కోట్లాది రూపాయల రివాల్వింగ్ ఫండ్సు ఇవ్వడం జరుగుతోంది. ఇదే కాకుండా వ్యవసాయ రంగంలో ఉన్న మహిళలు, స్మాల్ ఎంటర్‌ప్రెన్యువర్స్‌గా ఉన్నవారిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకుంది. ఉదాహరణకు హైదరాబాదు సిటీలో ఎపెరెల్ పార్కు ద్వారా ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయ రంగంలో అగ్రికల్చర్ డిపార్టుమెంటు, విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా వ్యవసాయ కూలీలకు ట్రైనింగు ఇచ్చి, దాని ద్వారా శిక్షణ పొంది, ప్రొడ్యూస్ చేశాక ఏ విధంగా మార్కెట్‌లో సేల్ చేసుకోవాలో అనేది కూడా ట్రైనింగు ఇవ్వడం జరుగుతోంది. ప్రతి జిల్లాలో ఉన్న మహిళా ప్రాంగణాలలో

జరుగుతోంది.

మరో ముఖ్యమైన పథకం దీపం. ఈ రోజు మహిళలలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారు వంట చేసుకుని, త్వరగా వ్యవసాయ పనులకు, ఇతర పనులకు వెళ్లడం కొరకు ఈ పథకం చాలా ఉపయోగపడుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన ఈ పథకం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారికి చాలా ఉపయోగకరమైనది. మ . 1 . 20

ఈ పథకం దారా దాదాపు 15 లక్షల మందికి గ్రామీణప్రాంతాల మహిళలకు గ్యాస్‌కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను . చాలామంది సభ్యులు సునీతా లక్ష్మారెడ్డిగారు మాట్లాడుతూ అంగన్ వాడి వర్కర్ల జీతాల గురించి ప్రస్తావించారు . ఏదయితే ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ సెంటర్లలో పనిచేసే వారికి ఈ మధ్యకాలంలో రు 200 పెంచుతూ, మొత్తం రు 1250 వస్తుంది . బడ్జెట్ కంట్రోల్ గురించి అడిగారు . వీరంతా ఆనరోరియం వర్కర్లు కాబట్టి ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది . వ్యవసాయ కూలీలలో ఏవేర్‌నెస్ కలిగించేందుకు గాను కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టడం జరిగింది . అత్యాచారాలు, వేధింపులకు గురైన వారికి సంబంధించిజివో ఇచ్చినా సరైన పబ్లిసిటీ లేదని అన్నారు . ఒకవైపు అనవసర పబ్లిసిటీ చేసుకుంటున్నారు అని ఒకవైపు పబ్లిసిటీ లేదని రెండు విధాలుగా విమర్శించారు . మనం ప్రజలకు తెలియజేసినపుడు అది ప్రజలలోకి వెళుతుంది . రాష్ట్రప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమం ప్రజలకు తెలియాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలియజేస్తున్నాను . దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళలకు ఒక ప్రత్యేక జన్మభూమి కేటాయించి వారి సమస్యలు పరిష్కరించేదానికి కృషి చేసిన ప్రభుత్వం ఈ ప్రభుత్వమేనని తెలియజేస్తున్నాను . రాష్ట్రంలో సుమారు 40 వేల పైర్‌ప్రైస్ షాపులు ఉంటే, అందులో 12,620 మహళల పేరు మీద వున్నాయి . బడ్జెట్‌కు సంబంధించి గత సంవత్సరం రు 383 కోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం రు 527 కోట్లు కేటాయించడం జరుగుతున్నదని తెలియజేస్తున్నాను . గ్రామీణప్రాంతాలలో వాటర్‌షెడ్ కార్యాక్రమాలు డిఆర్‌డిఏ, జి ఐ సి కారగక్రమం ద్వారా మహిళలకు నూటికి నూరు శాతం ఇవ్వడం జరిగింది . ఇస్తున్న లోన్లు కూడా నూరు శాతం మహిళలకే ఇవ్వడం జరుగుతున్నది . డా జి ఉమగారు, డెల్లా గాడ్‌ఫ్రే, శోభా నాగిరెడ్డి, పార్థసారధి, కొండా సురేఖ, నోముల నర్సింహయ్య పుష్పలీల గార్లు ఈ విషయాల గురించి ప్రస్తావించారు . మహిళాభివృద్ధికి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు రాష్ట్రప్రజలందరూ ప్రశంసించేవిధంగా చేస్తున్నామని చెప్పగలుగుతున్నాను . కొండా సురేఖగారు మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు జరిగినపుడు కేవలం ఎస్‌సి, ఎస్‌టి వారికే ప్రభుత్వం సహాయం అందజేస్తున్నారా లేక మిగిలిన వారికి ఇస్తున్నారా అన్నారు . సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుండి ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు రిలీఫ్ కాంపెన్సేషన్ అండ్ రిహ్యాబిలిటేషన్ ఇవ్వడం జరుగుతున్నది . మిగిలిన వారికి వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు గత సంవత్సరం రు 10 లక్షలు కేటాయించితే, ఈ సంవత్సరం రు 50 లక్షలు కలేటాయించడం జరిగింది . దీనిద్వారా మిగిలిన మహిళలకు కవర్ చేశాము . మనకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు దాదాపు 26 వున్నాయి . స్వచ్ఛంద సేవాసంస్థలు నిర్వహిస్తున్న సేవాసంస్థలు, సోషల్ వెల్ఫేర్ నుండి కూడా నిర్వహించడం జరుగుతున్నది . బాలికా సంరక్షణ పథకం క్రింద ఏజ్ లిమిట్ ఎందుకు చేశారని అడిగారు . వారి విద్య, తల్లిదండ్రుల, వారి ఆర్థికస్థోమత పెంచేవిధంగా ఈ జీవోను ఎమెండ్ చేశాము . ఈ విధంగా రాష్ట్రంలో మహిళా సాధికారత సాధించడం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదర్భంగా మాట్లాడిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

డా జి కుతూహలమ్మ (వేపంజేరి): మహిళా సాధికారత సంవత్సరం, అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించుకుని కొన్ని పథకాలు అమలులోకి తెస్తున్నాము . మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భస్థ శిశువు నుండి చనిపోయే వరకు ' వూంబ్ టు టూంబ్ ' అనే స్థాయిలో సహాయచర్యలు చేపడుతున్నాము . ఇటువంటి సందర్భంలో మహిళలకు 33 శాతం స్థానికసంస్థలలో రిజర్వేషన్ ఇచ్చి అమలుచేస్తున్నాము అన్నారు . ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక

మహిళ ఉంటుంది అనే విధంగా ప్రతి మహిళ వెనుక ఒకఅభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేవిధంగా ఉంటే బాగుంటుంది . మహిళలకు సంబంధించిన స్థానిక సంస్థల సర్పంచ్, మండలాధ్యక్షురాలు, ఎంపిటిసి, జడ్‌పిటి లలో పురుషులు వారి స్థానాలను ఆక్రమించుతూ వస్తున్న సందర్భాలు గమనిస్తున్నాము . స్థానిక సంస్థలలో అతని భార్య ఎన్నిక అయింది కాబట్టి అతనిని బయటకు పొమ్మని చెబితే మా మీద విరుచుకుపడే పరిస్థితి ఉంది . అటువంటి పరిస్థితి ప్రస్తుత మన స్థానికసంస్థలలో వుంది . వారి భర్తల ప్రమేయం లేకుండా స్థానికసంస్థలలో గెలిచిన మహిళలు స్వపరిపాలనలో పాలు పంచుకోవాలంటే వారికి కనీస విద్య వుంటే ఈ పరిస్థితి రాకుండా ఉంటుంది . కొన్ని చోట్ల ఇతర జిల్లాల్లో ముఖ్యంగా మా చిత్తూరు జిల్లాలో మహిళలు తమిళం తెలిసిన వారు ఉన్నారు గానీ తెలుగు తెలిసిన వారు లేరు . వారి భర్తలు మేము వారి అసిస్టెన్స్ కోసం వచ్చామని చెప్పడం జరుగుతున్నది . అందువలన తెలుగు తెలిసిన మహిళలకే సీట్లు ఇవ్వాలి . స్వాధార్ అనే పథకం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది . ఈ పథకం ఎప్పుడు ప్రవేశపెట్టారు ? దీనికి ఎన్ని నిధులు కేటాయించారు ? ఇందులో రాష్ట్రప్రభుత్వ వాటా ఎంత ఏ ఏ జిల్లాల్లో అమలుచేస్తున్నారు ? పేరు మీరు ఇచ్చిన నోట్‌లో చూస్తున్నాము దీనిని ఎవరి నోట గానీ, చెవులలో గానీ వినలేదు . ఈ పథకం పూర్వాపరాలు తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీమతి పి. సాయికల్పన : అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం మహిళా రిజర్వేషన్ కల్పిస్తున్న మాట వాస్తవం . దీనికి కొంతవరకు ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్ ఉండాలనేది నా ఉద్దేశ్యం . ఇతర సర్వీసులు ఎంపిటిసి గానీ, జడ్‌పిటిసి గానీ వారు గెలిచిన తరువాత స్వంతగా మీటింగ్‌లో పార్టిసిపేట్ చేయగలిగే విధంగా, స్వంతగా ఆలోచించే శక్తి ఉండి వారికి వచ్చిన అవకాశానికి న్యాయం చేకూర్చేవిధంగా ఉండాలని తెలియజేస్తున్నాను . అత్యాచారాలు, యాట్రాసిటీస్, హిందూ వారసత్వ చట్టం, వరకట్న నిరోధక చట్టం, ఇంకా ఇతర చట్టాలు మహిళలకు ఉపయోగపడే వాటికి చాలా ఎక్కువ స్థాయిలో పబ్లిసిటీ ఇచ్చి, స్ట్రిక్ట్‌గా అమలుపరిచే విధంగా, చట్టం తేగలిగితే దీనిపై అతిక్రమించిన పక్షంలో కఠినమైన శిక్ష ఇస్తే తప్ప వీటిని రూపుమాపే అవకాశం ఉండదు . విడోలను చిన్నచూపు చూసే పద్ధతి మార్చుకుంటే బాగుంటుంది . దురదృష్టవశాత్తు భర్తను పోగొట్టుకున్న నాలాంటివారికి ముఖమంత్రిగారు పాలిటిక్స్‌లో వచ్చే అవకాశం కలిగించిన తరువాత మహిళా సాధికారత కోసం ఆయన ఏ విధంగా పాటు పడుతున్నారనే విషయం అందరికీ తెలిసిన విషయమే .

మ.1.30

కాని ఇట్లా పొలిటికల్‌గా కూడా మాకు అవేర్‌నెస్ క్రియేట్ చేస్తున్నారు మా ముఖ్యమంత్రి గారు. మాకు మానసిక ధైర్యాన్ని ఇచ్చే ఉద్దేశ్యంతో మేము ఇష్టం లేకపోయినా కూడా పాలిటిక్స్‌లోకి వస్తే బాగుంటుంది అనే ఉద్దేశ్యంతో ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడుతున్నామంటే అది నారా చంద్రబాబు నాయుడు గారు మాకు ఇచ్చిన ధైర్యమేనని గర్వంగా చెబుతున్నాను. పోయిన సారి అసెంబ్లీలో ఒక సభ్యులు మాట్లాడుతూ అసెంబ్లీ విడోస్‌తో నిండిపోతుందేమోనని అన్నపుడు, ఈ అసెంబ్లీలోకి ఎంటర్ అయ్యేటపుడు మేము పడిన బాధ వర్ణనాతీతం.

నేను అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ఒక మంచి ఉద్దేశ్యంతో వస్తున్నాము. ఇది ఒక పవిత్రమైన ప్రదేశం. ఇక్కడకు వచ్చే అవకాశం అందరికీ రాదు. రాష్ట్రంలో కేవలం కొద్దిమందికి మాత్రమే ఈ అవకాశం వుంటుంది. కనుక మహిళలకు మంచి ప్రయోజనం కావాలి. వేరే విధంగా మాట్లాడిన విషయాలను, ఆ విధంగా మాట్లాడడం చాలా బాధాకరమైనప్పటికీ, మాట్లాడిన తరువాత ఎక్స్‌పంజ్ చేయండని చెప్పడం చాలా మంచిది. అదే విధంగా ఐ.సి.డి.ఎస్. ప్రాజక్ట్ ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించి, మెడికల్ అండ్ హెల్త్, వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్స్ మధ్య కోఆర్డినేషన్ వుంటే బాగుంటుందని మీ ద్వారా కోరుతున్నాను.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : తోటి మహిళా శాసన సభ్యురాలి ఆవేదనను అర్థం చేసుకున్నాము. ఎందుకంటే, ఈ శాసన సభలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని చర్చ పెట్టడం చాలా సంతోషకరమైన విషయం. అందరమూ ఇక్కడ వున్నాము కాబట్టి నేను ఈ సభలో సభ్యులందరినీ అభ్యర్థించేది ఏమిటంటే, ముఖ్యమంత్రి పదవి ఒక మహిళకు ఇస్తే బాగుంటుంది. అందులో బడుగు, బలహీన వర్గాల వారికి ఇస్తే బాగుంటుంది. ఇక్కడ అందరమూ వున్నాము కాబట్టి ఒక రిజల్యూషన్‌ను పాస్ చేస్తే బాగుంటుందని తెలియజేసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్ : మీరు గవర్నమెంట్‌లో వున్నపుడు ఆ ఉద్దేశ్యం వుండి వుంటే బాగుండేది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I will second that rsolution.

Madam, one clalrification which I want to seek from the Hon'ble Minister is in respect of news which has been reported in Times of India, dated 8th March,2003 and also in toay's Hindu, according to which there is a steady increase in the crimes against the women. There were 96 dowry related murders in 2001 which increased to 98 in 2002. Dowry deaths which were 406 in 2001 increased to 431 in 2002. There was also rise in the case of rapes and abductions. They were 812 and 745 respectively in 2001 and they became 953 and 892 in 2002. Coming to harassment and outrage on modesty the same were reported to be 5765 and 3382 in 2001 whereas they were 7035 and 3707 in 2002. Overall there is an increase of 2000 cases. I want to know what steps this Government is taking to see that the crime rate against women is reduced. Moreover, you have formed women police protection cell. Why is it taking so much time to investigate into these cases? Why are these cases pendng since a long time as a result of which the witnesses are turning hostile? The cases are not brought to Courts also. I want a categorical reply from the Minister as to what steps the Government is taking because there is an ever increase in the crime every year. Statistics are here in rape, abduction and murder.

కుమారి అరుణతార (జుక్కల్): మేడమ్, మహిళా పోలీసు స్టేషన్లు ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో పెట్టడం జరిగింది. ఈ పోలీసు స్టేషన్లలో కేసును రిజిస్టర్ చేసే పవర్స్ అక్కడి అధికారులకు లేవు. అందువల్ల మహిళా పోలీసు స్టేషన్లలో కేసులను రిజిస్టర్ చేసే అధికారాలను కల్పించాలని కోరుతున్నాను. అంతే కాకుండా మహిళా కళాశాలల్లో, మెంటల్లీ రిటార్డెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో, మెంటల్ హాస్పిటల్స్‌లో – నిన్ననే టి.వి.లో కూడా చూడడం జరిగింది, డెఫ్ అండ్ డెమ్ స్కూల్స్‌లో అనేక కార్యక్రమాలు మనసుకు బాధ కలిగించే విధంగా జరుగుతున్నాయి. వీటిపై కూడా వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ తరపున కూడా వెంటనే స్పందించి, అటువంటి కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకునే విధంగా పోలీసులతోపాటు ఈ డిపార్ట్‌మెంట్ కూడా సమన్వయంతో చర్యలు తీసుకుంటే బాగుంటుందని నాది ఒక చిన్న సజెషన్.

శ్రీ టి.జీవన్ రెడ్డి : అధ్యక్షా, మహిళాభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వం కాని వివిధ ఆర్థిక పురోభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఈ మద్యపానం అనే వ్యసనంతో మహిళలంతా మానసిక క్షోభకు గురవుతున్నారనే మాట వాస్తవం. అది మీకు తెలియంది కాదు. గతంలో మన రాష్ట్రంలో మహిళలు ఉద్యమించి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని సాధించుకొన్న విషయం మీకు కూడా తెలుసు. ఈవాళ ప్రభుత్వం ఈ సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని నీరుగార్చడం వల్ల యావత్ మహిళాలోకం వ్యధకు గురవుతున్నారు.

మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరేది, ఈ రాష్ట్రంలో మళ్లీ సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధించి యావత్ మహిళాలోకాన్ని ఆదుకోవాలి. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల మహిళలకు అండగా నిలవాలని, ఇది కేవలం సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేసినపుడు మాత్రమే సాధ్యమవుతుందని, అందుచేత ముఖ్యమంత్రిగారు ఆ విధంగా ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఆర్.శోభ : అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రధాన మంత్రి అయిన తరువాతనే మహిళాభివృద్ధికి బీజం వేసారు. ఆ తరువాత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు మహిళాభ్యున్నతికి ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలను కార్య రూపంలో పెట్టి వాటినన్నిటినీ సక్రమంగా నడిపించడానికి నడుము కట్టారు. అందుకు వారిరువురికీ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా ఓల్డ్ ఏజ్డ్ వితంతువులకు ఒక ప్రత్యేకమైన పథకం ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంగన్‌వాడి సూపర్‌వైజర్లను కాంట్రాక్ట్ పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతోంది. కాని చాలా మంది అంగన్‌వాడి వర్కర్స్‌గా పనిచేస్తున్నారు, వారికి ఫస్ట్ ప్రిఫరెన్స్ ఆ సెలక్షన్స్‌లో ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్.సరస్వతి : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు కుతుహలమ్మ గారు 'మహిళా సాధికారత' పథకం గురించి మాట్లాడారు. ముఖ్యంగా క్లిష్టపరిస్థితులలో వున్న మహిళలకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పథకం ఇది. క్లిష్టపరిస్థితులలో వున్న మహిళల కోసం, 'షార్ట్ స్టే హోమ్' ప్రతిపాదనలు పంపించడం జరిగిందని నేను ఇందాకనే తెలియజేసాను. ఈ పథకాన్ని గురించి అసలు వినసే లేదు, ఎక్కడ ఇంప్లిమెంట్ అవుతోందని అన్నారు. ఇప్పుడు కేవలం ప్రపోజల్స్ మాత్రమే పంపించాము, త్వరలో దీనిని ఇంప్లిమెంట్ చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా గౌరవ సభ్యులు మైసూరా రెడ్డి గారు, ఒవైసీ గారు, జీవన్‌రెడ్డి గారూ, అరుణ గారూ, శోభగారూ అందరూ మాట్లాడారు. సమాజంలో మార్పు రావాలి. ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకొచ్చినప్పటికీ సమాజంలో మార్పు వస్తే కాని ప్రయోజనం లేదని, ఆ విధంగా సమాజంలో మార్పులు రావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.
మ.1.40

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల): అధ్యక్షా, ఈ రోజు మహిళా సాధికరణ, మహిళలకు సంబంధించిన దాని గురించి చర్చ జరిగింది. దీని గురించి ఒక ముఖ్యమయిన విషయం. ఈమహిళా దినోత్సవం కన్నా ముందు రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. శనివారం రోజు మహిళా దినోత్సవం, సెలవు కాబట్టి ముందురోజు శుక్రవారం రోజు అడ్జర్న్‌మెంటర్ మోషన్ ఇచ్చాము. If you recollect, that was regarding implementation of G.O.Ms.No.68 in connection with payment of salaries to the Anganwadi Workers and Helpers by removing them from the budget control and also sanction of revolving fund to all DWCRA groups in view of World Women's Day on 8th March, 2003.
అంగన్‌వాడీ వర్కర్స్‌కి,హెల్పర్స్‌కి కేంద్ర ప్రభుత్వం రు.500, రు.600 ఇస్తోంది. వారి విద్యార్హతలనుబట్టి ఈమధ్య కాలంలో రు.500 పెంచింది. రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్‌గా గడచిన ఐదారు మాసాల క్రింద పెంచడం జరిగింది. అప్పటి నుండి పెంచిన వారికి సంబంధించి జీతాలు ఇవ్వలేదు. పెంచిన రు.500 ఇవ్వలేదు. దానితో బాటు చాలా ఇతర రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న డబ్బు కన్నా రాష్ట్ర ప్రభుత్వం రు.200 , రు.400 వారికి వీలయినంతగా ఈ అంగన్‌వాడీ వర్కర్స్‌కి, టీచర్స్‌కి ఇస్తున్న కార్యక్రమం జరుగుతోంది. Aanganwadi Workers are playing a very important role.

మహిళాభ్యున్నతి విషయంలో చిన్న పిల్లల అభ్యున్నతి విషయంలో గ్రామాలకు సంబంధించిన సాంఘిక ప్రయోజనాలను రక్షించడం కోసం వీరుచాలా ముఖ్యమయిన రోల్ చేస్తున్నారు. వారికి ఇది తప్ప వేరే పని లేదు. కేంద్ర ప్రభుత్వం పెంచింది రు.1,000, లేక రు.1,100 అంటే రోజుకు రు.30 లేక రు.40 వర్కౌట్ కాదు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం దీనిని పెంచే కార్యక్రమం చేస్తోందా? వీరికి సంబంధించిన జీతాలు బడ్జట్ కంట్రోల్‌లోపెట్టి ఇంతకుముందు లేని విధంగా అంటే బడ్జట్‌లో ఒకసారి డబ్బు రెగ్యులర్‌గా వస్తుంది, డబ్బు లేకుంటే రెండు మూడు నెలలు జీతం రావడం లేదు. అందుకే బడ్జట్ కంట్రోల్ నుండి

తీసివేయమన్నాము. దాని గురించి మంత్రిగారి నుండి జవాబు రాలేదు. రెండవ విషయం ఎన్ని గ్రూపులకు సంబంధించి దీనిలో The Government released Rs.40 crores , coverng 6 lakh workers అన్నారు. ఇంతకుముందు సంవత్సరాలలో ఎన్ని గ్రూపులకు ఏ మేరకు డబ్బు ఇచ్చారనే విషయం గురించి క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

అలాగే NABARD, commercial banks are providing direct assistance to the assets under self-help linkage scheme of NABARD. 2002 మార్చినెలవరకూ మొత్తం రు.2,76,000 గ్రూపులకు ఇచ్చాము. 2002-03లో మరిన్ని 1,26,000 గ్రూపులకు ఆలెరెడి ఇచ్చాము. మొత్తం 4,02,000 గ్రూపులకు ఇచ్చామన్నారు. ఇది మళ్లీ కన్‌ఫార్మ్ చేస్తారా? మొత్తం వీరి లెక్కలప్రకారంగా 4,36,000 గ్రూపుల్లోంచి 4,02,000 గ్రూపులకు సెల్ఫ్ హెల్ప్ లింకేజ్ స్కీమ్స్‌కి సంబంధించి సబ్సిడి టైడప్ లోన్స్ ఇచ్చినట్లుగా జవాబు స్ఫురిస్తుంది. Is the Minister confirming this? మూడవ విషయం మలకపేటలో ఫిజికలీ హ్యాండిక్యాప్డ్ డెఫ్ అండ్ డమ్ బాలికల హాస్టల్ ఉంది. ఆ విద్యార్థులకు సంబంధించిన అంశం. తేజ టి.వి.లో కూడా వచ్చింది. There girls are being sexually harassed. ఈనాడు మహిళా శాసనసభ్యులు అక్కడికి వెళ్లి చూసి రావాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులు మహిళా దినోత్సవంలో జరుగుతున్నప్పుడు ఏ విధమయిన చర్యలు తీసుకుంటున్నారని అడుగుతున్నాను. అలాగా ఈ సంవత్సరంలో 33 శాతం రిజర్వేషన్ విషయంలో పార్లమెంట్‌లోబేసిక్‌గా ఇది రావాలని కాంగ్రెస్ పార్టీ గట్టిగా అంటున్నది. బి.జె.పి, తెలుగుదేశం పార్టీలు గట్టిగా అంటున్నాయి. ఏవో కొన్ని పార్టీలు ఏదో కారణాల వల్ల ఆపుతున్నారు.

ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం కొన్ని విషయాలలో కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ చేయకపోయినా combined houses of Parliament , i.e., Lok Sabha and Rajya Sabha చట్టాలు పాస్ చేసిన చరిత్ర ఉంది. ఈ 33 శాతం రిజర్వేషన్ చట్ట సభలలో అవలు చేసే సమయంలో ఏదో ఒకటి, రెండు చిన్న పార్టీలు కలిసి రాలేదు. కావాలనే దాటివేసే ధోరణి అవలంభిస్తున్నాయి. దీనిని ఖచ్చితంగా అమలు చేస్తారా లేదా. దీనికి సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ మేరకు కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చే విషయంలో చర్య తీసుకుంటుంది? We will be very happy if a resolution is passed. ఈ హౌజ్‌లో ఒక రెజల్యూషన్ పెట్టి ఏర్పాటు చేయమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో ఏ రాష్ట్రమూ చేయని విధంగా మహిళా ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ రోజు ఒక ప్రక్క రాజకీయంగా ఎన్‌ఫోర్స్ చేయడం, ఇంకొక ప్రక్క సామాజికంగా ఒక అవేర్‌నెస్‌ని బిల్డప్ చేయడం. అదే విధంగా ఎకనామిక్ డెవలప్‌మెంట్ చేయడం కోసం ముందుకు పోయాము. అందుకు ఉద్యోగాలలో 1/3 రిజర్వేషన్ పెట్టాము. కాలేజ్ సీట్లలో ఎస్పెషల్లీ ప్రొఫెషనల్ కాలేజీలలో 1/3 రిజర్వేషన్ పెట్టాము. అన్నింటికన్నా ముఖ్యంగా డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశాము. ఒకమంచి అవేర్‌నెస్ తీసుకువచ్చాము. పట్టణ ప్రాంతాలలో డ్వాక్వా గ్రూప్స్ పెట్టాము. అనేక విధాలుగా సమాజంలో మార్పులు తీసుకురావడానికి కారణం అయింది. ఆ విధంగా ఆలోచిస్తే, రాష్ట్రంలో చూసినప్పుడు 4,37,000 సంఘాలు ఉండడం, అడిషనల్‌గా డ్వాక్వా సంఘాలు రావడం మైనారిటీలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌రావడం, దీనిని స్కిల్ బిల్డప్ గురించి కెపాసిటి బిల్డింగ్ క్రింద ఎప్పటికప్పుడు మోటివేట్ చేస్తున్నాము. వీరికి ఎనిమేటర్స్ యాక్టివిటీస్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పెట్టాము. కమ్యూనిటి వారు శక్తి సామర్థ్యాలు ఏ విధంగా ఉపయోగించుకోవాలో దానికి అన్నీ చేశాము. ఈరోజు చూస్తే, ఈ ఐసిడిఎస్ ఎప్పుడూ లేని విధంగా బాగా ఎన్‌హ్యాన్స్ చేశాము.

ఒకప్పుడు చూస్తే, 1993-94లో రు.72 కోట్లు వీటికి ఖర్చు పెడితే ఈనాడు రు.587 కోట్లు 2003-04 బడ్జెట్‌లో పెట్టి మదర్స్ కమిటిని, అంగన్‌వాడి వర్కర్స్‌ని బాగా స్ట్రెంగ్తెన్ చేశాము. ఈ విధంగా ఆలోచిస్తే, అన్ని యాస్పెక్ట్స్ ఎప్పటికప్పుడు మనం చాలా స్ట్రెంగ్తెన్ చేసిముందుకు పోతున్నాము. దాని పర్యవసానం చూస్తే ఈనాడు రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలు బలమయిన శక్తిగా తయారయ్యాయి. ఆ విధంగా ఎన్నో ఆర్గనైజేషన్స్ చేశాము. ఈ రోజు 4,37,198 ఆర్గనైజేషన్స్ మనం ఎస్టాబ్లిష్ చేయడం, 59

లక్షల మంది మహిళలు ఇందులో పని చేయడం, ఇప్పటికి చూస్తే, రు.1,413 కోట్లు రివాల్వింగ్ ఫండ్ ఎస్టాబ్లిష్ చేయడం, బ్యాంకులలో అక్సెస్ పెట్టుకోవడం జరుగుతోంది. ఈనాడు వేరే వాళ్లు అడిగితే డబ్బులు బ్యాంక్‌వాళ్లు ఇవ్వడం లేదు. డ్వాక్రా సంఘాలలాంటి వారు అడిగితే వెంటనే డబ్బులు ఇస్తున్నారు. దానికి కారణం 98 నుండి 99 శాతం రికవరి ఉంది. ఒక్కసారి వారు డబ్బు తీసుకుంటే నీతి నిజాయితీతో ముందుకు వచ్చి ఆ డబ్బులు పే చేసిన తరువాత వేరే విధంగా ఉపయోగించుకునే పరిస్థితికి వస్తున్నారు. ఆ విధంగా మంచి పేరు రావడమే కాకుండా బ్యాంకులలో కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంక్ ఇవి వడ్డీని 9.5 శాతానికి తగ్గించారు. ఆ విధంగా అందరికన్నా తక్కువ వడ్డీకి ఇస్తున్నారంటే అది ఒక్క డ్వా క్రా సంఘాలకే ఇస్తున్నారు. అదే విధంగా ఈ రోజు దేశం మొత్తం చూసినట్లయితే, ఎనో సంఘాలున్నాయి, అన్నింటికన్నా ఎక్కువగా మన రాష్ట్రంలోనే ఉన్నాయి. ఇది మనందరికి గర్వ కారణం. ఆ విధంగా చాలావరకు గ్రూపులన్నీ ముందుకు పోయాయి. అదేవిధంగా ఈనాడు 4,13,000 గ్రూపులకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.
మ.1.50

ఆ విధంగా మూడు నాలుగు సార్లు తీసుకోవడం, రీ పేమెంట్ చేయడం జరిగింది. ఆ విధంగా వారు ముందుకు వెళుతున్నారు. వీరు రూ.943 కోట్లను లోన్‌గా తీసుకోవడం జరిగింది. నేడు బ్యాంకులు ఋణాలు ఇవ్వడం పెద్ద సమస్య కాదు. ఈ సంవత్సరం రూ.5000 కోట్లు పెట్టుకొన్నాము. రాబోయే సంవత్సరంలో వెయ్యి కోట్ల రూపాయలు అనుకొంటున్నాము. డ్వాక్రా మహిళలు రోజుకు రూపాయి చొప్పున సేవ్ చేస్తున్నారు. అంటే రాష్ట్రంలో అరవై లక్షల మంది డ్వాక్రా మహిళలు ఉంటే 60 లక్షల రూపాయలు రోజుకి సేవ్ అవుతోంది. కో ఆపరేటీవ్‌లో ఇంత షేర్ క్యాపిటల్ లేదు. దీంట్లో రూ.1500కోట్లు రివాల్వింగ్ ఫండ్ ఉందంటే, ప్రతి సంవత్సరం మరింత పెరిగే అవకాశం ఉంది. రాబోయే 4,5 సంవత్సరాల్లో మూడు, నాలుగు వేలు పెరిగే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం వచ్చిన తరువాత, చాలా మంచి లిడర్ షిప్ వీరిలో వచ్చింది. అందుకే, ప్రభుత్వం వేరే ఆలోచించకుండా మిడ్ డే మీల్స్ స్కీమ్‌ని వీరి చేతిలో పెట్టింది. 57వేల పాఠశాలలో మిడ్ డే మీల్స్ స్కీమ్‌ని చక్కగా రన్ చేస్తున్నారంటే మీరే ఆలోచించండి. వేరే రాష్ట్రాలు ఈ మిడ్ డే మీల్స్ స్కీమ్ సరిగా చేయలేకపోయాము. మన రాష్ట్రంలో చక్కగా చేయడానికి కారణం ఈ డ్వాక్రా సంఘాలని తెలియజేస్తున్నాను.

వీరు 'అక్షర సంక్రాంతి' కార్యక్రమంలో కూడా చక్కగా భాగస్వాములైనారు. కేవలం పది రూపాయలు తీసుకొని, గ్రామాల్లో మిగిలిన వారికి చదువు చెప్పి లిట్రసి ని ప్రమోట్ చేశారు. ఫ్యామిలీ ప్లానింగ్ లో బాగా ఇన్‌వాల్వు అయ్యారు. ఈ గ్రూప్స్‌లోని వారు ప్రతిఒక్కరూ అపరేషన్ చేసుకోవడమే కాకుండా, ఆయా గ్రామాల్లోని వారిని కూడా మోటివేట్ చేసి ఆపరేషన్ చేయించుకొనే విధంగా చేశారు. 1991-01లో 10.5% ఆంధ్ర ప్రదేశ్ పాపులేషన్ గ్రోత్ రేటుకి తగ్గించాము. భారతదేశంలో 2.5% మాత్రమే తగ్గించారు. దీనికి ప్రధాన కారణం ఈ డ్వాక్రా సంఘాలేనని తెలియజేస్తున్నాను.

డ్వాక్రా మహిళలు ఊళ్లల్లో లభించే రిసోర్సెస్‌ని ఆధారంగా తీసుకొని 54 ప్రాడక్టులను తయారు చేస్తున్నారు. 'వెలుగు ప్రాజక్టు'కి లింకప్ చేసిన తరువాత ఎవరైతే poorest of the poor ఉన్నారో, ఒక వేళ డ్వాక్రా సంఘంలో లేకపోతే కొత్తగా కొన్ని సంఘాలను ఏర్పాటు చేసికొన్నాము. ఆ విధంగా ఏర్పాటు చేసుకొని poorest of the poor ప్రతి కుటుంబంలో నుండి ఒకరినైనా డ్వాక్రా సంఘంలో పెట్టాలని అనుకొంటున్నాము. త ద్వారా, వారికి ఆర్థిక సహాయమే కాకుండా పావర్టీని ఎట్లా ఎరాడికేట్ చేయాలా అని ఆలోచించే పరిస్థితి వచ్చాము. రూ.2500 కోట్లు రాబోయె రోజుల్లో వెలుగు ప్రాజక్టు క్రింద అసిస్టెన్స్ ఇచ్చే పరిస్థితి వస్తుంది. ఇది రాగలిగితే చాలా వరకు ఆర్థిక సహాయమే కాకుండా పావర్టీ ఎరాడికేషన్ చేయడానికి అవకాశం ఉంటుంది. ట్రైనింగ్ కార్యక్రమాలు చేస్తున్నాము. స్కిల్ బిల్డింగ్ కోసం, క్వాలిటీ అవేర్‌నెస్ తీసుకురావడం కోసం పెద్దఎత్తున చేస్తున్నాము. శ్రీ రామానందతీర్థ ఇన్‌స్టిట్యూట్‌లో ట్రెయినింగ్ కార్యక్రమాలు చేయించడం జరుగుతోంది. 600 స్మాల్ టెక్నాలజీస్‌ని అయిడెంటిఫై చేసుకొని మాడ్యూల్ తయారు చేశాము. జిల్లాలో పెద్ద ఎత్తున ట్రెయినింగ్ ప్రోగ్రామ్స్ పెడుతున్న

పరిస్థితికి వచ్చాము. మల్టీ నేషన్స్‌తో ఆర్గనైజ్ చేసుకొని వీరు తయారుచేసే ప్రొడక్టులను అమ్మడం వారి ప్రొడక్టులను కూడా మార్కెటింగ్ చేయడం చేస్తున్నాము. 86,864 గ్రూప్‌లకు కార్పస్ ఫండ్ క్రింద రూ.80కోట్లు ఔతుంది. బడ్జెటులో కమ్యూనిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం రూ.15కోట్లు పెట్టిము. వెలుగులో డబ్బు ఉంది. రాబోయే సంవత్సరంలో ఈ 86,864 గ్రూపులకు కార్పస్ ఫండ్ ఇస్తున్నామని, ఇది సాధ్యమౌతుందని తెలియజేస్తున్నాను. డ్వాక్రా సంఘాలు అనేక కార్యక్రమాలను చేస్తున్నది. రాబోయే రోజుల్లో కొన్ని మంచి ఫలితాలు వస్తాయి. గ్రాస్ రూట్ లెవల్లో ధైర్యంగా పనిచేసే సామర్ధ్యం వీరికి ఉంది. వీరు ప్రతి విషయంలోనూ ఎప్పటికప్పుడు రిప్రజంట్ చేస్తున్నారు. అధికార యంత్రాంగాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ సంఘం మహిళలు ఎక్కడ మీటింగ్ పెట్టినా వస్తున్నారు. ఏమి జరుగుతోందో తెలుసుకొంటున్నారు. ఆడ వార్ని గతంలో బయటకు పంపించే వారు కారు. నేడు వీరు ధైర్యంగా బయటకు వెళ్లే స్ట్రెంథ్‌ని ఈ సంఘాలు ఇచ్చాయని తెలియజేస్తున్నాను. ఇదే విధంగా వీరు ముందుకు వస్తే, వారు ఆర్ధికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగి మంచి నాయకత్వం ఇవ్వడంలో కూడా ముందుకు వస్తారని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో అనేక కార్యక్రమాలను చేపట్టాము. Girl Child Protection Scheme ని పెట్టాము. దీనిపై సభలో కూడా డిస్కస్ చేశాము. పెట్టిన డబ్బు ఉంది. One girlchild ఉంటే అందరికీ పూర్తిగా ఇవ్వాలని, ఒక వేళ మిగిలితే ఇద్దరు ఆడ పిల్లలు ఉంటే వారికి ప్రియారిటీ ఇవ్వాలని, ఇంకా సొమ్ము ఉంటే ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఉన్న వారికి మూడవ ప్రయారిటీ క్రింద ఇవ్వాలని అనుకొంటున్నాము. ఈ స్కీమ్ వల్ల పిల్లల్లో భద్రత వచ్చింది. ఈ విధంగా చాలా వరకు ముందుకు వెళ్లామని తెలియజెస్తున్నాను. ఈ స్కీమ్ వల్ల మంచి ప్రగతి సాధించాము.

ఆల్ ఇండియా లెవల్లో చూస్తే, Sex ratio for thousand male కి 933 ఫీమేల్ ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 978 మందికి రాగలిగారు. దీనికి కారణం 7 సంవత్సరాలుగా ఈ విషయమై మాట్లాడుతున్నాము. ఆ విధంగా మాట్లాడడం వల్ల ప్రజల్లో అవగాహన పెంగింది. దీనికి ఇచ్చే ఇంపార్టెన్స్ వల్ల ఆడపిల్లైనా, మగ పిల్లాడైనా ప్రతి ఒక్కరూ ప్రిఫర్ చేసే పరిస్థితికి వచ్చారు. ఆ విధంగా మనం సాధించామని చెపుతున్నాను. కేరళలో ఇప్పటికీ మగ పిల్లల కంటే ఆడ పిల్లలే ఎక్కువగా ఉన్నారు. మన రాష్ట్రంలో కూడా మగ వారితొ సమానంగా ఆడవారుంటే లేక మగవారి కంటే ఎక్కువగా ఆడవారుంటే అది అయిడియల్ సిట్యుయేషన్‌గా ఉంటుందని తెలియజేస్తున్నాను. తప్పకుండా అది సాధించే అవకాశం వస్తుంది. ఈ ఇంపార్టెన్స్‌ని ఇట్లాగే ఇస్తే, ఈ హౌజ్‌లో తప్పకుండా ఎంత మంది మగ వారు ఉన్నారో వారి కంటే ఎక్కువగా ఆడ వారు వచ్చే రోజూ ఉంటుంది. మగ మిత్రుల కంటే ఆడపడుచులే ఉదయం నుండి సాయంత్రం వరకు ఎక్కువ సమయం హౌజ్‌లో ఉంటున్నారు. ఆ విధంగా అవేర్‌నెస్ బిల్డప్ చేయగలుగుతున్నాము. ఫీమేల్ లిట్రసీ రేటు 1991లో 32.71% ఉంటే, వ1990-2001లో 51.7%కి తెచ్చాము. మేల్ కంటే ఫీ మేల్ లిట్రసీ రేటు పెరిగింది. ఇద పెరగడానికి కారణం డ్వాక్రా సంఘాలు బాగా ఇంట్రస్ట్ తీసుకోవడం, ఆ విధంగా లిట్రసీ ప్రోగ్రామ్‌లో భాగస్వాములైనారని తెలియజేస్తున్నాను. ఈ రోజు అంగన్‌వాడి కార్యకర్తలు ఉన్నారు. వారి జీతాలను 1.4.02 నుండి పెంచడం జరిగింది. పెంచినదాని ప్రకారంగా Non matriculate కి రు.438 నుండి రూ. 938కి పెరుగుతుంది. Non matriculate అయి ఉండి 5 సంవత్సరాల honorarium work చేస్తే రూ.469 నుండి రూ.969 ఇస్తారు. Non matriculate అయి ఉండి 10 సంవత్సరాల honorarium work చేస్తే, రూ.500 నుండి వెయ్యి రూపాయలు ఇస్తారు. మెట్రిక్ చదివి 5 సంవత్సరాల honorarium work చేస్తే రూ.531 నుండి రూ.1031ని ఇస్తారు. matriculate అయి ఉండి 10 సంవత్సరాల honorarium work చేస్తే, రూ.563 నుండి రూ.1063ని ఇస్తారు. హెల్పర్స్ ఉంటే రూ. 260 నుండి రూ.500లు అయింది. దీనికి ఇంత వరకు ట్రెజరీ కంట్రోల్ పెట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే ఈ పరిస్థితి ఉండెది. రాబోయె సంవత్సరంలో ట్రెజరీ కంట్రోల తీసివేసి ఇమ్మిడియట్‌గా ప్రతి నెల హానరోరియం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆ విధంగా ఇస్తున్నామని తెలియజేస్తున్నాను. నాకు ఏ మాత్రం అనుమానం లేదు. భారతదేశంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోసం చాలా శ్రద్ధ చూపింది ఆంధ్ర రాష్ట్రమే అని తెలియజేస్తున్నాను. అందుకనే మన రాష్ట్రం ప్రధమ స్థానంలో ఉందని తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ కూడా ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోసం ఏ విధంగా పనిచేస్తోంది, ఇక్కడ మాట్లాడుకోవడమే కాకుండా, రాష్ట్రంలో ఏ ఆడపడుచునడిగిన తప్పకుండా చెపుతుందని తెలియజేస్తున్నాను.

మ. 2.00

అందుకని ఈ రోజు రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ ఒక కాంపిటీషన్ మొదలైంది. అది చాలా మంచిది. ఎందుకంటే ఇన్ని సంవత్సరాలుగా జనాభాలో 50 శాతం ఉన్నటువంటి ఆడపడచులను మనం పూర్తిగా నిర్లక్ష్యం చేశాము. వారిని ఇంటికే పరిమితం చేశాము. రాజకీయాలలో గాని, ఆర్థికంగా గానీ, సామాజికంగా గానీ పైకి రానీయకుండా చేశాము. ఇప్పటికీ ఆ విధంగానే చేస్తున్నాము. నేను ఒకటి మిమ్మల్ని కోరుతున్నాను. ఈ రోజు ఈ హౌస్ ద్వారా మళ్లీ కేంద్ర ప్రభుత్వానికి చెబుతున్నాను. ఇక్కడ ఈ హౌస్‌లో ఒక తీర్మానం పాస్ చేశాము. కానీ ఏదో కారణం వల్ల కేంద్రంలో కొన్ని రాజకీయ పార్టీలు దీనికి సుముఖంగా లేకపోవడం మూలంగా కేంద్రం అక్కడ దీనిపై ఫరంగా యాక్ట్ చేయలేకపోతున్నది. తప్పకుండా యాక్ట్ చేయాలి. ఆడపడచులకు సముచిత స్థానం కల్పిస్తే తప్పు అనుకున్న విధంగా మహిళలకు ఈ ఎన్‌పవర్‌మెంట్ రాదని తెలియజేస్తున్నాను. ఈ హౌస్ మహిళా ఎన్‌పవర్‌మెంట్‌కు పూర్తిగా కట్టుబడి వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వనమా వేంకటేశ్వర రావు :– అధ్యక్షా, ఈ విషయమై మాకు ఇన్ఫర్మేషన్ లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :– వెంకటేశ్వర రావు గారూ మీ అందరికీ, ఫ్లోర్ లీడర్స్‌కు ఇన్ఫర్మేషను చెప్పమని నేను చీఫ్ విప్ కాగితం వెంకటరావుకి చెప్పడం జరిగింది. మీ ఫ్లోర్ లీడర్ సపోర్ట్ చేశారు. చాలా సంతోషం . దాని గురించి డిబేట్ అవసరం లేదు. నేను ఫ్లోర్ లీడర్స్ అందరికీ రెజల్యూషన్ మూవ్ చేయడం గురించి ఇన్ఫాం చేయమని చెప్పాను. అపోజిషన్ లీడర్ సపోర్ట్ చేసినందుకు అయామ్ వెరీ హ్యాపీ . వారు సపోర్ట్ చేసినందుకు వారికి నా ధన్యవాదాలు.

## ప్రభుత్వ తీర్మానము

## పార్లమెంట్ ఉభయ సభలలోనూ, రాష్ట్రాల శాసన సభలలోనూ ప్రత్యక్ష ఎన్నికల ద్వారా భర్తీ కాబడే స్థానాలలో 33 1/3% మహిళలకు రిజర్వ్ చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ

SRI N. CHANDRABABUNAIDU:Madam Speaker, with your permission, I beg to move :

" This House unanimously resolves to request the Government of India to reserve for women not less than 33.1/3% of the total number of seats meant for filling-up by direct election in both the Houses of Parliament and in all the State Legislatures."

అధ్యక్షా, ఈ రెజల్యూషన్‌ను పాస్ చేయవలసిందిగా కోరుకుంటున్నాను. అదే విధంగా ఎవరైతే విమెన్ రిజర్వేషన్స్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తారో వారిని తప్పకుండా మహిళలే చూసుకోవాలి. ఆ విధంగా చూసుకునే పరిస్థితి వస్తే అన్ని రాజకీయ పార్టీలూ తప్పకుండా సహకరించే పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నాను. ఇక్కడే కాదు పార్లమెంట్‌లో కూడా ఈ విషయమై టిడిపి పార్టీ చాలా క్లియర్‌గా వుంది. ఎన్నో సార్లు ఈ విషయమై చెప్పడం జరిగింది. మళ్లీ సభ ముందు యునానిమస్‌గా ఈ తీర్మానం పంపిస్తూ, అన్ని రాజకీయ పార్టీలూ దీనిని పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను. మీరు కూడా మీ మొండితనం విడనాడి ఈ మహిళా రిజర్వేషన్ తీర్మానం పాస్ చేయవలసిందిగా, దేశంలో వున్న అన్ని రాజకీయ పార్టీలకూ విజ్ఞప్తి చేస్తూ మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

డా ఎమ్.వి. మైసూరా రెడ్డి :– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిని , ముఖ్యమంత్రి పోస్టును కూడా మహిళలకు ఇవ్వమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, మైసూరా రెడ్డి గారు ఏ ఉద్దేశ్యంతో చెబుతున్నారో తెలియదు. మా పార్టీ మహిళలకు సముచిత స్థానం ఇవ్వడంలో చాలా స్పష్టంగా ఉంది.

డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, G,O, MS. No. 68 in connection with payment of salaries to Anganwadi Workers.... దాని మీద బడ్జెటరీ కంట్రోలు లేకుండా చేస్తామని చెప్పినందుకు ధన్యవాదాలు. అలాగే మహిళలకు చట్ట సభలో 33 శాతం రిజర్వేషన్ ఇస్తున్నామని మా సూచన మేరకు తీర్మానం ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- రాజశేఖర్ రెడ్డి గారూ ఒక సెకండ్ . ఇది చాలా అన్యాయం . నేను గౌరవంగా , నేను తీర్మానం ప్రవేశ పెట్టే మునుపు, ఇంతకు మునుపూ ఒక తీర్మానం పాస్ చేశాము. అనేక సందర్భాలలో ఈ విషయం చెప్పాము. 1996 వ సంవత్సరం టిడిపి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఈ రిజర్వేషన్‌ను పెట్టడం జరిగింది. ఈ రోజు కూడా ఈ తీర్మానం ప్రవేశ పెట్టే ముందు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్స్‌కి ఒక సారి ఈ విషయమై చెప్పవలసిందిగా ఛీఫ్ విప్‌కు చెప్పాను. ముందుగా ఇన్ఫర్మేషను పంపాము. అలా చేసిన తర్వాత క్రెడిట్ తీసుకుంటే ఫరవాలేదు గానీ నేను ప్రవేశ పెట్టలేదని అంటే మాత్రం గౌరవం ఉండదు. ఇది కరెక్టు కాదు.

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, నాకు అర్థం కావడం లేదు. మీ విప్ ఎవరు ఈ విషయం నాకు చెప్పారో చెప్పమనండి. ఊరికే మాట్లాడటం కాదు. మీరు మీ విప్‌ను అందరు ఫ్లోర్ లీడర్స్‌కూ ఈ విషయం చెప్పమని చెప్పానని అన్నారు. నాకు ఎవరు చెప్పారో చెప్పమనండి.

శ్రీ కాగిత వెంకట్ రావు :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెప్పిన తర్వాత నేను వస్తూనే బిజెపి ఫ్లోర్ లీడర్ ఇంద్రసేనా రెడ్డి గారికి, ఒవైసీ గారికి ,అదే విధంగా రాజశేఖర్ రెడ్డి గారికి చెప్పడం జరిగింది. మీరు నాకు పర్మిషను ఇస్తే నేను మైక్‌లో మాట్లాడుతూ ఉన్న రఘువీరా రెడ్డి గారికి రెజల్యూషన్ పెడుతున్నామని రాజశేఖర రెడ్డి గారికి చెప్పమంటూ స్లిప్ మీద రాసి పంపించడం జరిగింది.

ఎన్. రఘువీరా రెడ్డి :- అమ్మా , నా దగ్గర చెప్పడం జరిగింది. దీనిని కాంట్రవర్సీ చేయవలసిన అవసరం లేదు. కాగిత వెంకట రావు గారి నుండి తీర్మానం గురించి కాగితం వచ్చిన మాట వాస్తవం . నేను ఈ విషయం మా లీడరు గారికి చెప్పలేదు. అయినా , సహజంగా మాట్లాడుతూనే ఆయన చెప్పారు.

డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్థి :- అధ్యక్షా, కనీసం ముఖ్యమంత్రి గారు , మీ విప్‌లకు చెప్పి మాకు చెప్పమన్న విషయం మా వరకు రాలేదన్న విషయం ఇప్పటికైనా ఒప్పుకుంటారా ఆయనగారు. మీ విప్ మీరు చెప్పిన పనిని నిర్వహించలేదు. సరే దానిని వదిలేయండి.

అధ్యక్షా, మహిళలకు 33 శాతం రిజర్వేషను ఇవ్వాలన్న విషయమై కాంగ్రెసు పార్టీ నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ నేతృత్వంలో ఎంతో గట్టిగా ఉంది. మళ్లీ మీ వద్ద నుంచి మాకు సర్టిఫికేట్ అవసరం లేదు. ఈ విషయంలో మా నాయకురాలు చాలా నిర్ద్వంద్వంగా వున్నారు. There are precedents for that. ఇప్పుడు కూడా ముఖ్యమంత్రి గారిని కోరేది. మీరు రెజల్యూషన్ పెట్టారు. మంచిదే. కానీ ఈ విషయంలో ఏ మేరకు, ఎక్కడ , ఎంత సీరియస్‌గా తీసుకోబోతున్నారో మనకు తెలుసు. అందువల్ల ఈ రెజల్యూషన్ పెట్టడమే కాదు, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి,

అవసరం అయితే జాయింట్ పార్లమెంట్ సిటింగ్ ఇప్పించి, అలాగే ఈ విషయంలో ఖచ్చితమైన ఒత్తిడి తీసుకు వచ్చి , దీనిని తీసుకు రావాలని కోరుతున్నాను. అలాగే, మైసూరా రెడ్డి గారు చెప్పినట్లు ఈ రాష్ట్రానికి మొట్టమొదటి మహిళా ముఖ్యమంత్రిని వేసే విషయంలో అవకాశం వుంటే తప్పని సరిగా వారిని చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ఇంతకు ముందు మాట్లాడినపుడు మేము కొన్ని డిమాండ్సు అడిగాము. వాటికి నేను క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. నిన్న మార్చి 8 వ తేదీన మహిళలపై పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. ఆ పోలీసులపై చర్య తీసుకోవలసిందిగా మేము అడిగాము. దాని గురించి మీరు ఏమీ మాట్లాడటం లేదు. బెల్ట్ షాపులను మూసి వేయాలని అన్నాము. విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్న మద్యం అమ్మకాలను బంద్ చేయాలని, వాటిని నిషేధించమని అడిగాము. వాటి గురించి కూడా మీరు క్లారిఫికేషన్ ఇవ్వలేదు. కరువు ప్రాంతాలలో వున్న మహిళా డ్వాక్రా సంఘాల వారు తీసుకున్న రుణాలను వాయిదా వేయవలసిందిగా అడిగాము. దాని గురించి క్లారిఫికేషన్ రాలేదు. అలాగే దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్స్ ఇస్తే ఇక్కడ వాటిని రూ. 300 పెట్టి కొని వాడుకునే స్థితి , భరించే శక్తి వారికి లేదు. కాబట్టి డ్వాక్రా మహిళలకు దీపం పథకం కింద సిలిండర్స్‌కు మేము సబ్సిడీ ఇవ్వవలసిందిగా అడిగాము. దానికి సంబంధించిన క్లారిఫికేషన్ రాలేదు. అలాగే అంగన్ వాడీ వర్కర్స్‌కు, ఆయాలకు ఇచ్చే జీతాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 1000 లే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం కూడా మరో రూ. 200 లేక రూ. 300 చేర్చి పెంచవలసిందిగా అడిగాము. దానికి సంబంధించిన క్లారిఫికేషన్ రాలేదు. వీటన్నింటికీ క్లారిఫికేషన్స్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వన్ బై త్రీ మహిళా రిజర్వేషన్ విషయంలో పదే పదే ప్రయత్నం చేస్తున్నారు. అయినా కొన్ని పార్టీలు సహకరించక పోవడం వల్ల , ఆ రెజల్యూషన్ ఆ విధంగా అయింది. అయినా మళ్లీ కూడా మొన్న ప్రధాన మంత్రి శ్రీ వాజ్‌పేయి గారు ఈ సెషన్స్‌లో ఈ రెజల్యూషన్ తెస్తామని అన్నారు. అందుకు వారు ప్రయత్నం చేసి, ఒత్తిడి తెచ్చి దానిని పాస్ అయ్యేట్లు చూడవలసి వుంది. అందువల్ల రెండవ సారి పెట్టిన రెజల్యూషన్‌ను మేము మా పార్టీ తరఫున బలపరుస్తున్నాము.

మ.2.10

ముఖ్యమంత్రిగారిని ఒకే విషయం అడుగుతాను. ఇంతకుముందు మా పార్టీ తరుపున ఒక ప్రయివేటు మెంబర్సు రిజల్యూషన్ మువ్ చేశాము. ఆ రోజు ప్రభుత్వం తరుపున మేమే దానికి కావలసినటువంటి చట్ట సవరణ తీసుకొనివస్తాము లేకపోతే జి.ఒ. ఇష్యూ చేస్తామన్నారు. పిల్లల పేర్లు రాసేటప్పుడు తండ్రి పేరు రాస్తున్నారు, తల్లి పేరు రాయడం లేదు. తల్లి పేరు రాసే దానికి కావలసినటువంటి జి.ఒ. ఇష్యూ చేస్తామన్నారు, ఇంతవరకు ఇష్యూచేయలేదు. తల్లి, తండ్రి, ఇద్దరి పేర్లురావాలి, ముఖ్యమంత్రిగారు పాజిటివ్‌గా స్పందించి ఎప్పటివరకు దానికి సంబంధించిన ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తారో చెప్పాలని మీద్వారా అడుగుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the Hon'ble Chief Minister has moved the resolution for enabling reservation to the women. Through you, I would like to request the Hon'ble Chief Minister and also the Leader of the Opposition to examine the resolution, which is proposed by the Hon'ble Chief Minister. The reservations are given to the most deprieved sections of the society. The scheduled castes are given adequate representation according to their population and the scheduled tribes are also given due representation. Now, this resolution, which is proposed, ensures political reservation to the women. But what about the Muslim population? Atleast 29 Members should be there

in this august House as per the total strength of the House. We are not against the reservation to the women. I request the Hon'ble Chief Minister to amend this resolution.

You also have to examine the culture and background of the Muslim society. The Chief Minister may stand up and say that it will also benefit Muslim community. I once again request the Hon'ble Chief Minister to amend the resolution so that Muslims will also get reservation. What is happening in Loksabha, where there are 545 Members? What is the representation of Muslims? 18% of the total population consists of Muslims in this great nation. What is the political representation given to the Muslims? It is not even 5% in this august House? We (M.I.M. Party) are four members and four members from the ruling party and two members from the congress party. The total is ten members. It is still short of 19-20 members. I request the Hon'ble Chief Minister to leave the matter of reservation for women to the respective political parties. Let it be left to the political parties. If that is done you will ensure reservation to the women. At the same time, the interest of the Muslim minorities can be protected. There are so many people who are getting attracted towards radicalism and fundamentalism. If the amendment is not considered then the avenues for the Muslim minorities will be closed. What will happen to the nation of ours? I request the Hon'ble Chief Minister and the Leader of the Opposition to please examine it and let this decision be left to the respective political parties.

MADAM SPEAKER: Mr. Owaisi, are you in favour of this resolution or not?

SRI ASADUDDIN OWAISI: If this resolution is amended as told by me just now then I am for the resolution, other wise I am against the resolution.

శ్రీ నోముల నర్సింహయ్య:అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానం మేము అనుకొనేటటువంటిదే వారు ప్రవేశ పెట్టిన దానిని మనస్పూర్తిగా బలపరుస్తునాము. డిప్రైవ్డ్ సెక్షన్సు బి.సి., మైనారిటీస్‌కు రిజర్వేషన్ చేయాలనే దాంట్లో మేము ఉంటామని తెలియచేస్తున్నాను. ఈరోజు పత్రికలో చూశాము సంఘపరివారిలో ప్రధానమైన ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లు ఇంత రిజర్వేషన్ ఉండాల్సిన అవసరం లేదని కొన్ని పత్రికల్లో వచ్చింది. ఖచ్చితంగా పార్లమెంటులో ముఖ్యమంత్రిగారికి ఉన్న పరపతితో కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నాను. 42,114 నేరాలు ఇప్పటివరకు మహిళ మీద జరిగాయి. వీటిని ఏ రకంగా పరిశీలించడానికి ప్రభుత్వం వైపు నుంచి ఆలోచన చేస్తారు? జరగబోయే వాటికి ఏమి చేస్తారని చెప్పవలసిందిగా కోరుతున్నాను. అంగన్‌వాడీ వర్కర్సుకు సంబంధించి మీరు పెంచుతామని పెంచకపోవడంవల్ల ఇబ్బందులకు గురౌతున్నారు. అదనంగా రాష్ట్ర ప్రభుత్వం వాళ్ల మీద వర్క్‌లోడు పెట్టింది. ఇప్పుడు డిఫంక్ట్ అయిన లెక్కలు చెప్పడం లేదు 4 1/2 లక్షల మంది గురించే చెబుతున్నారు. ఇందులో ఆర్థికంగా పనిచేసుకొనే అక్కడ వాళ్లు అక్కడే ఉన్నారు. వీళ్లను ఏ రకంగా ఆదుకుంటారో ఆలోచన చేసి చెప్పవలసిన అవసరం వుంది. మద్యానికి సంబంధించిన డబ్బులలో కొంత భాగం మహిళా విద్యార్థునులకువెచ్చిస్తామని చెప్పి ప్రకటించారు. ఇప్పటిదాకా ఎంతమందికి ఇచ్చారు? ఇస్తారా ? లేదా? వివరంగా చెప్పవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఒక మంచి తీర్మానం పెట్టేటప్పుడు మళ్లీ దీంట్లో లేనిపోని క్రిటిసిజం కాని అదర్ ఇష్యూస్‌కి డైవర్టు చేయడం కరెక్టు కాదు. ఒక తీర్మానం ఇంతకుమునుపే యునామస్‌గా పాస్ చేశాము. మళ్లీ అందరం కూడా యునామస్‌గా పాస్ చేయమని అందరిని రిక్వెస్టు చేస్తున్నాను. మనం పాస్ చేసిన తరువాత జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, జిల్లా పరిషత్తు చైర్మన్‌లు, ఎంపిపి,సర్పంచి ఎస్.సి., ఎస్.టి.,బి.సి., ఆల్ ఉమన్ వస్తున్నారు. ఆ విధంగా ఇక్కడ ఎస్.సి., ఎస్.టి. ఉమన్ వచ్చే అవకాశం వుంది. మనం ఢిల్లీలో ఇది చేస్తున్నాము. ఈ విషయంలో అందరం కూడా యునానమస్‌గా పాస్ చేయాలని కోరుతున్నాను. సన్ ఆఫ్, డాటర్ ఆఫ్ అనప్పుడు ఫాదరే కాకుండా మదర్ కూడా పెడితే బాగుంటుదని ఇన్‌స్ట్రక్షన్సు ఇష్యూ చేస్తాము. ఆ విధంగా ఆప్షన్ ఇద్దాము టు స్టార్టు విత్ ఆప్టర్ సర్‌నేమ్ కంపల్షన్‌గా ఇవ్వడానికి రెండు పేర్లు అంటే కంబర్‌సమ్ అవుతుంది. ఆప్షన్ క్రింద దీనిని కూడా ఇస్తామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. జాయింట్

పార్లమెంటరీ కమిటి మీటింగ్ అని కూడా చెప్పారు. ఇక్కడ మెయిన్ రాజకీయ వాదనలు వద్దు అంటున్నారు. ఆ రాజకీయ పార్టీల మీద ఒత్తిడి తీసుకురావడం అవసరం . ఆ విధంగా ఢిల్లీలో కూడా ఎవరు వద్దు అంటారో వాళ్లపైన కూడా ఒత్తిడి తీసుకురావడం, అవసరం అయితే కేంద్ర ప్రభుత్వం చాలా ఆర్డినెన్సు తీసుకొచ్చారు. ఒకరు వద్దు అన్నా మళ్లీ తీసుకురావడం జరిగింది. ఎట్టి పరిస్థితులలో కూడా పార్లమెంటులో ఈ యొక్క చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. ఈ రోజు అన్నీ పార్టీలు వారు ఉన్నారు. మీరు ఇక్కడ సపోర్టుచేశారు. మీ మీ పార్టీలకు కూడా చెప్పండి. తెలుగుదేశం పార్టీ కూడా ఈ విషయంలో చాలా గట్టిగా ఉన్నాము. కేంద్ర ప్రభుత్వంతో తెలుగు దేశం పార్టీ మాట్లాడతాము ఎందుకంటే అక్కడ గవర్నమెంటుకు సపోర్టు చేశాము. మేము చేయవలసింది అంతా మేము చేస్తాము, మీరు కూడా చేయండి, అందరం కలసి ఇదే సెషన్‌లోఈ చట్టాన్ని తేవడం కోసం ప్రయత్నిస్తాము. ఆ విధంగా చేయగల్గితే ప్రజలు ఎప్పుడు మనతో ఉంటారు. మహిళలకు న్యాయం జరుగుతుంది. ఆ విధంగా చేయవలసిందిగా మరొకసారి కోరుకుంటూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER: The question is:

" That this House unanimously resolves to request the Government of India to reserve women not less than 33.3% of the total number of seats meant for filling by direct election in both the Houses of Parliament and in all the State Legislatures. "

**(Pause)**

The resolution was adopted.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను అందుకనే కాంట్రవర్షియల్ దానికి పోలేదు. చాలా మంది చాలా అడిగారు. అందుకని తీర్మానం వరకే పరిమితమై మిగిలిన కాంట్రవర్షియల్ ఇష్యూస్ నేను ఏమి మాట్లాడలేదు. ఇప్పుడు అంతా డిబేట్ జరిగింది ఆ ఇష్యూస్ నేను ఇక్కడ మాట్లాడలేదని చెబుతున్నాను. వాళ్ల వాళ్ల పార్టీ ఒపీనియన్సు ఉన్నాయి. అందరు బయట చెబుతారు, ఆ ఇష్యూస్ ఇక్కడ నేను మాట్లాడలేదు.
మ.2.20

## ముఖ్యమంత్రిగారి ప్రకటన
## నెల్లూరు జిల్లా పేరును ''పొట్టి శ్రీరాములు నెల్లూరు'' జిల్లాగా మార్చుట గురించి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మన రాష్ట్రం కోసం ప్రాణాలు ధారపోసిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 1091 మార్చిలో జన్మించారు. విద్యార్థి దశలోనే ఆయన గాంధీజీ ప్రబోధాల వల్ల ప్రభావితులయ్యారు. బాపూజీ రాసిన ప్రతి రచన చదివారు. బొంబాయిలో రైల్వేలో అసిస్టెంట్ ప్లంబర్‌గా పనిచేసిన శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఆ తరువాత స్వాతంత్రోద్యమం వైపు ఆకర్షితులయ్యారు. 1930లో గాంధీజీ పిలుపుతో శాసనోల్లంఘన ఉద్యమంలో చేరి రైల్వే ఉద్యోగాన్ని కూడా వదులుకున్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో అరెస్టు అయ్యారు. జైలు నుంచి విడుదలై నెల్లూరు జిల్లాలో సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగువారికి సరైన ప్రతిపత్తి ప్రాతినిధ్యం లేకపోవడంతో ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేశారు. తెలుగు వారికి ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, పారిశ్రామిక రంగాల్లో ప్రాధాన్యం ఎంతో అవసరమని ప్రచారం చేశారు. 1952 అక్టోబరు 14న గాంధేయవాది పొట్టి శ్రీరాములు తక్షణం ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావాలని మద్రాసులోని బులుసు సాంబమూర్తి గారింట్లో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ పర్వం 1952 డిసెంబర్ 15న, రాత్రి 11 గంటలకు సమాప్తమై ఆయన అమరజీవి అయ్యారు. నెహ్రూ దీక్షను విరమించమని టెలిగ్రామ్ పంపినా, అనేక మంది నాయకులు విజ్ఞప్తి చేసినా, ఆయన తన నిరాహార దీక్షను విరమించలేదు. పొట్టి

శ్రీరాములు ఆత్మ త్యాగంతో ప్రజలు విధ్వంసానికి దిగడంతో 1952 డిసెంబరు 19న ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని నెహ్రూ లోక్‌సభలో ప్రకటించారు. 1953 అక్టోబరు 1న కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. 1956 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించింది. పొట్టి శ్రీరాములు త్యాగఫలంగా ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకొంది.త్యాగధనుడు, నిస్వార్థ ప్రజాసేవకుడు, ఆంధ్రప్రదేశ్ అవతరణకు జీవితాన్ని బలిపెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు అందరికీ ఆదర్శంగా నిలిచారు.

వారి త్యాగానికి గుర్తుగా నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లాగా నామకరణం చేయాలని అనేక విజ్ఞప్తులు వచ్చాయి. ఈ విషయమై అసెంబ్లీలోని వివిధ పార్టీల నాయకులతోనూ, నెల్లూరు జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులతోనూ చర్చించడం జరిగింది. పొట్టి శ్రీరాములు గారి త్యాగాలకు గుర్తుగా, నెల్లూరు జిల్లాను "పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా" పేరు మార్చడానికి ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ఆయన చేసిన చిరస్మరణీయ సేవలకు, త్యాగానికి ఆయన పేరు పెట్టడం ఎంతో సమంజసం . ఇదేమనం ఆయన స్మృతికి సమర్పించే ఘనమైన నివాళి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నిజంగా ఒక చారిత్రాత్మక దినం. ఒక త్యాగ నిరతిగల గొప్ప మానవతామూర్తి. ఆయన లేకున్నా ఆయన పేరు శాశ్వతంగా నిలచిపోయేట్లు, చరిత్ర ఉన్నంతవరకు పొట్టి శ్రీరాములుగారి పేరు శాశ్వతంగా ఉండేట్లు ఈ రోజు చేసుకున్న ఈ ప్రకటన అభినందించదగినది. I congratulate the Chief Minister for coming forward with this statement. పొట్టి శ్రీరాములుగారి పేరు నెల్లూరు జిల్లాకు పెట్టాలనే మాట గడచిన కొన్ని సంవత్సరాలుగా చాలా ఎక్కువగా విన్పిస్తోంది. 1999 కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే పొట్టి శ్రీరాములు పేరును ఒక జిల్లాకు తప్పనిసరిగా నామకరణం చేస్తామని చెప్పటం జరిగింది. ఆరోజు మేము అధికారంలోకి రాలేకపోయినప్పటికీ ఈ డిమాండ్‌ను మేము కాన్‌స్టంట్‌గా తీసుకువస్తున్నాము. నవంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అనధికార తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టటం జరిగింది. దురదృష్టవశాత్తు ఆ అనధికార తీర్మానం ఆ రోజు డిస్కషన్‌కు రాలేదు. రెండు వారాల క్రితం మరలా అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు పోయిన శుక్రవారం అనధికార తీర్మానం చర్చకు రావలసి ఉంటే రెవెన్యూ మంత్రిగారు ఒక మాట చెప్పారు. ప్రభుత్వం కూడా ఇదేవిధమైన ఆలోచనతో ఉంది కాబట్టి ప్రభుత్వమే ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి అందరినీ దానిపై మాట్లాడేవిధంగా చేస్తామని, కనుక అనధికార తీర్మానం డిస్కషన్‌కు రావలసిన అవసరం లేకుండా చేస్తామని చెప్పటం జరిగింది. ఆమేరకు ఈ రోజు ముఖ్యమంత్రిగారు అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. చరిత్ర శాశ్వతంగా గుర్తు ఉంచుకునేట్లు చేసిన ఈ ప్రకటన ఆంధ్రులు అందరూ గర్వించదగినది, ఆహ్వానించదగినది.

డా. ఎమ్.ఎస్. పార్థసారధి: అధ్యక్షా, ఈరోజు మరొక్కసారి మన నాయకులనేకాకుండా మనలను మనం గౌరవించుకునేవిధంగా చారిత్రక పద్ధతిలో పొట్టిశ్రీరాములుగారి పేరు మీద ఒక జిల్లా ఏర్పాటుచేసుకోవటం చాలా ఆనందకరమైన విషయం. ఈనాటి సమాజంలో హింసాత్మక ఉద్యమాలద్వారా కాకుండా అహింసా, శాంతయుత విధానాలద్వారా అనుకున్నది సాధించవచ్చు అని నిరూపించిన వ్యక్తి శ్రీ పొట్టి శ్రీరాములుగారు. పొట్టి శ్రీరాములుగారి పేరు నిరంతరం స్మరించుకోవటానికి వీలుగా నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేయటంవల్ల వారి పేరు శాశ్వతంగా ఉంటుంది. నెల్లూరు జిల్లాలో ఆనాడు సామాజిక రుగ్మతగా ఉన్న అంటరానితనాన్ని రూపుమాపటానికని మెడకు రెండు అట్టలు తగిలించుకుని వీధులలో తిరిగిన పొట్టి శ్రీరాములును ప్రతిఒక్కరు వింతగా చూశారు. హింసోద్యమాలద్వారా కాకుండా అహింసాయుతమైన ఉద్యమాలద్వారా మనసులలో మార్పు తీసుకురావచ్చని నిరూపించి ప్రపంచానికే ఆదర్శంగా నిలచిన మహనీయుడు ఆయన. అటువంటి వ్యక్తి పేరు నెల్లూరు జిల్లాకు పెట్టినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ముత్తాతల పేరు తెలియనప్పటికీ వారు సంపాదించిన కోట్ల రూపాయలు అనుభవిస్తున్న ఈరోజుల్లో పొట్టి శ్రీరాములువంటి వారి త్యాగాలు కూడా మరచిపోయే పరిస్థితులు వస్తున్నాయి. ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములుగారిని గుర్తుంచుకునేవిధంగా నెల్లూరు జిల్లాకు వారి పేరును పెట్టటం సమంజసమని తెలియచేస్తూ ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

డా. పి.వి. రత్నయ్య(సూళ్లూరుపేట్): ఈనాడు నెల్లూరు జిల్లాను ''పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా''గా ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్ చేయటాన్ని మేమెంతో గర్వంగా ఫీలవుతున్నాము. 1952 డిసెంబ ర్‌లో పొట్టి శ్రీరాములుగారు తన జీవితాన్ని త్యాగంచేసి ఆంధ్రప్రదేశ్ అవతరణకు కారకులయ్యారు. పొట్టి శ్రీరాములుగారి పేరు నెల్లూరు జిల్లాకు పెట్టే విషయంలో అనేక సంవత్సరాలనుండి ఆర్యవైశ్యులనుండి, ఆయనయొక్క శ్రేయోభిలాషులనుండి, ఎంతోమందినుండి అనేక విజ్ఞప్తులు ప్రభుత్వానికి చేస్తూ రావటం జరిగింది. 51 సంవత్సరముల తరువాత ఈనాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి చంద్రబాబునాయుడుగారు అందరు ఫ్లోర్‌లీడర్స్‌ను పిలిపించి ''ప్రజా విజ్ఞప్తులు ఇలా ఉన్నాయి, ఒక జిల్లాకు పొట్టి శ్రీరాములుగారి పేరును నామకరణం చేయాలనే విజ్ఞప్తులు వచ్చాయి, నెల్లూరు జిల్లా అయితే బాగుంటుంది, నెల్లూరు జిల్లానుండి ప్రజలంతా మనవద్దకు వచ్చి చెబుతున్నారు, మీ ఉద్దేశ్యం ఏమిటి'' అని అడి గారు. అదేవిధంగా నెల్లూరు జిల్లా ప్రజాప్రతినిధులందరినీ పిలిపించి పొట్టి శ్రీరాములు పేరు ఒక జిల్లాకు పెట్టాలని అనుకుంటున్నామని, ఎక్కువమంది నెల్లూరు జిల్లాకు వారి పేరు పెడితే బాగుంటుందని చెబుతున్నారని, మా ఉద్దేశ్యం ఏమిటని అడగటం మాకెంతో ఆనందాన్ని, గర్వాన్ని ఇచ్చింది. జిల్లాలో ఉన్నటువంటి ఎమ్.ఎల్.ఏ.లు, ఎం.పి.లము అందరం నెల్లూరు జిల్లాకు వారి పేరుపెడితే మేమెంతో గర్వంగా ఫీలవుతామని యునానిమస్‌గా చెప్పాము. మాయొక్క అభ్యర్థనను ముఖ్యమంత్రిగారు ఎంతో దయతో పరిశీలించి నెల్లూరు జిల్లాను ''పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా''గా ఈరోజు ఎనౌన్స్ చేయటంపై మేమెంతో గర్వంగా ఫీలవుతున్నాము. నెల్లూరు జిల్లా ప్రజానీకం, ప్రజాప్రతినిధుల తరఫున వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాము.
మ.2.30

అదేవిధంగా మా నెల్లూరు జిల్లాకు సంబంధించిన ఆర్యవైశ్య సంఘాల వారుకూడా చాలా కాలంగా నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లాగా నామకరణం చేయాలని అన్ని పార్టీల వారిని కోరుతూ వస్తున్నారు. అంతే కాకుండా గతంలో వచ్చిన అందరు ముఖ్యమంత్రులకు కూడా ఎప్పటికప్పుడు విజ్ఞప్తులు చేస్తూనే వచ్చారు. ఈ విధంగా ఎంతో కాలంగా మరి ఎందరో ముఖ్యమంత్రుల హయాం నుండీ కోరబడుతున్న ఈ విషయం చివరికి తెలుగుదేశం ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి గారి చొరవతో రూపుదాల్చడం మాకు చాలా అనందంగాను, గర్వంగానూ వుంది. ఇటువంటి రిజల్యూషన్ ఈ సభలో తీసుకువచ్చినందుకు నేనుగౌ.ముఖ్యమంత్రి గారికి మా నెల్లూరుజిల్లా ప్రజలందరి తరఫున మరియు ప్రజా ప్రతినిధుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ తీర్మానానికి మనస్పూర్తిగా మద్దతు పలుకుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, పొట్టి శ్రీరాములు గారు నెల్లూరు జిల్లాలో పది సంవత్సరాల పాటు అనేక సాంఘిక కార్యకలాపాలలో పాల్గొని, ఎన్నో దీక్షలు చేసి మరెన్నో ఉద్యమాలు చేపట్టారు. గాంధీ మహాత్ముని పిలుపు మేరకు ఉద్యోగాన్ని సైతం వదులుకొని సబర్మతీ ఆశ్రమంలో ఉపాధ్యాయునిగా, ఒక వాలంటీర్‌గా పది సంవత్సరాల పాటు సేవ చేశారు. మొట్టమొదట నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం కొరకు ఆయన చేసిన ఉద్యమం చిరస్మరణీయమైనది. దాని ఫలితంగా అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న రామస్వామి రెడ్డి గారు ఆ విషయమై ఒక చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ దానిని తొందరగా ఇంప్లిమెంట్ చేయాలని సత్యభామా, రుక్మిణీ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో నిరాహార దీక్షలు చేశారు. ఆ తరువాత తెలుగువారందరినీ సమైక్యం చేయాలన్న లక్ష్యంతో వారు చేసిన ఉద్యమ ఫలితంగా మనకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. ఆయన పేరు

మీద జిల్లాను ఏర్పాటు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా చేసిన ఉద్యమాల మూలంగా రాజశేఖర రెడ్డి గారు ఎన్నికల మేనిఫెస్టోలో ఒక జిల్లాకు అయన పేరు పెడతామని చెప్పడం జరిగింది.

(అధికార పక్షం వైపు నుండి అంతరాయం)

మా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు మొట్టమొదటి సారిగా మా ఎన్నికల మేనిఫెస్టోలో పొట్టి శ్రీరాములు జిల్లాను ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని చెప్పిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. దానికి అనుగుణంగానే అంతకు ముందు సభలో ఒక అనధికార తీర్మానాన్ని మా పార్టీ ప్రవేశపెట్టింది. మళ్లీ మొన్న రాజశేఖర రెడ్డి గారు తీర్మానం ప్రవేశపెట్టిన తరువాత ముఖ్యమంత్రి గారుకూడా సానుకూలంగా స్పందించి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి మా జిల్లా ఎమ్మెల్యేలందరినీ సమావేశపరచి నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లాగా నామకరణం చేయాలని నిర్ణయించడం చాలా హర్షించదగింది. చాలా ఆనంద దాయకమైనది.

శ్రీ కె.విజయరామి రెడ్డిః అధ్యక్షా, గౌ.ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మనస్పూర్తిగా బలపరుస్తున్నాను. రమా రమి 50 ఏళ్ల తరువాత ఒక మంచి కార్యక్రమం తెలుగుదేశం ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి గారి చొరవతో మన గౌ.ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం చాలా సంతోషించదగ్గది.

50 ఏళ్ల క్రితం ఈ రాష్ట్రం ఒక ప్రత్యేక తెలుగు రాష్ట్రంగా అవతరించడానికి కృషి చేసి తన ప్రాణాలను సైతం ధారవోసిన ఒక మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములుగారు. అటువంటి మహోన్నత వ్యక్తి పేరుతో తెలుగుదేశం ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఒక జిల్లాకు నామకరణం చేయడం చాలా గొప్ప విషయం. ఇది మా నెల్లూరు జిల్లా ప్రజలందరికీ గర్వకారణం. 50 ఏళ్ల తరువాత ఇప్పటికైనా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని తీసుకున్న మన ముఖ్యమంత్రి గారిని, మన శాసనసభను ఈ సందర్భంగా అభినందించాలి. మా జిల్లాలో గత చాలా ఏళ్లుగా మేము ఎప్పుడు ఎన్నికల పర్యటనకు పోయినా మా జిల్లా ప్రజలు అందరినీ అడుగుతారు. అదేమంటే మీ పార్టీ అధికారంలోకి వస్తే మన జిల్లాను పొట్టి శ్రీరాములు జిల్లాగా మార్చడానికి కృషి చేస్తారా అని అడుగుతుంటారు. అది ఈ మధ్య రెండు మూడు సంవత్సరాల నుండి ప్రజలు చాలా ఎక్కువగా అడుగుతున్నారు. అటువంటిది పెద్దలు మన ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు ఈ విషయాన్ని నెల్లూరు జిల్లా ప్రజా ప్రతినిధులమైన మాతో కూడా ఎప్పటికప్పుడు మాట్లాడుతూ తప్పనిసరిగా నెల్లూరు జిల్లాను పొట్టి శ్రీరాములు గారి పేరుతో ఏర్పాటు చేస్తే ఎలా వుంటుందని మా అభిప్రాయాలు అడిగేవారు. అలాంటిది ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ప్రతిపక్షాలతో కూడా మాట్లాడి వారి అభిప్రాయాలు కూడా తీసుకొని ప్రభుత్వమే అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి దాన్ని బలపరిచే అవకాశం మాకు కలిగించారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన మన ముఖ్యమంత్రి గారిని మరొకసారి మా నెల్లూరు జిల్లా ప్రజానీకం తరఫున మనస్పూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇప్పుడే సభ్యులందరూ చెప్పారు. నెల్లూరు జిల్లాలోని అందరు ఎమ్మెల్యేలు సపోర్ట్ చేశారు. అటు పాలకపక్షం నుండి, ఇటు ప్రతిపక్షం నుండి ప్రతి ఒకరూ మనస్పూర్తిగా సపోర్ట్ చేశారు. మిమ్మల్ని మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. వివేకానంద రెడ్డి గారయితే ఆ క్రెడిట్‌ను వాళ్ల పార్టీకి తీసుకోవాలని ప్రయత్నం చేశారు. వారు చెప్పినా ఎవరు చెప్పినా ఇచ్చేది నేనే కాబట్టి దీనికి కాంట్రవర్సీ అవసరం లేదు. అందరూ దీనికి సపోర్ట్ చేశారు. ఈ హౌస్‌లో వున్న అందరు ఎమ్మెల్యేలు ఒక మంచి వ్యక్తి పేరు ఒక జిల్లాకు పెట్టడానికి సహకరించారు. ఎవరయితే ఈ రాష్ట్రం ఏర్పడడం కోసం తన ప్రాణాలను త్యాగం చేశారో ఆ మహనీయుని పేరు ఒక జిల్లాకు పెట్టడం హర్షణీయం, ఆనంద దాయకం. ఇది చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. మిమ్మల్ని అందర్నీ మనస్పూర్తిగా మరొక్కసారి అభినందిస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, తప్పకుండా  the Government should take all the credit needful. మాకేమీ అభ్యంతరం లేదు.  గవర్నమెంటు... మరీ ముఖ్యంగా  చంద్రబాబు నాయుడు గారు....  let him take the credit.  అధ్యక్షా, అదేవిధంగా రైతులకు కూడా ఫ్రీ కరెంట్ ఇచ్చి, వారి బకాయిలు కూడా రద్దు చేసి ఆ క్రెడిట్‌ను కూడా వారినే  తీసుకోమనండి అధ్యక్షా.... ప్లీజ్... చెప్పమనండి అధ్యక్షా.... పాపం రైతులు చచ్చి పోతున్నారు. రైతుల బకాయిలు రద్దు చేసి ఆ క్రెడిట్‌ను కూడా తీసుకోమనండి.... ఆ మాట కూడా చెప్పమనండి అధ్యక్షా?......

MADAM SPEAKER:  The House is adjourned to meet again at 8.30 AM tomorrow,ie., Tuesday, the 11th March,2003.

(The House then adjourned at 2.39 PM)